Pubilshed from Eluru
PRGI NO : APTEL/25/A1219

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




ఏలురు ELURU | సంపుటి : 02 Vol.No : 02 | సంచిక : 187 Issue No : 187 | బుధవారం Wednesday | జూన్ 17, 2026 17 JUNE 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-
Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## సర్‌పై అత్యంత అప్రమత్తంగా ఉండాలి



- ఈ నాలుగు వారాలు అత్యంత కీలకం
- నియోజకవర్గ కో-ఆర్డినేటర్లు రోజూ సమీక్ష చేయాలి
- ఏదోరకంగా వైయస్సార్‌సీపీ ఓట్లు తొలగించేందుకు చంద్రబాబు కుట్ర
- అధికార దుర్విని యోగంతో ఓట్లు తీసివేసేందుకు ప్రయత్నం
- ప్రతి బూత్‌కు 50 వైయస్సార్‌సీపీ ఓట్లు తీసేయాలని చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకున్నారు
- నియోజకవర్గ కో-ఆర్డినేటర్లు దీన్ని అడ్డుకోవాలి, ప్రతి ఓటునూ కాపాడుకోవాలి
- వైయస్సార్‌సీసీ అధ్యక్షుడు వైయస్.జగన్మోహన్‌రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి : ఓట్ల ప్రత్యేక సమగ్ర సవరణ ( సర్)పై నియోజకవర్గాల్లోని కో-ఆర్డినేటర్లు, రీజనల్ ఇన్‌ఛార్జిలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని వైయస్సార్ సీపీ అధ్యక్షుడు వైయస్.జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారు. సర్ ప్రక్రియ జరుగుతున్న తీరుపై ప్రతిరోజూ సమీక్ష చేయాలని, ఎక్కడైనా తప్పులు జరుగుతున్నాయని తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని, అప్పటికీ సమస్య పరిష్కారంకాకపోతే వెంటనే పార్టీ కేంద్ర కార్యాలయం దృష్టికి తీసుకు రావాలన్నారు.

2 పేజీలో..

వచ్చే నాలుగు వారాలు అత్యంత కీలకమని, సర్ విషయంలో ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం వద్దన్నారు. సర్ ప్రక్రియలో ఒక్కసారి ఓటు తొలగించిన తర్వాత దాన్ని తిరిగి చేర్పించాలంటే అత్యంత కష్టమవుతుందన్నారు. ప్రతి నియోకవర్గ సమన్వయకర్త దీన్ని దృష్టిలో పెట్టుకోవాలన్నారు. మంగళవారం తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో పార్టీ సీనియర్ నాయకులతో శ్రీ జగన్

## ‘స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్’లో

# ఏపీదే పేటెంట్

### భారత్‌కు ఎకనమిక్ పవర్ హౌస్‌గా ఆంధ్రప్రదేశ్

- రెండో నివాసంగా అమరావతిని ఎంచుకోండి
- సింగపూర్ పారిశ్రామికవేత్తలకు ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు
- సీఐఐ పార్టనర్షిప్ సమ్మిట్ రోడ్ షోలో పాల్గొన్న సీఎం

సింగపూర్ : భూమి, నీరు, మౌలిక వసతులు, అత్యుత్తమ పాలసీలతో పెట్టుబడులకు ఏపీ అత్యంత అనుకూల స్థానమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు ఏపీదే పేటెంట్ అని, పెట్టుబడులకు ఎంతో సురక్షితమని స్పష్టం చేశారు. ఈ ఏడాది విశాఖలో తలపెట్టిన పార్టనర్షిప్ సమ్మిట్‌కు సన్నాహకంగా సింగపూర్‌లో సీఐఐ నిర్వహించిన బిజినెస్ రోడ్ షోలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... ‘సింగపూర్‌తో భారత్‌కు, ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్‌కు మంచి సంబంధాలున్నాయి.





## సువేందు అధికారిపై మమత న్యాయపోరాటం..

### భవానీపూర్ ఫలితంపై పిటిషన్

- భవానీపూర్ ఎన్నికల ఫలితంపై హైకోర్టులో మమత పిటిషన్
- సీఎం సువేందు అధికారి విజయాన్ని సవాల్ చేసిన దీదీ
- 15,015 ఓట్ల తేడాతో ఓటమిని ప్రశ్నించిన తృణమూల్ అధినేత్రి
- కౌంటింగ్‌లో అక్రమాలు జరిగాయని పిటిషన్‌లో ఆరోపణ
- 2021 నందిగ్రామ్ తర్వాత మళ్లీ సువేందుపై కోర్టుకెక్కిన మమత

పశ్చిమ బెంగాల్ : పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మరోసారి న్యాయపోరాటానికి దిగారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భవానీపూర్ నియోజకవర్గ ఫలితాన్ని సవాల్ చేస్తూ ఆమె మంగళవారం కలకత్తా హైకోర్టులో ఎన్నికల పిటిషన్ దాఖలు చేశారు.


- మిగతా 2లో..

## సీబీఎన్‌ఏ361 డిగ్రీస్ పుస్తకం ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

### దార్శనిక నేతగా చంద్రబాబు తీసుకున్న నిర్ణయాలను విశ్లేషిస్తూ పుస్తకం

సింగపూర్: సీబీఎన్‌ఏ361 డిగ్రీస్.. పాలీమ్యాథ్ పుస్తకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు సింగపూర్‌లో ఆవిష్కరించారు. కాకతీయ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి... పుస్తకాన్ని విడుదల చేశారు. పుస్తకం తొలి ప్రతులను సింగపూర్‌లోని భారత హైకమిషనర్ శిల్పక్ అంబులే, మంత్రి పి.నారాయణ, కాకతీయ కల్చరల్ అసోసియేషన్ ప్రతినిధులకు అందించారు. ఈ పుస్తకాన్ని రేపటికోసం దినపత్రిక చీఫ్ ఎడిటర్ శాఖమూరు శ్రీనివాస ప్రసాద్ రచించారు.

- మిగతా 2లో..






## కేంద్ర జలశక్తి మంత్రితో పవన్ భేటీ..

- ‘సూరత్ నమూనా’పై కీలక చర్చ!
- సీఆర్ పాటిల్ తో పవన్ కల్యాణ్ భేటీ
- రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో నీటి కొరత తీరలేదని చెప్పిన పవన్
- నదీ జలాల స్వచ్ఛతపై దృష్టి పెట్టాలని అధికారులకు సూచన

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఢిల్లీ పర్యటనలో బిజీగా ఉన్నారు. ఈరోజు ఆయన కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో ప్రత్యేకంగా సమావేశమ య్యారు. రాష్ట్రంలోని తాగునీటి ఎద్దడి, కలుషితమ వుతున్న నదుల పరిరక్షణ, జల్ జీవన్ మిషన్ అమలు వంటి కీలక అంశాలపై ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించారు.

2 పేజీలో..

## జులై మూడో వారంలో తల్లికి వందనం..



- విద్యాశాఖ అధికారులతో మంత్రి లోకేశ్ సమీక్ష
- వచ్చే నెలలో ‘తల్లికి వందనం’ పథకం అమలుకు చర్యలు
- ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెంచాలని మంత్రి లోకేష్ ఆదేశం
- జూన్ 29న షైనింగ్ స్టార్స్, జులైలో మెగా పీటీఎం నిర్వహణకు నిర్ణయం
- వివిధ ‘సెట్’లను సకాలంలో నిర్వహించాలని ఉన్నత విద్యాశాఖకు సూచన
- ఏపీకి ఎన్‌సీసీ స్టేట్ డైరెక్టరేట్ మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : రాష్ట్ర విద్యావ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేసి, విద్యార్థులకు నాణ్యమైన భవిష్యత్తును అందించే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా, విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ విద్యాశాఖ అధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లులకు ఆర్థిక సాయం అందించే ‘తల్లికి వందనం’ పథకాన్ని జులై మూడో వారంలో అమలు చేసేందుకు సిద్ధం కావాలని అధికారులను ఆదేశించారు. దీంతో పాటు, పాఠశాల విద్య నుంచి ఉన్నత విద్య వరకు పలు కీలక అంశాలపై మంత్రి దిశానిర్దేశం చేశారు. ఉండవల్లిలోని తన నివాసంలో పాఠశాల, ఉన్నత విద్యాశాఖల అధికారులతో మంత్రి సుదీర్ఘంగా సమీక్షించారు. ‘తల్లికి వందనం’ పథకం అమలుపై ప్రధానంగా చర్చించారు.

2 లో

## రాహుల్‌కి నిజాయితీ లేదు

- డిఎంకె

చెన్నై : ద్రవిడ మున్నేత్ర కజగం (డిఎంకె) లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీపై తీవ్ర విమర్శలు చేసింది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల గురించి.. కాంగ్రెస్ వ్యవహరించిన తీరుపైన డిఎంకె ఆరోపించింది. రాజకీయ పరిణతి, పారదర్శకత లేకపోవడమే ఇండియా బ్లాక్‌లో పెరుగుతున్న అసంతృప్తికి కారణమని డిఎంకె పత్రిక ‘మురసోలి’ ఎండగట్టింది. జాతీయ పార్లమెంటు ఎన్నికల సమయంలో తమ మిత్రపక్షాల మద్దతును

- మిగతా 2లో..

## డ్రగ్స్ నియంత్రణలో గణనీయ పురోగతి



- ప్రజా భద్రత, సైబర్ రక్షణ, విపత్తు నిర్వహణలో ఆంధ్రప్రదేశ్ విశిష్ట పురోగతి
- సాంకేతికత, పారదర్శకత, జవాబుదారీతనంతో సమగ్ర సంస్కరణలు
- రాష్ట్ర హోం వ్యవహారాలు మరియు విపత్తు నిర్వహణ శాఖ మంత్రి అనిత వంగలపూడి

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం గత రెండేళ్ల కాలంలో శాంతిభద్రతల పరిరక్షణ, మహిళల రక్షణ, డ్రగ్స్ నియంత్రణ, సైబర్ నేరాల అరికట్టడం, విపత్తుల నిర్వహణ, జైళ్ల సంస్కరణలు, పోలీసు సంక్షేమం వంటి అన్ని రంగాల్లో సమగ్ర సంస్కరణలను చేపట్టి విశేష ఫలితాలు సాధించిందని రాష్ట్ర హోం వ్యవహారాలు మరియు విపత్తు నిర్వహణ శాఖ మంత్రి అనిత వంగలపూడి తెలిపారు.

మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశం లో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రాజకీయ ప్రయోజనాలకు పరిమితమైన వ్యవస్థలను ప్రజా సేవా దృక్పథంతో పునర్నిర్మిస్తూ, ప్రజలకు జవాబుదారీగా పనిచేసే పరిపాలనా వ్యవస్థను ప్రభుత్వం నెలకొల్పిందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ అనేది కేవలం అధికార ప్రదర్శన కాదని, ప్రజల విశ్వాసాన్ని గెలుచుకునే బాధ్యతగా ప్రభుత్వం విశ్వసిస్తోందని ఆమె తెలిపారు. ప్రజల భాగస్వామ్యం, పోలీసు-ప్రజల సమన్వయం, సాంకేతికత వినియోగం, పారదర్శక పరిపాలన, వేగవంతమైన స్పందన, చట్టాలను కఠినంగా అమలు చేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అత్యంత సురక్షిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి

2 పేజీలో..

## ఆధార్ పిటిషన్ పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీం నోటీసులు

న్యూఢిల్లీ : ఆధార్ కార్డును కేవలం గుర్తింపు కార్డుగా మాత్రమే ఉపయోగించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిటిషన్ పై సుప్రీంకోర్టు కేంద్రప్రభుత్వంతో పాటు అన్ని రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది. ఈ పిటిషన్ పై స్పందన తెలియజేయాలంటూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ వి.మోహన్ లతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. ఇప్పటికే కోర్టులో పెండింగ్‌లో ఉన్న ఇలాంటి ఇతర కేసులతోనే ఈ పిటిషన్‌ను కూడా జత చేస్తున్నట్లు కోర్టు తెలిపింది. ఉడాయ్ జారీ చేసే ఆధార్ కార్డులను పౌరసత్వం, నివాసం, పుట్టిన తేదీ లేదా చిరునామా ధృవీకరణ కోసం చాలామంది వినియోగిస్తున్నారని, దీంతో ఆధార్ దుర్వినియోగం అవుతోందని న్యాయవాది అశ్విని కుమార్ ఉపాధ్యాయ్ తరపున న్యాయవాది అశ్వనీ దూబే సుప్రీంకోర్టులో ఈ పిటిషన్ వేశారు.




2 లో..

## జులై మూడో వారంలో 'తల్లికి వందనం'..

తల్లుల ఆధార్ వెరిఫికేషన్ ప్రక్రియ దాదాపుగా పూర్తయిందని, జులై మూడో వారంలో పథకాన్ని అమలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు మంత్రికి వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని లోకేశ్ స్పష్టం చేశారు. విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసేందుకు జూన్ 29న 'షైనింగ్ స్టార్స్' కార్యక్రమం, తల్లిదండ్రులను భాగస్వాములను చేసేందుకు జులై మూడో వారంలో 'మెగా పీటీఎం' నిర్వహించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. మిగులు ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియపైనా చర్చించారు. పాఠశాల విద్యపై సమీక్ష అనంతరం, ఉన్నత విద్యారంగంపై మంత్రి లోకేశ్ దృష్టి సారించారు. రాష్ట్రంలో నిర్వహించే ఎప్‌సెట్, పాలిసెట్, ఆర్‌సెట్ వంటి 12 రకాల ఉమ్మడి ప్రవేశ పరీక్ష (సెట్)ల నిర్వహణలో ఎలాంటి జాప్యం జరగకూడదని గట్టిగా ఆదేశించారు. సాధ్యమైనంత త్వరగా నోటిఫికేషన్లు విడుదల చేసి, నిర్ణీత గడువులోగా అడ్మిషన్ల ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. జాతీయ స్థాయి పరీక్షలు, పొరుగు రాష్ట్రాల సెట్ల తేదీలను దృష్టిలో ఉంచుకుని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా షెడ్యూల్ ఖరారు చేయాలని స్పష్టం చేశారు.

రాష్ట్రంలోని 254 ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో 1.88 లక్షల ఇంజనీరింగ్ సీట్ల భర్తీకి ఎప్‌సెట్ నోటిఫికేషన్ సిద్ధంగా ఉందని అధికారులు తెలిపారు. ప్రభుత్వ ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలల్లో సీట్ల పెంపును పరిశీలించాలని, ముఖ్యంగా డిమాండ్ ఉన్న మెకానికల్, సివిల్ బ్రాంచ్ లపై దృష్టి పెట్టాలని సూచించారు. రాష్ట్రానికి ప్రపంచస్థాయి విద్యాసంస్థలను తీసుకురావడం ద్వారా ఉన్నత విద్యా ప్రమాణాలను పెంచాలని మంత్రి ఆకాంక్షించారు. థాపర్ ఇనిస్టిట్యూట్, జేమ్స్ కుక్ యూనివర్సిటీ, మెల్ బోర్న్ యూనివర్సిటీ వంటి ప్రతిష్ఠాత్మక జాతీయ, అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రంలో తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేసేందుకు చూపుతున్న ఆసక్తిపై చర్చించారు. ముఖ్యంగా, జీఎంఆర్ మాన్సాస్ ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని లోకేష్ ఆదేశించారు. ఇదే సమయంలో, రాష్ట్రంలో ఎన్‌సీసీ కార్యకలాపాలను సమన్వయం చేసేందుకు ప్రత్యేక 'ఎన్‌సీసీ స్టేట్ డైరెక్టరేట్'ను మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వానికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. ఈ నిర్ణయంతో ఏపీ యువతకు సైనిక శిక్షణలో మరిన్ని అవకాశాలు లభిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి జె. శ్యామలరావు, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ తమీమ్ అన్సారియా, ఉన్నతవిద్యా కమిషనర్ నారాయణ్ భరత్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నియంత్రణలో గణనీయ పురోగతి

ఉందని మంత్రి తెలిపారు. నేరం జరిగిన తర్వాత స్పందించడం కాకుండా, నేరం జరగకుండా ముందుగానే నిరోధించడమే తమ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ప్రజల భద్రత, మహిళల గౌరవం, యువత భవిష్యత్తు, సమాజ శాంతి కోసం రాజీపడకుండా తమ ప్రభుత్వం పనిచేస్తుందని అని మంత్రి స్పష్టం చేశారు. **నేర నియంత్రణలో గణనీయ పురోగతి – 14.1 శాతం క్రైమ్ రేట్ తగ్గింపు :** తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తదుపరి సాంకేతిక పరిజ్ఞానం, సమర్థవంతమైన నిఘా వ్యవస్థలు, శాస్త్రీయ దర్యాప్తు పద్ధతులు, అంతర్‌శాఖ సమన్వయాన్ని మెరుగుపర్చడం ద్వారా రాష్ట్రంలో మొత్తం నేరాల శాతం సుమారు 14.1 శాతం మేర తగ్గిందని మంత్రి తెలిపారు. సీసీటీవీ కెమెరాలు, డ్రోన్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత విశ్లేషణ, డిజిటల్ నిఘా వ్యవస్థల ద్వారా ఇన్విజిబుల్ పోలీసింగ్ ను అమలు చేస్తూ నేరాలను ముందుగానే గుర్తించి నిరోధించే దిశగా ప్రభుత్వం విజయవంతంగా ముందుకు అడుగులు వేసిందన్నారు. నేరస్థుల కదలికలను పర్యవేక్షించడం, ఆధారాలను వేగంగా సేకరించడం, విచారణలను వేగవంతం చేయడం ద్వారా శిక్షల శాతం పెరిగేలా చర్యలు చేపట్టబడుతున్నాయన్నారు.

**మహిళల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం...**ఒక మహిళ అర్ధరాత్రి కూడా నిర్భయంగా వీధిలో నడవగలిగితేనే నిజమైన స్వాతంత్ర్యం సాధించినట్టే అనే భావనతో ప్రభుత్వం మహిళా భద్రతను అత్యంత ప్రాధాన్యతా అంశంగా తీసుకోవడం జరిగిందన్నారు. ఈ లక్ష్యంతో మహిళా రక్షణకు ప్రత్యేక విభాగాల ఏర్పాటు, ప్రతి జిల్లాలో ప్రత్యేక భద్రతా వ్యవస్థలు, సాంకేతిక ఆధారిత స్పందన యంత్రాంగం, శక్తి యాప్ ద్వారా అత్యవసర సహాయం మరియు మహిళలపై నేరాలకు ప్రత్యేక పర్యవేక్షణ అమలు చేయబడుతున్నదన్నారు. శక్తి యాప్ ద్వారా ఇప్పటివరకు 11.15 లక్షలకు పైగా అత్యవసర SOS కాల్స్ అందాయని, వాటిపై తక్షణ చర్యలు కూడా తీసుకోవడం జరిగిందని మంత్రి తెలిపారు.

**ఆపరేషన్ ముస్కాన్ – వేలాది కుటుంబాల్లో మళ్లీ ఆనందం :** తప్పిపోయిన చిన్నారులు, మహిళలు, వృద్ధులను గుర్తించి కుటుంబాలకు చేర్చేందుకు చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ అత్యంతంగా విజయవంతమైందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా 8,396 మంది తప్పిపోయిన వ్యక్తులను గుర్తించి, వారి కుటుంబాలకు తిరిగి చేర్చడం జరిగిందన్నారు. ఈ విజయాలు పోలీసు శాఖ మానవీయ కోణాన్ని ప్రతిబింబిస్తున్నదని మంత్రి తెలిపారు.

**చిన్నారుల రక్షణలో రాజీలేని వైఖరి...**పోక్సో కేసులను ప్రభుత్వం అత్యంత సున్నితమైన అంశంగా పరిగణిస్తూ చిన్నారులపై లైంగిక నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని మంత్రి తెలిపారు. ప్రత్యేక దర్యాప్తు బృందాలు, వేగవంతమైన ఫోరెన్సిక్ పరీక్షలు, ప్రత్యేక ప్రాసిక్యూషన్ వ్యవస్థ ఏర్పాటుతో పాటు బాధితులకు మానసిక, సామాజిక సహాయం అందించడం జరుగుచున్నదన్నారు. ఇప్పటివరకు 2,293 మంది చిన్నారులకు కౌన్సెలింగ్, పునరావాస సేవలు అందించబడ్డాయని తెలిపారు.

**డ్రగ్స్, గంజాయి నిర్మూలనలో చారిత్రాత్మక చర్యలు...**గతంలో రాష్ట్రాన్ని తీవ్రంగా కలవరపరిచిన గంజాయి, మాదకద్రవ్యాల సమస్యపై ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టడం వల్ల మంచి ఫలితాలు కనిపించాయని మంత్రి తెలిపారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈగల్ ద్వారా అంతర్రాష్ట్ర మాదకద్రవ్యాల నెట్‌వర్కులపై దాడులు, గంజాయి సాగు నిర్మూలన, విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు, యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా రక్షించే అవగాహన చర్యలు చేపట్టబడ్డాయన్నారు. ఫలితంగా 56,674 గంజాయి కేసులు నమోదు, 2,366 మందిపై చట్టపరమైన చర్యలు చేపట్టడంతో పాటు ?4 కోట్లకు పైగా విలువైన ఆస్తుల స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. జీరో గంజాయి సాగు లక్ష్యంతో సమగ్ర చర్యలు అమలులో ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను గంజాయి రహిత రాష్ట్రం గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం అని ఆమె పేర్కొన్నారు.

**సైబర్ నేరాలపై సాంకేతిక యుద్ధం...**డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ప్రత్యేక వ్యూహాన్ని అమలు చేస్తోందన్నారు. సైబర్ వార్ రూమ్స్ ఏర్పాటు, బ్యాంకులు, టెలికాం సంస్థలతో సమన్వయం, 1930 సైబర్ హెల్ప్‌లైన్, ఆన్‌లైన్ మోసాలపై రియల్ టైమ్ స్పందన వంటి చర్యల ఫలితంగా సుమారు ?247 కోట్ల ప్రజల సొమ్మును మోసగాళ్ల బారిన పడకుండా రక్షించడం జరిగిందన్నారు. సైబర్ భద్రతపై అవగాహన కార్యక్రమాలు కూడా విస్తృతంగా నిర్వహించబడుతున్నాయన్నారు.

**అత్యవసర సేవల్లో వేగవంతమైన స్పందన...**ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం వారి వద్దకు చేరుకోవాలనే లక్ష్యంతో స్పందన వ్యవస్థను పూర్తిగా ఆధునీకరించడం జరిగిందన్నారు. 2024లో సగటున 30 నిమిషాలుగా ఉన్న స్పందన సమయం ప్రస్తుతం 10 నిమిషాల లోపుకు తగ్గిందని తెలిపారు. అత్యవసర సేవలలో 97.47 శాతం సమర్థవంతమైన స్పందన రేటు నమోదు కావడం విశేషం అన్నారు.

**ఫోరెన్సిక్ రంగంలో సమగ్ర పునర్నిర్మాణం...**శాస్త్రీయ దర్యాప్తుకు వెన్నెముకైన ఫోరెన్సిక్ వ్యవస్థను ప్రభుత్వం బలోపేతం చేస్తోందన్నారు. జనవరి నుండి మే వరకు 7,793 కేసులకు సంబంధించిన ఫోరెన్సిక్ విశ్లేషణలు పూర్తి చేయబడ్డాయన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఫోరెన్సిక్ ప్రయోగశాలలను అభివృద్ధి చేస్తున్నామని మంత్రి తెలిపారు.

**రోడ్డు భద్రత – ప్రాణనష్టాల తగ్గింపే లక్ష్యం...**రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రమాదకర ప్రాంతాల గుర్తింపు, అవగాహన కార్యక్రమాల నిర్వహణ, సీసీటీవీ పర్యవేక్షణ, ట్రాఫిక్ అమలు బలోపేతం తదితర చర్యలు చేపట్టడంతో ప్రమాదాల తీవ్రత తగ్గుముఖం పట్టిందని మంత్రి తెలిపారు.

**పోలీసు సంక్షేమంలో చారిత్రక నిర్ణయాలు...**పోలీసు సిబ్బంది సంక్షేమం లేకుండా సమర్థవంతమైన శాంతిభద్రతలు సాధ్యం కాదనే భావనతో ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుందన్నారు. 6,000 మందికి పైగా పోలీసు నియామకాలు, 505 మంది గెజిటెడ్ అధికారులకు పదోన్నతులు, కానిస్టేబుల్ శిక్షణార్థుల స్టైపెండ్‌ను ?4,000 నుండి ?7,500కు పెంపు చేయడం జరిగిందన్నారు. ఇందు కోసం ?7.5 కోట్ల అదనపు నిధుల కేటాయింపు చేయడం జరిగిందన్నారు.

**జైళ్లను సంస్కరణ కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్న ప్రభుత్వం...**జైళ్లు కేవలం శిక్షా కేంద్రాలు మాత్రమే కాకుండా పునరావాస కేంద్రాలుగా మారాలనే లక్ష్యంతో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, ఉపాధి శిక్షణ, మానసిక ఆరోగ్య సేవలు, డీ–అడిక్షన్ కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయన్నారు. ఖైదీలు సమాజంలో గౌరవప్రదమైన జీవితాన్ని గడపడానికి అవసరమైన మార్గదర్శకత్వం అందించబడుతోందన్నారు.

**విపత్తు నిర్వహణలో దేశానికే ఆదర్శం...**గత రెండేళ్లలో విపత్తు నిర్వహణ వ్యవస్థను పూర్తిగా పునర్వ్యవస్థీకరించడం జరిగిందని మంత్రి తెలిపారు. 26 చీణ=ఖీ బృందాలు, 22 ూణ=ఖీ బృందాలు, డ్రోన్ ఆధారిత పర్యవేక్షణ, ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, రియల్ టైమ్ మానిటరింగ్ ద్వారా ప్రాణనష్టం తగ్గించే దిశగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. 872 మంది రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులకు ప్రత్యేక శిక్షణలు నిర్వహించబడ్డాయన్నారు.

**అగ్నిమాపక సేవలు -- స్పందన నుంచి నివారణ దిశగా...**అగ్నిప్రమాదాల సమయంలో వేగవంతమైన స్పందనతో పాటు ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అత్యాధునిక పరికరాలు, సాంకేతిక సదుపాయాలతో అగ్నిమాపక శాఖను బలోపేతం చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

**సమర్థవంతమైన ప్రాసిక్యూషన్ -- నేరస్థులకు కఠిన శిక్షలు...**నేరస్థులకు శిక్షలు ఖరారయ్యేలా ప్రాసిక్యూషన్ వ్యవస్థను బలోపేతం చేయడంతో 279 కీలక కేసుల్లో విజయవంతమైన తీర్పులు, 8 మందికి మరణదండన, 3 మందికి యావజ్జీవ కారాగార శిక్ష, 42 మందికి 20 సంవత్సరాలకు పైగా శిక్ష, 14 మందికి 14 సంవత్సరాల జైలు శిక్ష విధించబడ్డాయని మంత్రి తెలిపారు. అదనపు డిజి మదుసూధన రెడ్డి, హోం శాఖ ప్రిన్సిఫల్ సెక్రటరీ కుమార విశ్వజిత్, ఎస్.పి.ఎఫ్. డిజి డా.త్రివిక్రమ వర్మ, హోం శాఖ స్పెషల్ సెక్రటరీ విజయకుమార్, ఈగల్ ఛీఫ్ ఐజి రవికృష్ణ, ఐజిలు శ్రీకాంత్, రాజకుమారి, విపత్తుల నిర్వహణ శాఖ ఎండి ప్రకర్ జైన్, అగ్నిమాపక శాఖ డైరెక్టర్ వెంకట రమణ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## సువేందు అధికారిపై మమత న్యాయపోరాటం..

ఈ పిటిషన్‌ను ధృవీకరించేందుకు మమత స్వయంగా హైకోర్టు రిజిస్ట్రీకి హాజరైనట్లు సమాచారం. ఇటీవల జరిగిన ఎన్నికల్లో భవానీపూర్ నియోజకవర్గంలో బీజేపీ నేత, ప్రస్తుత ముఖ్యమంత్రి సువేందు అధికారి చేతిలో మమతా బెనర్జీ 15,015 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. ఒకప్పుడు టీఎంసీకి కంచుకోటగా ఉన్న ఈ స్థానంలో ఓడిపోవడాన్ని ఆమె జీర్ణించుకోలేకపోతున్నారు. ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో అక్రమాలు జరిగాయని, ఫలితాలపై న్యాయవిచారణ జరపాలని ఆమె తన పిటిషన్‌లో కోరారు. ఎన్నికలకు సంబంధించిన రికార్డులను భద్రపరచాలని కూడా విజ్ఞప్తి చేశారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ మెజారిటీ సాధించి, సువేందు అధికారి నేతృత్వంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అయితే, సువేందు అధికారిపై మమతా బెనర్జీ కోర్టును ఆశ్రయించడం ఇది రెండోసారి. 2021 ఎన్నికల్లో నందిగ్రామ్ నియోజకవర్గంలో సువేందు చేతిలో స్వల్ప తేడాతో ఓడిపోయినప్పుడు కూడా మమత హైకోర్టులో పిటిషన్ వేశారు. ఆ పిటిషన్ ఇప్పటికీ కోర్టులో పెండింగ్‌లో ఉంది. తాజా పరిణామంతో మమత, సువేందు మధ్య రాజకీయ వైరం మరింత తీవ్రస్థాయికి చేరింది. ఈ పిటిషన్‌పై బీజేపీ గానీ, సువేందు అధికారి గానీ తక్షణమే స్పందించలేదు.


## సీబీఎన్ఏ361 డిగ్రీస్ పుస్తకం ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

దీనిని విశ్రాంత ఐఏఎస్ అధికారి కేవీ సత్యనారాయణ ఆంగ్లంలో అనువదించారు.

దార్శనిక నేతగా ముఖ్యమంత్రి చంద్రబాబు వివిధ సందర్భాల్లో తీసుకున్న నిర్ణయాలను విశ్లేషిస్తూ ఈ పుస్తకాన్ని రచించారు. ప్రపంచంలోనే అత్యుత్తమ పాలకులుగా గుర్తింపు ఉన్న సింగపూర్, న్యూజిల్యాండ్ మాజీ ప్రధానులు లీ క్వాన్ యూ, జేసిందా ఆర్డాన్ లాంటి అంతర్జాతీయ దిగ్గజ నేతల తరహాలోనే సీఎం చంద్రబాబు నిర్ణయాలు తీసుకొంటున్నారని.. ఏపీ అభివృద్ధికి విజన్‌ల రూపకల్పనతో పాటు అమరావతి రాజధాని నిర్మాణంలో తీసుకుంటోన్న శ్రద్ధ దీనికి ప్రత్యక్ష ఉదాహరణ అని రచయిత శాఖమూరు శ్రీనివాస ప్రసాద్ వివరించారు. ఏపీ రెరా మాజీ చైర్మన్ రామనాథ్ వివిధ సందర్భాల్లో వ్యక్తపరిచిన అభిప్రాయాల్లో బాహ్య ప్రపంచానికి తెలియని అంశాలను సీబీఎన్ఏ361 డిగ్రీస్ పుస్తకంలో ఆవిష్కరించినట్లు తెలిపారు. సింగపూర్ రూపకర్త లీ క్వాన్ యూ శతజయంతిని పురస్కరించుకుని విడుదల చేసిన వెండి నాణేన్ని సీఎం చంద్రబాబుకు అసోసియేషన్ ప్రతినిధులు బహూకరించారు. త్వరలోనే ఈ పుస్తకం తెలుగు, హిందీ సహా వివిధ భారతీయ భాషల్లో విడుదల చేయనున్నట్లు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. గతంలో వెలువడిన చంద్రబాబు ఒ.0 పుస్తకం సాఫ్ట్ కాపీ 8 మిలియన్ల మేర డౌన్ లోడ్ అయ్యిందని తెలిపారు. ఈ పుస్తకంలో పొందుపరచిన అంశాలు రాజకీయ పరిశోధకులు, నాయకత్వ లక్షణాలపై అధ్యయనం చేస్తున్న వారికి, మేనేజ్మెంట్ విద్య అభ్యసించే వారికి ఉపయుక్తంగా ఉందని నిర్వాహకులు వివరించారు. ఈ కార్యక్రమంలో రెరా మాజీ చైర్మన్ రామనాథ్, కేవీ సత్యనారాయణ, శంకర ప్రసాద్, సింగపూర్‌లోని తెలుగు ప్రముఖులు పాల్గొన్నారు.

## సర్‌పై అత్యంత అప్రమత్తంగా ఉండాలి

సమావేశమయ్యారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న చంద్రబాబు, తన అధికార దుర్వినియోగంతో ఏదోరకంగా వైయస్సార్‌సీపీకి చెందిన ఓట్లను తొలగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, బూత్‌కు కనీసంగా 50 ఓట్లు తొలగించాలని చూస్తున్నారన్నారు. గిమ్మిక్కులతో ఓట్లు తొలగించే తప్పుడు పనుల్లో చంద్రబాబు ఆరితేరిన వ్యక్తని, వైయస్సార్‌సీపీ కోఆర్డినేటర్లు, బూత్‌లెవల్ ఏజెంట్లు దీన్ని అడ్డుకోవాలని, ప్రతి ఓటునూ కాపాడుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న సర్ ప్రక్రియపై ప్రతి అంశంలోనూ అప్రమత్తత, నిరంతర సమీక్షలు నిర్వహించాలని వైయస్.జగన్ ఆదేశించారు.



## 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'లో ఏపీదే పేటెంట్

సింగపూర్ నిర్మాత లీ క్వాన్ యూ అంటే నాకు చాలా అభిమానం. 3 దశాబ్దాలుగా సింగపూర్‌తో కలిసి పనిచేస్తున్నాం.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హైదరాబాద్‌లో సింగపూర్ టౌన్ షిప్‌నే నిర్మించాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత కొత్త రాజధాని నిర్మాణం కోసం సింగపూర్ మాస్టర్ ప్లాన్ తయారు చేసి ఇచ్చింది. బ్లూ, గ్రీన్ రాజధానిగా ఓ అద్భుతమైన బృహత్ ప్రణాళికను సింగపూర్ రూపొందించి అందించింది. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతితో పాటు రాష్ట్రంలోని పట్టణాల అభివృద్ధి తదితర అంశాల్లో సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నాం. పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ ప్రాంతం అని స్పష్టం చేస్తున్నా. సింగపూర్ పారిశ్రామిక వేత్తలు అమరావతిని, ఆంధ్రప్రదేశ్‌ను రెండో నివాసంగా ఎంచుకోవాలి.' అని అన్నారు.

స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు : 'ఏపీలో పరిశ్రమలకు భూమి కేటాయింపు, అనుమతులను వేగంగా జారీ చేస్తున్నాం. ప్రపంచ దిగ్గజ స్టీల్ కంపెనీ అయిన ఆర్సెలార్ మిట్టల్‌కు అనతికాలంలోనే అన్ని అనుమతులు వేగంగా ఇచ్చాం. 2028 నాటికి ఆర్సెలార్ మిట్టల్ ఉత్పత్తి కూడా ప్రారంభించి ఏపీ నుంచి ఎగుమతులు చేస్తుంది. గూగుల్ క్లౌడ్ ఏఐ డేటా హబ్ కూడా ఏర్పాటు అవుతోంది. ఆ సంస్థకు గ్రీన్ ఎనర్జీని సరఫరా చేయాలని నిర్ణయించాం. పెట్టుబడులు వచ్చిన మరుక్షణం నుంచే పరిశ్రమలు ప్రారంభించేలా ఓ నిర్దిష్టమైన కాలవ్యవధిని నిర్ణయిస్తున్నాం. గూగుల్‌తో పాటు దాదాపు 10 గిగావాట్ల సామర్థ్యం ఉన్న డేటా సెంటర్లను వివిధ కంపెనీలు ఏర్పాటు చేయబోతున్నాయి. ఎల్జీ ఎలక్ట్రానిక్స్ కూడా రూ.7 వేల కోట్లతో శ్రీసిటీలో గృహోపకరణాల తయారీ యూనిట్‌ను ప్రారంభించనుంది. నైపుణ్యం ఉన్న మానవ వనరులను తయారు చేసేందుకు ఆపరేషనల్ స్కిల్ యూనివర్సిటీనీ కూడా ఏర్పాటు చేస్తున్నాం. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా టెక్నాలజీ విస్తృతి పెరిగింది. దీని ఆధారంగానే నిర్ణయాలు ఉంటున్నాయి. ఏపీలోనూ అదే తరహాలో డేటా డ్రివెన్ నిర్ణయాలను తీసుకుని పౌరసేవల్ని అందిస్తున్నాం

ప్రపంచ ఆర్థిక శక్తిగా భారత్ : వికసిత్ భారత్ 2047 విజన్‌లాగే స్వర్ణాంధ్ర 2047 విజన్‌కు రూపకల్పన చేశాం. త్వరలోనే భారత ఎకనామిక్ పవర్ హౌస్‌గా ఆంధ్రప్రదేశ్ మారుతుంది. ప్రపంచ ఆర్థిక శక్తిగా భారత్ వేగంగా ఎదుగుతోంది. సుదీర్ఘమైన తీరప్రాంతం, అరుదైన ఖనిజాలు, పర్యాటక ప్రాంతాలు ఏపీ సొంతం. ఆక్వా, హార్టికల్చర్, వ్యవసాయం, సేవల రంగంలో ఏపీ కీలకమైన రాష్ట్రంగా ఉంది. దేశంలోనూ, రాష్ట్రంలోనూ సుస్థిరమైన ప్రభుత్వాలు ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న భౌగోళిక రాజకీయ పరిస్థితుల కారణంగా వివిధ దేశాలు సంక్షోభాలను ఎదుర్కొంటున్నాయి. పూర్తి స్థాయి సన్నద్ధతతో ఈ సంక్షోభాన్ని కూడా భారత్ సమర్థంగా ఎదుర్కోగలిగింది. ఏపీ నుంచి ఎగుమతులు పెంచేందుకు మేం విస్తృతంగా ప్రయత్నాలు చేస్తున్నాం. దీనికి అనుగుణంగా పోర్టులు, ఎయిర్ పోర్టులు సిద్ధం చేస్తున్నాం. రాష్ట్ర అభివృద్ధి కోసం స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికల ద్వారా ఆర్థిక అసమానతలు తొలగించేలా పనిచేస్తున్నాం. పారిశ్రామిక అనుకూల పరిస్థితులను కల్పించేలా 26 పాలసీలు అమలు చేస్తున్నాం. ఏపీలో భూమి లభ్యత, నీటి లభ్యత ఉంది. కృష్ణా, గోదావరి నదుల ద్వారా వివిధ ప్రాంతాలకు నీటి సరఫరా ఉంది. పారిశ్రామికంగా మౌలిక సదుపాయాలను పెద్ద ఎత్తున కల్పిస్తున్నాం" అని ముఖ్యమంత్రి అన్నారు.

గ్లోబల్ నగరాలకు ఏపీ కనెక్టివిటీ : 'ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి ఒక్కరినీ వ్యాపారవేత్తలుగా మార్చేందుకు వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ అనే విధానం తెచ్చాం. అలాగే ఎంఎస్ఎంఈ సహా వివిధ పరిశ్రమల్లో తయారయ్యే ఉత్పత్తుల నాణ్యతపై కూడా దృష్టి పెట్టాం. రియల్ టైమ్ గవర్నెన్సు ద్వారా ఎక్కడా జాప్యం లేకుండా అనుమతులు వేగంగా వచ్చేలా చూస్తున్నాం. ఏపీకి ఉన్న వెయ్యి కిలోమీటర్లకు పైగా తీర ప్రాంతంలో 6 ఆపరేషనల్ పోర్టులు ఉన్నాయి. ఈ పోర్టులను దేశంలోని వివిధ ప్రాంతాలకు, విదేశీ పోర్టులకు కనెక్టు చేసేలా ప్రయత్నాలు చేస్తున్నాం. 7 ఆపరేషనల్ ఎయిర్ పోర్టులు ఏపీలో ఉన్నాయి. భోగాపురం లాంటి అంతర్జాతీయ విమానాశ్రయంతో గ్లోబల్



నగరాలకు కనెక్టివిటీ ఏర్పడుతుంది. లాజిస్టిక్స్, అగ్రికల్చర్, సివిల్ ఏవియేషన్, ఎనర్జీ లాంటి వివిధ అంశాల్లో ఫంక్షనల్ యూనివర్సిటీలను ఏర్పాటు చేస్తున్నాం. ఏపీలో ఉన్న పోర్టులను దేశంలోని ఇతర ప్రాంతాలు అనుసంధానించేలా రహదారి, రైల్ నెట్వర్క్‌ను కూడా పెద్ద ఎత్తున నిర్మిస్తున్నాం. ఎలక్ట్రానిక్స్, స్పేస్, ఏరోస్పేస్, డ్రోన్, డిఫెన్స్ క్లస్టర్లతో పాటు రాష్ట్రంలోని 175 చోట్ల నియోజకవర్గ ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నాం. ఈ పారిశ్రామిక పార్కులకు నీరు, విద్యుత్ లాంటి మౌలిక సదుపాయాలు కూడా సిద్ధంగా ఉన్నాయి. రాయలసీమలోని పుట్టపర్తి వద్ద 5వ తరం ఫైటర్ జెట్ తయారీ, టెస్టింగ్ ఫెసిలిటీ కూడా వస్తోంది. ఈవీల వినియోగం పెంచటం ద్వారా కాలుష్యాన్ని తగ్గించేలా ప్రయత్నాలు చేస్తున్నాం' అని ముఖ్యమంత్రి అన్నారు.

నాలెడ్జ్ హబ్‌గా అమరావతి : 'అమరావతిని ఎడ్యుకేషన్, నాలెడ్జ్ హబ్‌గా తయారు చేయటంతో పాటు దేశంలోని ప్రధాన నగరాలను కనెక్ట్ చేస్తాం. హైస్పీడ్ రైల్ నెట్వర్క్ కూడా అమరావతిని హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై లాంటి నగరాలను కనెక్టు చేస్తుంది. బ్లూ, గ్రీన్ సిటీగా అమరావతిని నిర్మించటం తోపాటు ఈవీల వినియోగం, గ్రీన్ ఎనర్జీని వినియోగించేలా చర్యలు తీసుకుంటున్నాం. అమరావతిలోనే ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ సంస్థలు 133 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ ను ఏర్పాటు చేస్తున్నాయి. ఈ ఏడాది డిసెంబరు నాటికల్లా క్వాంటం అమరావతిలో కంప్యూటర్ పనిచేయటం ప్రారంభిస్తుంది. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా ఆవిష్కరణల్ని, స్టార్టప్‌లను ప్రోత్సహిస్తున్నాం. ప్రాజెక్టులు పెట్టే వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా మా ప్రభుత్వం సహకారం అందిస్తుంది. త్వరలోనే విశాఖ సమీపంలో సెమీకండక్టర్ పరిశ్రమ ఏర్పాటు అయ్యే అవకాశం ఉంది. ఏపీలో అద్భుతమైన పర్యాటక ప్రాంతాలు కూడా ఉన్నాయి. దేవాలయాలు, పర్యాటక, బుద్దిస్ట్ సర్క్యూట్‌లు ఉన్నాయి. ఆక్వా, వ్యవసాయం, హార్టికల్చర్‌లో ఏపీ అగ్రస్థానంలో ఉంది. పెద్ద ఎత్తున ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు అవకాశం ఉంది. పెద్దఎత్తున ప్రకృతి సేద్యం ద్వారా వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులను పండిస్తున్నాం. ఏపీకి వచ్చి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను పరీక్షించి అప్పుడు పెట్టుబడులు పెట్టాలని పిలుపునిస్తున్నాను. పెట్టుబడులు పెట్టడానికి ఇది సువర్ణ అవకాశం. ఇండియా గ్రోత్ స్టోరీలో భాగస్వాములు కావాలని కోరుతున్నాను' అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

భవిష్యత్ అంతా స్టార్టప్‌లదే : 'భౌగోళిక రాజకీయ పరిస్థితుల కారణంగా ప్రపంచ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి పెట్టుబడులు భారతదేశానికి వస్తున్నాయి. ఇందులో 25 శాతం మేర ఏపీలో ప్రాజెక్టులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. భారత్‌లో ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో మౌలిక సదుపాయాలు ఉన్నాయి. పోర్టులు, ఎయిర్ పోర్టులు ప్రపంచ వ్యాప్తంగా వివిధ ప్రాంతాలను అనుసంధానం చేస్తున్నాయి. అంతర్జాతీయంగా ఉత్పన్నమైన పరిస్థితులను ఎదుర్కునేలా కొన్ని దేశాలు సొంతంగా నిధిని ఏర్పాటు చేశాయి. సింగపూర్ కూడా సావరిన్ ఫండ్స్‌ను ఏర్పాటు చేసుకున్నాయి. సమీప భవిష్యత్ అంతా స్టార్టప్ లదే. వాటిని ప్రోత్సహిస్తే పెద్దఎత్తున ఉత్పత్తికి అవకాశం ఉంటుంది. పెద్ద కంపెనీలు, సంపన్నులు స్టార్టప్ లలో పెట్టుబడి పెట్టడం విజయవంతమైన మార్గంగా చూస్తున్నాయి. అమరావతిలో ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌ను ఏర్పాటు చేశాం. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు ఈ ఆర్థిక నగరంలో ఉంటాయి' ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

## ఆధార్ పిటిషన్ పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు

ఆధార్‌ను కేవలం గుర్తింపు కార్డుగా మాత్రమే పరిమితం చేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, ఎన్నికల సంఘానికి ఆదేశాలు ఇవ్వాలని ఆయన కోరారు. కొత్త ఓటరు నమోదు కోసం దరఖాస్తు చేసుకునేటప్పుడు (ఫారం–6 లో) పుట్టిన తేదీకి, నివాసానికి రుజువుగా ఆధార్ కార్డును వాడుతున్నారని, ఇది ఆధార్ చట్టం–2016 లోని సెక్షన్ 9 కి, ప్రజా ప్రాతినిధ్య చట్టం–1950 లోని సెక్షన్ 23(4) కి, అలాగే రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 కి విరుద్ధమని పిటిషనర్ వాదించారు. ఆధార్ అనేది పౌరసత్వానికి లేదా నివాసానికి నిరూపణ కాదని ఆధార్ చట్టంలోని సెక్షన్ 9 స్పష్టం చేసింది. అలాగే ఆధార్ అనేది కేవలం ఒక వ్యక్తి గుర్తింపునకు మాత్రమే సాక్ష్యం కానీ, అది పౌరసత్వాన్ని, చిరునామాను లేదా పుట్టిన తేదీని ధృవీకరించే పత్రం కాదని ఉడాయ్ నోటిఫికేషన్ కూడా వెల్లడించింది. ప్రస్తుతం ఓటరు నమోదులో ఉన్న ధృవీకరణ విధానం సరిగ్గా లేదని, దీంతో సరైన ఆధారాలు లేని వారు కూడా ఓటర్ల జాబితాలో చేరే ప్రమాదం ఉందని పిటిషనర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల ధృవీకరణ వ్యవస్థలో మార్పులు చేయాలని, ఈ మార్పులను పర్యవేక్షించడానికి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి నేతృత్వంలో సైబర్ సెక్యూరిటీ, ఫోరెన్సిక్ నిపుణులతో కూడిన ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని పిటిషన్ కోరింది.



## కేంద్ర జలశక్తి మంత్రితో పవన్ భేటీ..

ఏపీలోని కొన్ని ప్రాంతాల్లో ఇంకా నీటి కొరత తీరలేదని పవన్ కల్యాణ్ కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలకు స్థిరమైన తాగునీటి సరఫరా అందించడానికి గుజరాత్‌లోని 'సూరత్ నమూనా'ను అధ్యయనం చేయాలని అధికారులకు పవన్ సూచించారు. సూరత్‌లో పారిశ్రామిక వ్యర్థ జలాలను శుద్ధి చేసి మళ్లీ ఎలా విజయవంతంగా వినియోగిస్తున్నారో, అదే విధానాన్ని ఆంధ్రప్రదేశ్‌లో కూడా అమలు చేసే అవకాశాలను పరిశీలించాలని అన్నారు. గోదావరి పుష్కరాలు సమీపిస్తున్న నేపథ్యంలో నదీ జలాల స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పవన్ స్పష్టం చేశారు. పారిశ్రామిక కాలుష్యం వల్ల ఏపీలోని నదులు, జలవనరులు దారుణంగా దెబ్బతింటున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పరిశ్రమలు వదిలే వ్యర్థాల వల్ల నదులు కలుషితం కాకుండా 'జీరో లిక్విడ్ డిశ్చార్జ్' విధానాన్ని కఠినంగా అమలు చేయాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు.

## రాహుల్‌కి నిజాయితీ లేదు : డీఎంకె

కోరే కాంగ్రెస్, రాష్ట్ర స్థాయి అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం తరచుగా వాటిని బలహీనపరిచేలా వ్యవహరిస్తుందని డీఎంకే 'మురసోలి'లో విమర్శించింది.

అసెంబ్లీ ఎన్నికలు జరిగిన ప్రతి రాష్ట్రంలోనూ, ఇండియా బ్లాక్‌లోని తమ భాగస్వామ్య పక్షాలు అధికారంలోకి రాకుండా అడ్డుకోవడానికి కాంగ్రెస్ సాధ్యమైనదంతా చేసింది. అయినప్పటికీ పార్లమెంటు ఎన్నికలు వచ్చినప్పుడు మళ్లీ బిజెపికి వ్యతిరేకంగా పోరాడడం అనే పేరుతో భాగస్వామ్య పక్షాల మద్దతును కోరుతుంది అని మురసోలి పత్రిక వెల్లడించింది.కాగా, ఈ సందర్భంగా రాహుల్‌గాంధీనుద్దేశించి డిఎంకె తీవ్ర వ్యాఖ్యలు చేసింది. బీజేపీకి వ్యతిరేకంగా ప్రతిపక్షాల ఐక్యతపై చర్చించేందుకు ఇటీవల ఏర్పాటు చేసిన ఇండియా బ్లాక్ సమావేశంలో కాంగ్రెస్ పార్టీయే ప్రధాన విమర్శలకు గురైంది. దీనికి రాహుల్ గాంధీ రాజకీయ పరిణితి లేకపోవడమే, ఆయన నిజాయితీ లేని వైఖరే కారణం అని డీఎంకే అధికారిక పత్రిక పేర్కొంది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు తర్వాత కాంగ్రెస్ ప్లేటు ఫిరాయిం చింది. అప్పటివరకు ఇండియా బ్లాక్‌లో డిఎంకెతో పొత్తు పెట్టుకున్న కాంగ్రెస్, ఫలితాల అనంతరం డిఎంకెతో చెప్పాపెట్టకుండా.. టివికెకి మద్దతు ఇచ్చి ఆ పార్టీ వైపు వెళ్లింది. దీంతో డిఎంకె కాంగ్రెస్ వైఖరి పట్ల తీవ్ర వ్యతిరేకతతో ఉంది. ?వెంటనే కాంగ్రెస్‌తో ఇక ఎప్పటికీ పొత్తు పెట్టుకోమని అని వెల్లడించింది.

ప్రజాభూమి
ఎన్టీఆర్, కృష్ణా
బుధవారం, జూన్ 17, 2026


# యోగా వ్యాధుల నివారణకు ఉత్తమ ఔషధం



### జిల్లా కలెక్టర్ డీకే బాలాజి కూచిపూడిలో ఘనంగా 'యోగాంధ్ర–2026' వేడుకలు ఉత్సాహంగా పాల్గొన్న ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, జేసీ ఎం. నవీన్ కూచిపూడి నృత్య భంగిమ ఆకృతిలో కూర్చుని ఆసనాలు వేసిన జనం

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

యోగా ద్వారా డయాబెటిస్, బీపీ, గుండె సంబంధిత వ్యాధులను నియంత్రించుకోవచ్చని, ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబాలు, సమాజం, రాష్ట్రం మరింత అభి వృద్ధి చెందుతాయని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజి పేర్కొన్నారు. అంతర్జాతీయ 12వ యోగా దినోత్సవ వేడుకల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'యోగాంధ్ర–2026' కార్యక్రమంలో భాగంగా ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో మంగళ వారం ఉదయం మొవ్వ మండలం, కూచిపూడి గ్రామంలోని జిమ్ ప్రాంగణంలో భారీ యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజితో పాటు పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ తదితరులు పాల్గొని ప్రజలతో కలిసి సామూహిక యోగాసనాలు వేశారు. యోగా శిక్షకులు రెబ్బా పోతన శాస్త్రి ఆసనాల ప్రాముఖ్యతను వివరిస్తూ శిక్షణ ఇచ్చారు. అనంతరం అందరితో యోగ ప్రతిజ్ఞ చేయించారు.

**నిత్య యోగాభ్యాసంతోనే ఆరోగ్యం:** కలెక్టర్ బాలాజిఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలు జబ్బుల బారిన పడకముందే వారి ఆరోగ్యాన్ని రక్షించడం, వ్యాధులను నివారించడమే 'యోగాంధ్ర' ప్రధాన లక్ష్యమని చెప్పారు.**వ్యాధుల నియంత్రణ:** రోజువారీ యోగా వల్ల నాన్-కమ్యూనికేబుల్ డిసీజెస్ (ఎన్‌సీడీలు) అయిన బీపీ, షుగర్, గుండె జబ్బుల ముప్పు తగ్గుతుంది.

**ఆర్థిక భారం తగ్గింపు:** ప్రజలు ఆరోగ్యంగా ఉంటే వైద్య ఖర్చులు తగ్గి, ప్రభుత్వంపై కూడా ఆర్థిక భారం తగ్గుతుంది.**ఉత్పాదకత పెంపు:** యోగా వల్ల మానసిక చురుకుదనం, ఏకాగ్రత, ఆత్మ విశ్వాసం పెరిగి తక్కువ సమయంలో ఎక్కువ పని చేయగలుగుతారు. ఇది రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి తోడ్పడు తుంది.

**పిల్లల్లో ఏకాగ్రత:** చిన్నారులు చిన్న వయసు నుంచే యోగా అలవాటు చేసుకుంటే విద్యాభ్యాసంలో మెరుగైన ఫలితాలు సాధిస్తారని కలెక్టర్ సూచించారు.



**యోగా భారతీయ సంస్కృతికి ప్రతీక:** ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజాపామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ.. ప్రపంచానికి భారతదేశం అందించిన అమూల్యమైన కానుక యోగ అని కొనియాడారు. రోజుకు అరగంట లేదా గంట సమయం యోగాకు కేటాయిస్తే ఒత్తి డి, ఆందోళనలను జయించవచ్చన్నారు.

కూచిపూడి అభివృద్ధికి ప్రత్యేక చర్యలు..ప్రపంచ ప్రఖ్యాత కూచిపూడి నృత్య కళకు పుట్టినిల్లైన ఈ చారిత్రక ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయ డానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే తెలిపారు. కలెక్టర్ ఆధ్వర్యంలో ఇక్కడి కోనేరు అభి వృద్ధికి కోట్ల రూపాయల వ్యయంతో పనులు జరుగుతున్నాయని, నిలిచిపోయిన రహదారి పనుల ను సైతం త్వరలోనే పూర్తి చేసి వచ్చే ఆరు నెలల్లో అన్ని ప్రధాన రహదారులను మెరుగుపరుస్తామని ఆయన హామీ ఇచ్చారు.

**ప్రత్యేక ఆకర్షణలు..కూచిపూడి నృత్య భంగిమ ఆకృతి:** మైదానంలో పచ్చని తివాచీలు పరిచి, పెద్ద బ్యానర్‌పై కూచి పూడి నృత్య భంగిమ ఆకృతిని ముద్రిం చారు.

వచ్చిన ప్రజలను అదే ఆకృతిలో కూర్చోబెట్టి ఆసనాలు వేయించిన దృశ్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

**సాంస్కృతిక ప్రదర్శనలు:** యార్లగడ్డ ఫౌండేషన్ విద్యార్థులు చేసిన యోగా నృత్య ప్రదర్శన, నాట్య గురువు డాక్టర్ వేదాంత రాదే శ్యామ్ చేసిన నృత్య ప్రదర్శనలు యోగా ప్రియులను ఎంతగానో ఉత్సాహపరిచాయి.

**సౌకర్యాలు:** విచ్చేసిన జనం కోసం అధికారులు అల్పాహారం, తాగునీరు ఏర్పాటు చేయడంతో పాటు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిం చారు.

**పాల్గొన్న ప్రముఖులు:**ఈ కార్యక్రమంలో ఉయ్యూరు ఆర్డీవో ఎస్. కరుణ కుమారి, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ లింగమనేని రామ లింగేశ్వరరావు, మార్కెట్ యార్డు చైర్మన్ దోనెపూడి శివరామయ్య, జిల్లా పర్యాటక శాఖ అధికారి జి. రామలక్ష్మణరావు, ఐసిడిఎస్ పిడి ఎం. ఎన్. రాణి, ఆయుష్ అధికారి డాక్టర్ వాహిని, తహసిల్దార్ మస్తాన్, ఎంపీడీవో సుహాసిని, యోగ గురువులు నాగరాజు, శేష ప్రసన్న, మద్దాల చింతయ్యలతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు, ఆశా వర్కర్లు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# నిరుద్యోగ ఎస్సీ యువతకు వరం పీఎం అజయ్



### నైపుణ్య శిక్షణతో పాటు ఉపాధి మేళాలు నిర్వహించాలి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ 17, 18 తేదీల్లోనే ప్రత్యేక మేళాలు.. సద్వినియోగం చేసుకోవాలని పిలుపు

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

జిల్లాలోని చదువుకున్న నిరుద్యోగ ఎస్.సి. యువతీ యువకులకు నైపుణ్య శిక్షణ ఇవ్వడంతో పాటు, వారికి ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ప్రత్యేక ఉపాధి మేళాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో కేంద్ర ప్రభుత్వ పథకమైన పీ.ఎం. అజయ్ (ప్రధానమంత్రి అనుసూచిత్ జాతి అభ్యుదయ యోజన) అమలుపై వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వ హించారు.కలెక్టర్ ఆదేశాల్లోని ముఖ్యాంశాలు:లక్ష్యం: చదువుకున్న ఎస్సీ యువతకు నైపుణ్యాల పెంపు, ఉపాధి అవకాశాల కల్పన.గడువు: ఈ నెల 30వ తేదీ లోగా గ్రామస్థాయిలో నైపుణ్యాభివృద్ధి, ఉపాధి మేళాలు, భవిష్యత్తు వృత్తిపరమైన సలహాల కార్యక్రమాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలి. ప్రాధాన్యత రంగాలు: వాణిజ్యస్థాయి పాడి పరిశ్రమ, ఆధునిక కోళ్ల పెంపకం, వ్యవసాయం, చేనేత, సూక్ష్మస్థాయి చిల్లర వ్యాపారాల వంటి ప్రాంతీయ ఉపాధి మార్గాలకు ప్రాముఖ్యత ఇవ్వాలి.బ్యాంకు రుణాలు: అత్యంత నిరుపేద ఎస్సీ కుటుంబాలకు గ్రాంట్‌తో అనుసంధానించబడిన బ్యాంకు రుణాలను ఎలాంటి అడ్డంకులు లేకుండా మంజూరు చేయాలి.ఆర్థిక సాయం: యువతకు నచ్చిన రంగంలో శిక్షణ ఇచ్చాక.. వారు ఎంచుకున్న వ్యాపారానికి బ్యాంకులు, ఎస్సీ సంక్షేమ శాఖ మరియు పీఎం అజయ్ పథకం కింద సబ్సిడీతో కూడిన ఆర్థిక సహాయం అందేలా చూడాలి.



ఉపాధి మేళాల షెడ్యూల్ ఇదే..జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జీ. రమేష్ మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో ఉపాధి మేళాల షెడ్యూల్‌ను ఇలా ప్రకటించారుతేదీసమయంవేదిక (ప్రదేశం) జూన్ 17 (బుధ వారం) ఉదయం 10:30 గంటలకుకలెక్టరేట్ లోని జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార సంఘ కార్యాలయం జూన్ 18 (గురువారం) మధ్యాహ్నం 2:30 గంటలకుగుడ్లవల్లేరు ఎంపీడీ వో కార్యాలయంసమావేశంలో పాల్గొన్న ప్రముఖులు: ఈ ఉన్నత స్థాయి సమావేశంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార సంఘం కార్యనిర్వాహక సంచాలకులు (ఈడీ) & బీసీ సంక్షేమ అధికారి జి. రమేష్, జెడ్పీ డిప్యూటీ సీఈఓ ఆనందకుమార్, డిఆర్డిఏ పీడీ హరిహరనాథ్, డిఐసి జీఎం వెంకటరావు, పశుసంవర్ధక శాఖ ఏడీ నరసింహ స్వామి, ఎల్డీఎం రవీంద్ర రెడ్డి, ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ హిమబిందు, కరస్పాండెంట్ రమేషు, ఎస్సీ కార్పొరేషన్ సూపర్‌వైజర్ శారద తదితర అధికారులు పాల్గొన్నారు.

# స్టాప్ డయేరియా క్యాంపెయిన్ విజయవంతానికి క్షేత్రస్థాయి సిబ్బంది కీలకం

### జూలై 31 వరకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలుఐదేళ్లలోపు చిన్నారులున్న ప్రతి ఇంటికీ ఓ.ఆర్.ఎస్, జింక్ మాత్రల పంపిణీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. పి. యుగంధర్

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

జూన్ 16 నుండి జూలై 31, 2026 వరకు నిర్వహించబడుతున్న స్టాప్ డయేరియా (విరేచనాల నివారణ) ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో క్షేత్ర స్థాయిలో పనిచేసే ఏ.ఎన్.ఎమ్ (ANM)లు మరియు ఆశా (ASHA) కార్యకర్తల పాత్ర ఎంతో కీలక మని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి (DM&HO) డా. పి. యుగంధర్ తెలిపారు. మంగళవారం చిలకలపూడి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (UPHC)లో నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏ.ఎన్.ఎమ్ సంరక్షకులు, ఆశా కార్యకర్తలకు డయేరియా వ్యాధి కారణాలు, లక్షణాలు, నివారణ



చర్య లు మరియు చికిత్స విధానాలపై సమగ్ర శిక్షణ అందించారు.ముఖ్యమైన నివారణ చర్యలు & శిక్షణ విశేషాలు:సకాలంలో గుర్తింపు: డయేరియా బారిన పడిన చిన్నారుల్లో నిర్జలీకరణ (డీహైడ్రేషన్) లక్షణాలను త్వరగా గుర్తించడం చాలా ముఖ్యం.ఓ.ఆర్.ఎస్ మరియు జింక్ ప్రాధాన్యత: బాధితులకు వెంటనే ఓ.ఆర్.ఎస్ (ORS) ద్రావణాన్ని సరైన పద్ధతిలో తయారు చేసి ఇవ్వాలి. అలాగే వయస్సుకు అనుగుణంగా జింక్ మాత్రలను 14 రోజుల పాటు తప్పనిసరిగా అందించాలి. తీవ్ర లక్షణాలు ఉన్న పిల్లలను తక్షణమే సమీప ఆరోగ్య కేంద్రానికి తరలించాలి. చేతుల పరిశుభ్రత: సబ్బు మరియు శుభ్రమైన నీటితో చేతులను సరైన పద్ధతిలో కడుక్కోవడం వల్ల డయేరియా వ్యాధులను సమర్థవంతంగా నివారించవచ్చు. ముఖ్యంగా భోజనం వండే ముం దు, తినే ముందు, పిల్లలకు తినిపించే ముందు, మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత మరియు చిన్నారుల మలాన్ని శుభ్రపరిచిన తర్వాత తప్పనిసరిగా చేతులు కడుక్కోవాలి.కార్నర్ల నిర్వహణ: ప్రభుత్వ ఆరోగ్య సంస్థలు, అంగన్‌వాడీ కేంద్రా లలో ఓ.ఆర్.ఎస్ – జింక్ కార్నర్ల'ను (ప్రత్యేక కేంద్రాలను) సమర్థవంతంగా నిర్వహించాలని, అవసరమైన మందుల నిల్వలు ఉంచుకుంటూ, సేవల వివరాలను నివేది కల రూపంలో నమోదు చేయాలని స్పష్టం చేశారు. ప్రతి చిన్నారికీ రక్షణ కల్పించాలి: జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. కె. ప్రేమ్ చంద్ఈ ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రతి ఆశా కార్యకర్త, ఏ.ఎన్.ఎమ్ తమ పరిధిలోని ప్రతి ఐదేళ్లలోపు చిన్నారి ఉన్న కుటుంబాలను సందర్శించాలి. ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలు పంపిణీ చేయడంతో పాటు పరిశుభ్రతపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి. క్షేత్రస్థాయిలో ఖచ్చితమైన వివరాలను నమోదు చేస్తూ నివేదికలు సమర్పించడం ద్వారా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.ఈ కార్యక్రమంలో స్థానిక వైద్య అధికారులు, ఆరోగ్య పర్యవేక్షకులు, జిల్లా ఇమ్యునైజేషన్ (రోగనిరోధకత) విభాగం సిబ్బంది, ఏ.ఎన్.ఎమ్ లు, ఆశా కార్యకర్తలు మరియు ఇతర ఆరోగ్య సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఢిల్లీలో పవన్ కళ్యాణ్ పర్యటన కేంద్ర మంత్రులతో కీలక భేటీలు



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఢిల్లీలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన కేంద్ర ప్రభు<త్వానికి చెందిన పలువురు కీలక మంత్రులతో సమావేశమై రాష్ట్ర అభివృద్ధిపై చర్చించారు.1. కేంద్ర అటవీ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్‌తో సమావేశంరాష్ట్ర అటవీ, పర్యావరణ రంగాలకు సంబంధించిన పలు అంశాలపై కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్‌తో పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

ఈ భేటీలో మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడు (ఎంపీ) వల్లభనేని బాలశౌరి కూడా పాల్గొన్నారు. రాష్ట్రంలో పర్యావరణ సమతుల్యత, అటవీ సంరక్షణ చర్యలపై ఈ సందర్భంగా చర్చలు జరిగాయి.2.



కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో భేటీమరో ముఖ్య సమావేశంలో, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో పవన్ కళ్యాణ్ భేటీ అయ్యారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి కూడా అయిన పవన్ కళ్యాణ్.. ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, ఉపాధి హామీ పథకం, గ్రామీణ రోడ్ల నిర్మాణం వంటి పలు కీలక అభివృద్ధి పనులకు కేంద్రం నుంచి అందాల్సిన మద్దతుపై చర్చించారు.

ఈ కార్యక్రమంలోనూ మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి పాల్గొన్నారు.కేంద్ర మంత్రులు భూపేంద్ర యాదవ్, శివరాజ్ సింగ్ చౌహాన్‌లతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ భేటీ. అటవీ సంరక్షణ, పర్యావరణం, గ్రామీణాభివృద్ధి ప్రాజెక్టులపై ముమ్మర చర్చలు.ఉప ముఖ్యమంత్రి వెంట పాల్గొన్న మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ఉన్నారు.



# కానూరులో విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్లు పంపిణీ

### కానూరులో ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర కిట్ల పంపిణీ 255 మంది విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్‌లు అందజేసిన టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ

మచిలీపట్నం/రూరల్ ప్రజాభూమి ప్రతినిధి




మచిలీపట్నం నార్త్ మండలం కానూరు గ్రామ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం (జూన్ 16న) సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర కిట్ల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది. కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు కిట్లను అందజేశారు. పెద్ద కానూరు మండల పరిషత్ ప్రైమరీ (MPP) స్కూల్‌లో 70 మంది విద్యార్థులకు, వన్నారు కానూరు జిల్లా పరిషత్ (ZP) హైస్కూల్‌లో 185 మంది విద్యార్థులకు (మొత్తం 255 మందికి) పుస్తకాలు, యూనిఫామ్‌లను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు.చదువుపై గోపు సత్యనారాయణ అభయహస్తంకార్యక్రమంలో గోపు సత్యనారాయణ మాట్లాడుతూ వి ద్యార్థులకు, తల్లిదండ్రులకు కొండంత అండగా నిలిచే పలు కీలక ప్రకటనలు చేశారుపదో తరగతి పూర్తి చేసి, ఉన్నత చదువులు చదవాలనుకునే విద్యార్థులకు ఆర్థిక ఇబ్బందులు ఉంటే అధైర్యపడకండి. అలాంటి ప్రతి పేద విద్యార్థి ఉన్నత చదువుల పూర్తి బాధ్యతను నేను వ్యక్తిగతంగా తీసు కుం టాను.

**క్రమశిక్షణే మార్గం:** ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి, ఉన్నత శిఖరాలను అధిరోహించి తమ భవిష్యత్తును అద్భుతంగా నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు.

**మౌలిక సదుపాయాల కల్పన:** పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తన వంతు పూర్తి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.

**విద్యా కిట్ల పంపిణీ వివరాలు:**పాఠశాల పేరులబ్ధి పొందిన విద్యార్థులుపంపిణీ చేసిన వస్తువులుMPP ప్రైమరీ స్కూల్ (పెద్ద కానూరు)70 మందిపుస్తకాలు, యూనిఫామ్ కిట్లుZP హైస్కూల్ (వన్నారు కానూరు)185 మందిపుస్తకాలు, యూనిఫామ్ కిట్లుఈ విద్యావ్యాప్తి కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వరప్రసాద్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బందితో పాటు ప్రముఖ నాయకులు గోపు వెంకటరమణ, పీత రాము, మోపిదేవి కృష్ణమూర్తి, కొక్కిలిగడ్డ ప్రభుదాస్, బొమ్మిడి ఏడుకొండలు, గోకపై విజయ్, మరియు స్వర్ణ గ్రామ సిబ్బంది, స్థానిక ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గత వైసీపీ పాలనలో దారుణ హత్యకు గురైన అమర్నాథ్ కు ఘన నివాళులు అర్పించిన కాగిత కృష్ణ ప్రసాద్

ప్రజాభూమి పెదన



పెడన నియోజకవర్గం బంటుమిల్లి మండలం అర్ధమూరు గ్రామంలో పెడన మండలం జింజేరు గ్రామంలో అమర్నాథ్ గౌడ్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మరియు కూటమి నాయకులు ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ. అమర్నాథ్ గౌడ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ఆ కుటుంబానికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ హింసకు స్థానం లేదని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా సమాజం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.అమర్నాథ్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

# ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

### మచిలీపట్నం 45వ డివిజన్‌లో 'స్టాప్ డయేరియా' కార్యక్రమం ప్రారంభం ఉచితంగా ఓఆర్ఎస్, జింక్ మాత్రల పంపిణీ చేసిన పీవీ ఫణి కుమార్

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి



రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్, 45వ డివిజన్ టీడీపీ ఇన్‌చార్జ్ పి.వి. ఫణి కుమార్ అన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర సూచనల మేరకు, మంగళవారం 45వ డివిజన్ సచివాలయంలో హెల్త్ సెక్రటరీ ఎం. పద్మ పర్యవేక్షణలో 'స్టాప్ డయేరియా' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఉచితంగా జింక్ మాత్రలు, ఓఆర్ఎస్ (ORS) ప్యాకెట్లను, అవగాహన కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య నేతలు మాట్లాడిన ముఖ్యాంశాలు..

జూలై 31 వరకు ప్రత్యేక డ్రైవ్: జూన్ 16 నుండి జూలై 31 వరకు సచివాలయాల పరిధిలోని హెల్త్ సెక్రటరీల ద్వారా ఈ 'స్టాప్ డయేరియా' కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని పీవీ ఫణి కుమార్ తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా అంటువ్యాధులు ప్రబలకుండా కూటమి ప్రభుత్వం వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని పేర్కొన్నారు.ముందస్తు జాగ్రత్తలతోనే డయేరియాకు చెక్: కలుషిత నీరు, నిల్వ ఉంచిన ఆహారం, బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ల వల్ల విరోచనాలు (డయేరియా) వస్తాయని హెల్త్ సెక్రటరీ ఎం. పద్మ వివరించారు. ముందస్తుగా ఓఆర్ఎస్, జింక్ వాడటం ద్వారా దీనిని సులభంగా అరికట్టవచ్చన్నారు.

ఆరోగ్య సూత్రాలు — ఇవి తప్పక పాటించండి:లవణాల సంరక్షణ: శరీరంలో లవణాలు తగ్గకుండా ఓఆర్ఎస్ కలిపిన నీరు, మజ్జిగ, కొబ్బరినీళ్లు ఎక్కువగా తాగాలి.

సురక్షిత జలాలు: వర్షాకాలం/కాలం మారుతున్న తరుణంలో కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలి.

పరిశుభ్రత: భోజనానికి ముందు చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి. ఈగలు వాలిన, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను అస్సలు తినకూడదు.ఈ కార్యక్రమంలో 45వ డివిజన్ సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజలు మరియు కూటమి పార్టీల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏలూరు జిల్లాలో 'ధార్ గ్యాంగ్' కదలికలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

**-జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ హెచ్చరికలు జారీ**



**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ధార్ జిల్లాకు చెందిన ఒక ముఠా ఏలూరు జిల్లా పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్నట్లు సమాచారం అందిన నేపథ్యంలో, జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిశోర్, ప్రజలను అప్రమత్తం ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు.ప్రజలు ఎటువంటి ఆందోళన చెందకుండా, జాగ్రత్తగా ఉంటూ పోలీసులకు సహకరించాలని కోరారు.సదరు గ్యాంగ్ కదలికలపై జిల్లా పోలీసు యంత్రాంగం నిశితంగా విచారణ చేపట్టింది. వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్లు మీడియా ముఖంగా వెల్లడించారు.జిల్లా ప్రజలు తెలియని వ్యక్తులు అనుమానాస్పదంగా గ్రామాలు లేదా కాలనీల్లో సంచరిస్తుంటే, వెంటనే గమనించి, తగిన సమాచారాన్ని వెంటనే దగ్గరలోని పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలని తెలిపారు. సదరు గ్యాంగ్ గురించి లేదా అనుమానాస్పద వ్యక్తుల గురించి ఎటువంటి సమాచారం తెలిసినా, ప్రజలు ఆలస్యం చేయకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.సమాచారం తెలిసిన వెంటనే ప్రజలు ఈ క్రింది నెంబర్లకు ఫోన్ చేయగలరు డయల్ 112 పోలీస్ కంట్రోల్ రూమ్ 8332959174 ప్రజల భద్రత దృష్ట్యా సోషల్ మీడియా ద్వారా కూడా ఈ సమాచారాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని, అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు.

## మానవ సేవే మాధవ సేవ



**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

మానవ సేవే మాధవ సేవ గా భావించి వాకర్స్ క్లబ్ పాలకొల్లు తరపున వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వాకర్స్ క్లబ్ పాలకొల్లు అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు అన్నారు. యలమంచిలి మండలం ఆర్యపేట పంచాయితీ భరత్ పేటకు చెందిన పేద కుటుంబానికి చెందిన తాడి అరుణ్ కుమార్ ప్రమాదంలో గాయపడి మంచానికే పరిమితం కావడం, అతని పోషణ భారాన్ని మోస్తున్న తల్లి పడుతున్న వెతల గురించి స్థానిక ఉపాధ్యాయుడు మండపాక రాంబాబు క్లబ్ దృష్టికి తీసుకురావడం తో మంగళవారం ఆ కుటుంబానికి క్లబ్ తరపున అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు నిత్యావసరాలతో పాటు 4 వేల రూపాయల నగదును కూడా అందించారు. అలానే చించినాడ అరుంధతి పేటకు చెందిన ముమ్మిడివరపు మరియమ్మ బైపాస్ సర్జరీ అనంతరం మందులు కొనుగోలుకు ఇబ్బంది పడుతున్న విషయాన్ని క్లబ్ కు తెలుపడం తో ఆమెకు 6 వేల రూపాయల మందులను అందించడం జరిగింది. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, ఉపాధ్యక్షుడు మానెం బసవరాజు, కోశాధికారి పోతుల ఉమాశంకర్ రావు, కఠారి నాగేంద్ర కుమార్, ఉపాధ్యాయుడు మండపాక రాంబాబు, కానేటి బాలరాజు, స్థానికులు పాల్గొన్నారు...

## ఏపీ రాష్ట్ర ఆక్వా రైతు సంఘం తాసిల్దార్ కు వినతి పత్రం అందజేత



**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

రొయ్యల దాణా ధరలు పెంపు నిర్ణయాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తాసిల్దార్లు, ఆర్డీవోలు, జిల్లా కలెక్టర్లు కు ఆయా ఏరియాలో ఉన్న ఆక్వా రైతు సంఘాల ప్రతినిధులు, రైతులు కలిసి వినతి పత్రాలు మంగళవారం ఉదయం అందజేయాలని రాష్ట్ర ఆక్వా రైతు సంఘం తీర్మానించింది. ఈ తీర్మానంలో భాగంగా ఏపీ ఆక్వా రాష్ట్ర సంఘం అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు ఆధ్వర్యంలో పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ వై డి కిషోర్ కు మంగళవారం ఆక్వా రైతు సంఘం ప్రతినిధులు తోకల్సి వినతి పత్రం అందజేశారు. రొయ్యల మేత ధర కిలోకి రూ 12/- పెంచాలనే నిర్ణయం తక్షణం ఉపసంహరించుకోవాలని, ఈ వినతి పత్రాన్ని ప్రభుత్వానికి పంపాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు గాంధీ భగవాన్ రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రభుత్వానికి రైతులకు వారధిగా ఉన్న అప్సడా ను కూడా లెక్కచేయకుండా ఫీడ్ ప్లాంట్ యజమానులు ఏకపక్ష నిర్ణయాలు తీసుకుని మేత ధరలు పెంచడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. రొయ్యల మేత ధరలు పెంచడానికి నిరసిస్తూ కొద్దిసేపు నినాదాలు చేశారు. వినతి పత్రాన్ని స్వీకరించిన తాసిల్దార్ వై డి కిషోర్ మాట్లాడుతూ వినతి పత్రాన్ని ప్రభుత్వానికి పంపుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు గాబంస్త్ర వెంకట నరసయ్య, అంగర వరప్రసాద్, మేక ఫణీంద్ర ప్రసాద్, దేవళ్ల ప్రసాద్, అక్వా రైతులు పాల్గొన్నారు.

## ఓటరు వివరాల సవరణకు సహకరించండి

**ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**



ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఆగిరిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని 257 నుంచి 263 వరకు ఉన్న ఏడు పోలింగ్ బూత్‌ల పరిధిలోని ఓటర్లు తమ వివరాల ధృవీకరణకు సహకరించాలని గ్రామ కార్యదర్శి వరలక్ష్మి కోరారు. ఇంటింటికి వచ్చి ఓటరు వివరాలను పరిశీలిస్తున్న అధికారులకు ప్రతి ఓటరు రెండు కలర్ ఫోటోలు, ఆధార్ కార్డు సిద్ధంగా ఉంచుకోవాలని ఆమె తెలిపారు. ఓటరు జాబితాలో పేర్లు, చిరునామాలు, వయస్సు తదితర వివరాలు సక్రమంగా నమోదయ్యేలా ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమం నిర్వహిస్తున్నందున ప్రజలు తప్పనిసరిగా సహకరించాలని సూచిం చారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలను పరిశీలించుకుని అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకునేందుకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె పేర్కొన్నారు. అధికారులు ఇంటి వద్దకు వచ్చినప్పుడు అవసరమైన పత్రాలు అందించి ప్రక్రియను సులభతరం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# సంఘటిత శక్తితోనే... విశ్వబ్రాహ్మణుల అభివృద్ధి

- **సాధ్యం విశ్వబ్రాహ్మణులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి.**
- **జిల్లా కన్వీనర్ అప్పలభక్తుల శివకేశవరావు (శివశ్రీ).**

**ప్రజాభూమి ప్రతినిధి-పెదవేగి**

సంఘటిత శక్తి ద్వారానే విశ్వబ్రాహ్మణుల సమగ్ర అభివృద్ధి సాధ్యమని, ఏ వస్తువునైనా ఉత్పత్తి చేయగల నైపుణ్యం కలిగిన విశ్వబ్రాహ్మణులు పారిశ్రామికవేత్తలుగా ఎదిగి ఆర్థికంగా బలోపేతం కావాలని ఏలూరు జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం కన్వీనర్ అప్పలభక్తుల శివకేశవరావు (శివశ్రీ) పిలుపునిచ్చారు.జిల్లాలోని అన్ని మండలాల్లో విశ్వబ్రాహ్మణులను సంఘటితం చేసే కార్యక్రమంలో భాగంగా ఆయన మంగళవారం పెదవేగి మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా మండల సంఘ అధ్యక్షులు దేవరపల్లి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన మండల కమిటీని ప్రకటించారు.మండల ఉపాధ్యక్షులుగా జుజ్జూరి దేవేంద్రాచారిని, కోశాధికారిగా సుగంధం రాంబాబును, కార్యదర్శిగా జయవరపు శ్రీనివాసరావులను నియమించారు.ఈ సందర్భంగా శివశ్రీ మాట్లాడుతూ, వ్యక్తిగతంగా సాధించలేని అనేక లక్ష్యాలను సంఘటిత శక్తితో సాధించవచ్చని అన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో ఉన్న విశ్వబ్రాహ్మణులను సంఘ సభ్యులుగా నమోదు చేయడంతో పాటు వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి నమోదు చేయాలని సూచించారు. సంఘం ద్వారా ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేయవచ్చని తెలిపారు.జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలలో బలమైన సంఘాల నిర్మాణం కోసం కృషి జరుగుతోందని పేర్కొన్నారు.




కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ మరియు పారిశ్రామిక అభివృద్ధి పథకాలను విశ్వబ్రాహ్మణులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి సాధించాలని కోరారు. విశ్వబ్రాహ్మణుల అభ్యున్నతికి జిల్లా, రాష్ట్ర సంఘాల ద్వారా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.మండల సంఘ అధ్యక్షులు దేవరపల్లి ప్రసాద్ మాట్లాడుతూ, మండలంలోని ప్రతి గ్రామంలో విశ్వబ్రాహ్మణులను సంఘ సభ్యులుగా నమోదు చేయడంతో పాటు సంఘాన్ని బలోపేతం చేసేందుకు కమిటీ సభ్యులు గ్రామాల వారీగా పర్యటిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి పులవర్తి సుబ్రహ్మణ్యం, కమిటీ సభ్యులు మేడూరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర 23వ మహాసభల పోస్టర్లు ఆవిష్కరణ

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

రైతులకు వ్యతిరేకంగా పార్లమెంట్ లో చేసిన చట్టాలపై పోరాటానికి రైతాంగం సమాయత్తం కావాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి. కృష్ణయ్య పిలుపునిచ్చారు. మంగళవారం ఏలూరులోని సిఐటియు జిల్లా కార్యాలయం హాలులో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర 23వ మహాసభల బహిరంగ సభ పోస్టర్లను ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు అధ్యక్షులు వహించారు. వ్యవసాయానికి కాపాడండి, రైతాంగాన్ని రక్షించండి అంటూ నినాదాలు చేశారు.ముఖ్యఅతిథిగా విచ్చేసిన వి. కృష్ణయ్య మాట్లాడుతూ విత్తన చట్టం, నూతన ఎరువుల విధానం, విద్యుత్ చట్టం, మార్కెటింగ్ ఫ్రేమ్ వర్క్ చట్టం వంటి అనేక చట్టాలనుకేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని, ఈ



చట్టాలు రైతాంగానికి అత్యంత ప్రమాదకరమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ కార్పొరేటీకరణ దిశగా కేంద్రం తీసుకువస్తున్న ఈ చట్టాల వలన రైతాంగం మరింత తీవ్రంగా దెబ్బతింటారని చెప్పారు. ప్రమాదకర కేంద్ర చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అమెరికా,భారత్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం వలన ఏటా 5 లక్షల కోట్ల రూపాయలు సంపద అమెరికాకు తరలిపోతుందని చెప్పారు. ఎటువంటి సుంకాలు లేకుండా అమెరికా నుండి పాలు, పాల ఉత్పత్తులు, మొక్కజొన్న, గోధుమ, బియ్యం, పత్తి, కోడి కాళ్లు, సోయాబీన్ వంటి వ్యవసాయ ఉత్పత్తులు దేశంలోకి దిగుమతి అయ్యి దేశ రైతాంగం దివాలా తీస్తారని చెప్పారు. ఈ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను అందరూ వ్యతిరేకించాలని కోరారు. ఈ నేపథ్యంలో జులై 3,4,5 తేదీల్లో ఏలూరులో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర మహాసభల్లో రైతాంగ సమస్యలు చర్చించి తీర్మానాలు చేసి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. జులై 3న హలో రైతన్న - చలో ఏలూరు కార్యక్రమం జరుగుతుందని, ఈ సందర్భంగా భారీ రైతు ర్యాలీ, బహిరంగ సభ జరుగుతాయని, రైతాంగం పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని కోరారు. అఖిల భారత కిసాన్ సభ జాతీయ అధ్యక్షులు అశోక్ ధావలే, జాతీయ ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్ వంటి జాతీయ రైతు నేతలు హాజరవుతారని చెప్పారు. రైతు సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పానుగంటి రామయ్య, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, జిల్లా సహాయ కార్య దర్శి కోనా శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్య లు గుర్రం రాంబాబు, సిఐటియు జిల్లా అధ్య క్షులు ఆర్. లింగరాజు, జిల్లా ప్రధాన కార్యద ర్శి డి.ఎన్.వి.డి ప్రసాద్, నాయకులు పంపన రవికుమార్, ఎం.ఇస్సాకు తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరులో మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటన

- **ఘన స్వాగతం పలికిన ఆర్టీసీ విజయవాడ జోనల్ ఛైర్మన్ రెడ్డి అప్పలనాయుడు.**
- **అనంతరం భారీ బైక్ ర్యాలీ.**

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఏలూరు జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్, కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న విజయోత్సవ సభ నిమిత్తం మంగళవారం ఏలూరుకు విచ్చేశారు.. ఈ సందర్భంగా ఏలూరు కలపర్రు టోల్ గేట్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆయనకు ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ ఛైర్మన్ ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడ మర్యాదపూర్వకంగా కలిసి గజమాలలతో ఘన స్వాగతం పలికారు.. అనంతరం అక్కడి నుండి జనసేన





శ్రేణులు, నాయకులు, కార్యకర్తలతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి ఏలూరు కలెక్టర్ ఆఫీస్ వద్ద ఉన్న ఇండోర్ స్టేడియానికి చేరుకున్నారు.. వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం, రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఉమ్మడి కూటమి ప్రభుత్వ విజయాలను ప్రజలకు చేరవేసే విధంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏలూరు జిల్లా కూటమి పార్టీల ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు.. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేసే దిశగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.. ఘన స్వాగతం పలికిన వారిలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు (చిన బాబు), ఉంగుటూరు శాసనసభ్యులు పట్సమట్ల ధర్మరాజు, చింతలపూడి జనసేన ఇంచార్జ్ మేక ఈశ్వరయ్య, నూజివీడు జనసేన ఇంచార్జ్ బర్మా ఫణిబాబు, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్, బోర్డు మెంబర్ చెన్నమళ్ళ చంద్రశేఖర్, కైకలూరు నాయకులు కొల్లు బాబు,ఏలూరు జిల్లాకు సంబంధించిన పలువురు జనసేన ప్రముఖులు పాల్గొన్నారు..

## రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి

**ప్రజా భూమి ప్రతినిధి-వేలేరుపాడు**

మండల కేంద్రమైన వేలేరుపాడు క్రికెట్ గ్రౌండ్ సమీపంలో ద్విచక్ర వాహనంతో విద్యుత్ స్తంభాన్ని ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన మంగళవారం వెలుగు చూసింది. ఇందుకు సంబంధించి న వివరాలు ఇలా ఉన్నాయి నిమ్మల రాంబాబు 38 అనే యువకుడు తన ద్విచక్ర వాహనంలో వస్తూ దారి పక్కనే గల విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడంతో మృత్యువాతకు గురయ్యాడని ఈ విషయాన్ని గమనించిన వ్యక్తులు కుటుంబీకులకు సమాచారం అందించడంతో వారంతా వచ్చి ఆసుపత్రికి తీసుకు వెళ్లినప్పటికీ వైద్యులు మృతి చెందినట్లుగా నిర్ధారించినట్లు తెలిపారు. ఎస్సై నవీన్ కుమార్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జంగారెడ్డిగూడెం తరలించడం జరిగిందన్నారు.

## వాడపల్లి వెంకన్నను దర్శించుకున్న రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు దంపతులు

### ఆలయ అభివృద్ధికి సహకారం, ప్రసాద్ పథకం అమలుకు కృషి చేస్తానన్న ఎంపీ.

**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.**

రెండోసారి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన సానా సతీష్ బాబు తన సతీమణితో కలిసి కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామివారిని మంగళవారం దర్శించుకున్నారు. సతీమణి ఏడు వారాల మొక్కు తీర్చుకున్న సందర్భంగా దంపతులిద్దరూ ఆలయంలో నిర్వహించిన అష్టోత్తర నామార్చన పూజల్లో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అధికారులు, వేద పండితులు వారికి ఆశీర్వచనం అందజేశారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావుతో కలిసి మీడియాతో మాట్లాడిన రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు, వాడపల్లి దేవస్థానం అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. అలాగే, కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ పథకం కింద ఆలయ అభివృద్ధి నిధులు సాధించేందుకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చేస్తున్న కృషికి పూర్తి సహకారం అందించి, తన వంతు ప్రయత్నం కూడా చేస్తానని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి బండారు శ్రీనివాసరావు, ఆలయ అధికారులు, పార్టీ నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఏలూరు ఇండోర్ స్టేడియంలో జరిగిన కూటమి రెండేళ్ల విజయవంత సభ


### ప్రసంగించిన ఇంచార్జి మంత్రి మనోహర్.

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

ఏలూరు ఇండోర్ స్టేడియంలో జరిగిన కూటమి ప్రభుత్వ రెండేళ్ల విజయవంత సభలో మాట్లాడిన జిల్లా ఇన్చార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం రైతు పక్ష ప్రభుత్వం. రైతులకు అన్ని విషయాల్లో మేలు చేసేలా ఆలోచించే ప్రభుత్వం. గత వైసిపి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు డబ్బులు రూ. 1674 కోట్లు రైతులకు చెల్లించకుండానే దిగి పోయింది. ఆ డబ్బులో రూ. 434 కోట్లు ఏలూరు రైతులకు సంబంధించినవే ఉన్నాయి అని రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మాత్యులు, ఏలూరు జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు విషయంలో 24 గంటలు దాటకుండానే రైతులకు ధాన్యం అమ్మిన డబ్బులను వారి ఖాతాల్లో జమ చేస్తున్నామని చెప్పారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి రైతుకు మేలు జరిగేలా, గత ప్రభుత్వం అందించిన సాయానికి అదనంగా రైతులకు లబ్ధి చేకూరుస్తున్నామని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఏలూరు ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన సభలో మనోహర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. " ప్రజల నమ్మకంతో అఖండ మెజారిటీతో గెలిచిన ప్రభుత్వం వారి నమ్మకాన్ని నిలబెడుతూ ముందుకు వెళుతుంది. రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో వ్యవసాయానిది ప్రముఖమైన పాత్ర. రాష్ట్ర స్థూల ఉత్పత్తి మొత్తం రూ. 45,963 ఐతే, దానిలో 18,365 కోట్లు వ్యవసాయం నుంచే వస్తోంది. దీనిలో ఏలూరు జిల్లా నుంచి 8.8 శాతం కంట్రిబ్యూషన్ వండడం సంతోషకరమైన విషయం. వ్యవసాయ ఆధారిత జిల్లాగా ఉన్న ఏలూరులో విభిన్న వర్గాలకు ప్రభుత్వం చేయూత అందిస్తుంది. ఆయిల్ పామ్ సాగు చేసే రైతాంగా నికి 90 శాతం సబ్సిడీ ఇచ్చి ప్రోత్సహిస్తోంది. ప్రతి నెల మొదటి తారీఖున రాష్ట్రవ్యాప్తంగా పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుంది అని తెలిపారు.

**ఏలూరు జిల్లా ప్రజలకు నిషేధిత భూములు నుంచి సాంత్వన**

గత ప్రభుత్వంలో భూములన్ని 22 ఏ లో పెట్టి ప్రజలను మానసిక క్షోభ కు గురి చేశారు. అన్యాయంగా అప్పటికప్పుడు కొన్ని భూములను స్థలాలను నిషేధిత భూములుగా జాబితాలో చేర్చారు. దీంతో ప్రజలకు ఆ భూములను కనీసం అవసరానికి తాకట్టు పెట్టుకోవాలి అన్న లేకపోతే దానిని బదలాయించుకోవాలి అన్న కుదరని పరిస్థితి ఉంది. దీనిని కూటమి ప్రభుత్వం సీరియస్ అంశంగా తీసుకుంది. గత ప్రభుత్వంలో అన్యాయంగా నిషేధిత భూముల జాబితాలో పెట్టిన భూములను తిరిగి ప్రజలకు అప్పగించే బాధ్యతను తీసుకున్నాం. ఏలూరు జిల్లాలో కూడా రెండు సార్లు ప్రత్యేకంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించాం. ప్రత్యేకంగా నిషేధిత భూముల విషయంలో ప్రజలకు న్యాయం జరిగేలా చూసాం. 917 ఎకరాల భూమిని నిషేధిత భూముల నుంచి తొలగించి, 1749 మందికి సాంత్వన చేకూర్చాం. మరికొన్ని రెవెన్యూ సదస్సులు నిర్వహించి అందరికీ మేలు జరిగేలా చూస్తాం. ముఖ్యమంత్రి చంద్రబాబు, స్ఫూర్తితో ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మార్గదర్శకంలో రాష్ట్రం ముందుకు వెళ్తోంది. గౌరవ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖలో విశిష్టమైన మార్పులను తీసుకొచ్చారు. గత ప్రభుత్వంలో దేశం మొత్తం మీద 24 స్థానంలో ఉన్న రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ను నెంబర్ వన్ స్థానానికి తీసుకొచ్చారు. వేగవంతమైన మార్పులు, గత ప్రభుత్వంలో నిర్వీర్యమైన వ్యవస్థలను గాడిలో పెడుతున్నాం." అన్నారు. సమావేశంలో జిల్లా మంత్రి కొలుసు పార్థసారథి, ఎంపీ పుట్ట మహేష్, శాసనసభ్యులు బడేటి చంటి, చింతమనేని ప్రభాకర్, కామినేని శ్రీనివాస్, పత్సమట్ల ధర్మరాజు, జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి, ఆర్టీసీ రీజనల్ ఛైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, కూటమి మూడు పార్టీల నాయకులు పాల్గొన్నారు.



# చివర ఆయకట్టు వరకు నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- పైడిమెట్ట ఎత్తిపోతల పథకం అభివృద్ధికి 15 కోట్లతో ప్రతిపాదనలు
- ప్రతి రైతు సక్రమంగా నీటి తీరువా కట్టాలి
- ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరావు

ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

పైడిమెట్ట ఎత్తిపోతల పథకం నుండి మంగళవారం ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు సాగు నీటిని విడుదల చేశారు. నీటి విడుదల కార్యక్రమానికి ముందు పైడిమెట్ట ఎత్తిపోతల పథకం వద్ద రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పైడిమెట్ట ఎత్తిపోతల పథకానికి సంబంధించిన మైనర్ మరమ్మతులు ఇప్పటివరకు రైతుల నుంచి వసూలు చేసిన నీటి తీరువా నిధులతోనే చేపడుతున్నామని తెలిపారు. పథకం సజావుగా కొనసాగాలంటే రైతులందరూ నీటి తీరువాను సకాలంలో చెల్లించి రైతు కమిటీకి పూర్తి సహకారం అందించాలని కోరారు. పథకం అమలులో ఎటువంటి ఇబ్బందులు వచ్చిన అధ్యక్షులు ముళ్ళపూడి శ్రీరామచంద్రమూర్తి సకాలంలో తన సొంత ఖర్చుతో పనులు చేస్తున్నారని ఈ సందర్భంగా ఆయనని అభినందించారు. అదేవిధంగా, పథకానికి శాశ్వత పరిష్కారం కల్పించేందుకు సుమారు రూ.15 కోట్ల అంచనా వ్యయంతో సమగ్ర మరమ్మతుల ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించినట్లు వెల్లడించారు. ఈ ప్రతిపాదనకు త్వరితగతిన ఆమోదం లభించేలా ప్రభుత్వం వద్ద నిరంతరం అనుసరణ చేస్తున్నామని పేర్కొన్నారు. రైతులందరూ నీటి తీరువా సక్రమంగా చెల్లిస్తే, చివరి ఆయకట్టు ప్రాంతాల వరకు నీరు చేరేలా అవసరమైన మరమ్మతులు చేపట్టేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. పైభాగంలోని రైతులు కూడా సహకార భావంతో వ్యవహరించి, చివరి ఆయకట్టు రైతులకు నీరు అందేలా సమన్వయంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రైతుల సంక్షేమం, సాగునీటి సదుపాయాల అభివృద్ధి, ప్రతి ఎకరాకు నీరు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం మరియు ప్రజాప్రతినిధులు కట్టుబడి పనిచేస్తున్నారని తెలిపారు. పైడిమెట్ట రెండో దశ పనులకు కూడా ప్రభుత్వ ప్రతిపాదన పంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దిపట్ల శివరామ కృష్ణ, నామన పరమేష్, ముళ్ళపూడి శ్రీరామ చంద్రమూర్తి, గన్నిన సత్తిబాబు, ఇరిగేషన్ ఈ ఈ దుర్గా గురవయ్య, కైగాల శ్రీను, కాకర్ల శ్రీను , అనపర్తి ప్రసాద్, కూచిపూడి గణేష్, తాళ్లపూడి మండల బీజేపీ అధ్యక్షులు ఇందుగుల రామకృష్ణ, చెన్నా సత్యనారాయణ తదితర ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఏపీ రైతు సంఘం 23వ మహాసభలను జయప్రదం చేయండి



ప్రజాభూమి ప్రతినిధి–బుట్టాయిగూడెం

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు తెల్లం రామకృష్ణ పిలుపునిచ్చారు. బుట్టాయిగూడెం మండల కేంద్రంలోని ఆదివాసి విజ్ఞాన కేంద్రం భవనం వద్ద మంగళవారం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సమావేశంలో రాష్ట్ర 23వ మహాసభల గోడ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం మండల కార్యదర్శి కోర్స జలపాలు, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు తెల్లం రామకృష్ణ, సిఐటియు జిల్లా నాయకురాలు మొడియం నాగమణి మాట్లాడుతూ, రైతాంగం ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారం కోసం రైతు సంఘం నిరంతరం పోరాడుతోందన్నారు. రాష్ట్ర 23వ మహాసభలు రైతుల హక్కుల పరిరక్షణ, రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధరల సాధన, సాగునీటి సమస్యలు, పంట నష్ట పరిహారం, భూ హక్కుల పరిరక్షణ తదితర అంశాలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణను నిర్ణయించనున్నాయని తెలిపారు. ఈ క్రమంలోనే జూలై 3వ తేదీన నిర్వహించనున్న బహిరంగ సభను రైతులు, వ్యవసాయ కార్మికులు, గిరిజనులు, మహిళలు, యువకులు మరియు ప్రజాసంఘాల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు వెట్టి వీరయ్య, పోలోజు నాగేశ్వరరావు, కారం ముత్యాలరావు, కురసం భీమరాజు, కోయల శ్రీను, చంద్రు బుల్లమ్మ, పొడియం గంగరాజు, మడకం శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# జీవీఎస్‌వీఆర్ఎం మోడల్ ప్రైమరీ స్కూల్‌లో విద్యార్థులకు ఉచిత విద్యా సామగ్రి పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు



జీవీఎస్‌వీఆర్ఎం మోడల్ ప్రైమరీ స్కూల్‌లో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు పాఠశాల శాశ్వత దాత శ్రీ పాటపళ్ళ నాగదుర్గ వరప్రసాద్ ఉచితంగా పుస్తకాలు, విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తెలుగు కాపీ, డైరీ, టేబుల్స్ బుక్, నంబర్స్ బుక్, కర్సివ్ రైటింగ్ బుక్, సచిత్ర వర్ణమాల, ఆల్ఫాబెట్స్ బుక్, పెన్సిల్ కిట్, క్రేయాన్స్ అందజేశారు. ఈ సందర్భంగా పాటపళ్ళ నాగదుర్గ వరప్రసాద్ మాట్లాడుతూ, “విద్య అనేది ప్రతి చిన్నారి హక్కు. అవసరమైన పుస్తకాలు, విద్యా సామగ్రి అందుబాటులో ఉంటే పిల్లలు మరింత ఆసక్తితో నేర్చుకుంటారు. నేను అందించిన టేబుల్స్ బుక్ ద్వారా గుణకార పట్టికలను సులభంగా నేర్చుకోగలరు. నంబర్స్ బుక్ సంఖ్యా పరిజ్ఞానాన్ని పెంపొందిస్తుంది. సచిత్ర వర్ణమాల, ఆల్ఫాబెట్స్ బుక్ ద్వారా తెలుగు, ఆంగ్ల అక్షరాలను సులభంగా గుర్తించి చదవడం, రాయడం నేర్చుకుంటారు. కర్సివ్ రైటింగ్ బుక్ ద్వారా అందమైన చేతిరాత అలవడుతుంది. డైరీ, తెలుగు కాపీ ద్వారా నిత్యాభ్యాసం మెరుగుపడుతుంది. పెన్సిల్ కిట్, క్రేయాన్స్ పిల్లల్లో సృజనాత్మకతను, చిత్రలేఖనంపై ఆసక్తిని పెంచుతాయి. విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలనే సంకల్పంతో ఈ విద్యా సామగ్రిని అందిస్తున్నాను. ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరుకుంటున్నాను” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాయపూడి భవాని ప్రసాద్ మాట్లాడుతూ, “విద్యార్థుల అభ్యాసాన్ని మెరుగుపరచే ఉద్దేశంతో విలువైన పుస్తకాలు, విద్యా సామగ్రిని అందించిన మా పాఠశాల శాశ్వత దాత పాటపళ్ళ నాగదుర్గ వరప్రసాద్ సేవలు ఆదర్శప్రాయమైనవి. వారి సహకారం విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుంది. పాఠశాల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము” అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి గారు, సావిత్రిబాయి పూలే అవార్డు గ్రహీత ఎన్ నందిని , లీలా కుమారి . యం.మమత పాల్గొని విద్యార్థులకు విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులు పాటపళ్ళ నాగదుర్గ వరప్రసాద్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెంతో మందికి ఆదర్శంగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు.

## గుండెపోటుతో ఉపాధి కూలీ మృతి

### –జీన్నలగూడెంలో విషాదఛాయలు.

ప్రజాభూమి ప్రతినిధి–వేలేరుపాడు



ప్రతిరోజు వెళ్లినట్టే ఉపాధి పనికి అందరితో కలిసి వెళ్లిన తురసం పెద్ద జోగయ్య 65 పని చేస్తుండగానే ఒక్కసారిగా కుప్పకూలి సంఘటన మంగళవారం మండలంలోని జిన్నేల గూడెం గ్రామం లో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి గ్రామస్తులు తెలిపిన వివరాలు ఎలా ఉన్నాయి జోగయ్య అందరితో కలిసి ఉల్లాసంగా ఈరోజు పనికి వచ్చాడని పనిచేస్తున్న తరుణంలో ఒక్క సారిగా కోప్పకూలి ప్రాణాలు విడవటం జరిగిందని, అప్పటికే తమంత హుటాహుటిన వేలేరు పాడు లోని ఆసుపత్రికి తీసుకెళ్ళినప్పటికీ వైద్యులు పరిశీలించి మృతి చెందే ఉన్నాడని తెలుపటంతో తామంతా ఆశ్చర్య పోవాల్సి వచ్చింది అన్నారు. ఇప్పటివరకు తమతో కలిసి మెలిసి పనిచేసిన జోగయ్య అందరి మధ్య ప్రాణాలు కోల్పోవడంతో తోటి పనివారే కాక జిన్నేలగూడెం గ్రామస్తులంతా శోకసంద్రంలో మునిగారు. విషయం తెలుసుకున్న ఎంపీడీవో ఈజీఎస్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని జాగయ్య కుటుంబానికి ప్రభుత్వపరంగా జరగాల్సిన న్యాయం జరిపించగలమని పేర్కొన్నారు.

# విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకతకు దోహదం

### మంత్రి వాసంశెట్టి సుభాష్.

ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం.






విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాల పెంపుదలకు దోహదపడే “ల్యాబ్ ఆన్ వీల్స్” కార్యక్రమాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మంగళవారం స్థానిక ఎస్ ఎల్ బి మున్సిపల్ హైస్కూల్లో ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఇన్ఫోసిస్ స్ప్రింగ్‌బోర్డ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వినూత్న కార్యక్రమం ద్వారా విద్యార్థులకు సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్ రంగాల్లో ప్రత్యక్ష అనుభవంతో కూడిన శిక్షణ అందించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలు, మారుమూల ప్రాంతాల విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరవేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. “ల్యాబ్ ఆన్ వీల్స్” ద్వారా సైన్స్ ప్రయోగాలు, ఇంటరాక్టివ్ మోడల్స్, టెక్నాలజీ ఆధారిత ప్రదర్శనలతో విద్యార్థుల్లో పరిశోధనాత్మక ఆలోచనలు పెంపొందుతాయని తెలిపారు. ఈ మొబైల్ లెర్నింగ్ వాహనంలో ఎలక్ట్రానిక్స్, మైక్రోకంట్రోలర్ ఆధారిత ప్రాజెక్టులు, రోబోటిక్స్ ప్రాజెక్టులు వంటి ఆధునిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని పలు జిల్లాల్లో విజయవంతంగా అమలైన ఈ కార్యక్రమం ద్వారా 20 వేల మందికి పైగా విద్యార్థులు, యువత లబ్ధి పొందారని తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లాలో జూన్ 16 నుండి ఆగస్టు 16 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని, జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు, స్కిల్ హబ్‌ల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, వాసం శెట్టి శ్రీ సత్య, ఏ పి ఎస్ ఎస్ డి సి కోఆ ర్డినేటర్ ఆర్ రఘువర్మ, మండల విద్యాశాఖ అధికారులు,ఎమ్ శ్రీనివాసరావు, వి నాగేశ్వరి, హెచ్ఎం సిహెచ్ పూర్ణ ప్రియ సత్యనారాయణ, విరల్,ఇన్ఫోసిస్ ప్రతినిధులు, చందమామ వాసు, హైస్కూలు టీచింగ్ బృందం, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న వ్యవసాయ అనుబంధ శాఖలు ప్రగతి ఎగ్జిబిషన్ స్టాల్స్ ప్రదర్శన.



ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా

ఇండోర్ స్టేడియంలో మంగళవారం రెండు ఏళ్ళు నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం జిల్లా కార్యక్రమంలో భాగంగా ప్రదర్శించిన పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ, వ్యవసాయ శాఖ, రెవిన్యూ శాఖ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా, ఉద్యాన శాఖ, సెర్ప్ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, విద్యుత్తు శాఖలు ప్రగతి ఎగ్జిబిషన్ స్టాల్స్ ప్రదర్శనలు ప్రజలను విశేషంగా ఆకట్టు కున్నాయి. ఎగ్జిబిషన్ స్టాల్స్ ప్రదర్శనలను జిల్లా ఇంచార్జి, రాష్ట్ర పౌరసరఫరాలు శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, జిల్లా పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్, ఎమ్మెల్యేలు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), చింతమనేని ప్రభాకర్, డా.కామినేని శ్రీనివాస్, పత్సమట్ల ధర్మరాజు, ఏపీ అప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు, ఏలూరు నగర మేయరు షేక్ నూర్జహాన్ పరిశీలించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపి ట్రైకార్ చైర్మన్ బోరగం శ్రీనివాసులు, ఏపీ అగ్రికల్చర్ మిషన్ వైస్ చైర్మన్ మారెడ్డి శ్రీనివాసరెడ్డి, ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ రీజియన్ ఛైర్మన్ రెడ్డి అప్పల నాయుడు, ఉమ్మడి జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు జుత్తిగ నాగరాజు, జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ, ఏపీ ఎస్సీ మాల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టరు దాసరి ఆంజనేయులు, ఇంచార్చి జిల్లా రెవెన్యూ అధికారి ఎల్.దేవకీ దేవి, ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న, వివిధ శాఖలు జిల్లా అధికారులు, రైతులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# పంచారామ క్షేత్రాలలో ఒకటైన సామర్లకోట శ్రీ చాళుక్య కుమారారామ భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఘనంగా “టూరిస్ట్ డెస్టినేషన్ యోగాంధ్ర” కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి – కాకినాడ








ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న “యోగాంధ్ర 2026” కార్యక్రమంలో భాగంగా, పర్యాటక శాఖ, జిల్లా పరిపాలన, ఆయుష్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం పంచారామ క్షేత్రాలలో ఒకటైన సామర్లకోట శ్రీ చాళుక్య కుమారారామ భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో “టూరిస్ట్ డెస్టినేషన్ యోగాంధ్ర” కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుమారు 840 మంది యోగా సాధకులు, విద్యార్థులు, భక్తులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు. కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ శ్రీ అపూర్వ భరత్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈఓ) వివివిఎస్ లక్ష్మణరావు, పెద్దాపురం ఆర్డీవో పి. కృష్ణమూర్తి, సామర్లకోట మున్సిపల్ కమిషనర్, దేవస్థానం ఈఓ, నిమ్మకాయల రంగానాగ్ స్థానిక ప్రజాప్రతినిధులు, ఎంపీడీవోలు, జిల్లా స్థాయి అధికారులు, ఆయుష్ శాఖ అధికారులు మరియు వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు యోగా యొక్క ప్రాముఖ్యతను వివరించి, శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత మరియు ఆధ్యాత్మిక వికాసానికి యోగా ఒక ఉత్తమ సాధనమని పేర్కొన్నారు. ప్రజల్లో యోగా పట్ల అవగాహన పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమం విశేష ఫలితాలను ఇస్తోందని తెలిపారు. యోగ ప్రోటోకాల్‌ను ప్రముఖ యోగా గురువులు చిట్టూరి చిట్టిబాబు మరియు లక్ష్మణ కుమారస్వామి నాయకత్వంలో నిర్వహించారు. మొత్తం 15 మంది యోగా గురువులు మరియు శిక్షకులు పాల్గొని యోగాసనాలు, ప్రాణాయామం మరియు ఇతర యోగా అంశాలను సమర్థవంతంగా నిర్వహించి పాల్గొన్న వారికి మార్గనిర్దేశం చేశారు. అనంతరం బ్రహ్మకుమారీస్ సంస్థ ప్రతినిధులు ధ్యాన కార్యక్రమాన్ని నిర్వహించి, పాల్గొన్న వారిలో ఆధ్యాత్మిక చైతన్యం మరియు మానసిక ప్రశాంతతను పెంపొందించారు. తూర్పు చాళుక్యుల కాలం నాటి అద్భుత శిల్పకళకు ప్రతీకగా నిలిచిన శ్రీ చాళుక్య కుమారారామ భీమేశ్వర స్వామి ఆలయం పంచారామ క్షేత్రాలలో ఒకటిగా విశిష్టమైన చారిత్రక, సాంస్కృతిక మరియు ఆధ్యాత్మిక ప్రాధాన్యాన్ని కలిగి ఉందని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆలయ ప్రాంగణంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం ద్వారా యోగా, ఆధ్యాత్మికత మరియు పర్యాటక రంగాల సమన్వయాన్ని ప్రజలకు చాటిచెప్పినట్లు పేర్కొన్నారు. కార్యక్రమ నిర్వహణలో పర్యాటక శాఖ, జిల్లా పరిపాలన, ఆయుష్ శాఖ, దేవాదాయ శాఖ, దేవస్థాన అధికారులు, స్థానిక పరిపాలనా యంత్రాంగం, యోగా గురువులు, బ్రహ్మకుమారీస్ సంస్థ ప్రతినిధులు, స్వచ్ఛంద సేవకులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన దేవస్థాన అధికారులు, ఆయుష్ శాఖ అధికారులు, యోగా గురువులు, బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సేవకులు మరియు పాల్గొన్న ప్రతి ఒక్కరికీ పర్యాటక శాఖ, జిల్లా పరిపాలన మరియు ఆయుష్ శాఖలు కృతజ్ఞతలు తెలియజేశాయి. 840 మంది పాల్గొనడం యోగాపై ప్రజల్లో పెరుగుతున్న అవగాహనకు, ఆరోగ్యకర జీవన విధానంపై ఉన్న ఆసక్తికి మరియు ఆంధ్రప్రదేశ్ ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు నిదర్శనంగా నిలిచింది.

## గిరిజన పాఠశాలల స్థాయిని కుదించడం తగదు

### –మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గుగ్గులోతు మోహన్ రావు.

ప్రజా భూమి ప్రతినిధి–బుట్టాయగూడెం



ఐటిడిఏ పరిధిలో ఉన్న పాఠశాలల్లో వాటి స్థాయిని తగ్గిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని పలువురు మండల పరిషత్ ప్రాదేశిక సభ్యులు వ్యతిరేకించారు. మండల పరిషత్ కార్యాలయం లోని ఎంపీపీ చాంబర్లో మంగళవారం ఎంపీపీ తెల్లం రమణ అధ్యక్షతన సమావేశమైన ఎంపీ టీసీలు ఐటీడీఏ పరిధిలోని గిరిజన పాఠశాలల స్థాయిని తగ్గించడంతో, గిరిజన విద్యార్థులు ఉన్న త విద్యలకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ గుగ్గ లోతు మోహనరావు మాట్లాడుతూ పాఠశాలల యొక్క ప్రస్తుత స్థాయిని యధావిధిగా ఉంచాలని అన్నారు. ఇప్పటికే చాలామంది ఎంపీటీసీ సభ్యులు ఏజెన్సీ ప్రాంతాలలో పాఠశాలల స్థాయిని తగ్గించవద్దని పులిరామన్నగూడెం గ్రామ అభివృద్ధి కమిటీ చేస్తున్న డిమాండ్లకు మద్దతు ప్రకటించారని చెప్పారు. ఏజెన్సీ ప్రాంతాలలో ఆదివాసీలను విద్యకు దూరం చేసే ప్రతి చర్య ను ఖండిస్తామన్నారు. ఏజెన్సీ ప్రాంత పాఠశాలల స్థాయిని కుదించవద్దని, గిరిజనుల విద్యాభివృ ద్ధికి తోడ్పడే విధంగా పాఠశాలల స్థాయిని యధావిధిగా కొనసాగించాలని కోరుతూ మండల విద్యాశాఖ అధికారి తెల్లం బాబు రాకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# అన్నవరంలో మనబడి- మన పండుగ

ప్రజాభూమి ప్రతినిధి–నూజివీడు



జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల అన్నవరం లో మనబడి –మన పండుగ కార్యక్రమము నిర్వహించడమైనదని పాఠశాల ప్రధానోపాధ్యాయిని విజయకుమారి తెలిపారు. ఈ నూతన విద్యా సంవత్సరములో అధికారులు ఆదేశాల మేరకు మొదటిరోజు కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. విద్యార్థులు, తల్లి దండ్రులు, గ్రామస్తుల భాగస్వామ్యంతో పండుగ వాతావరణములో పాఠశాల సిద్ధం చేయటం, తరగతుల పరిశుభ్రము చేయటం, విద్యార్థిని విద్యార్థుల తో ముగ్గులు వేయంచడం, వెల్కమ్ బోర్డు గీయించడం, మామిడితోరణాలతో పాఠశాల అలంకరించడం, అరిటి బోదెలతో స్టేజీ అలంకరణ చేయించడం జరిగినది అని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులకు ఘన స్వాగతం.. తల్లిదండ్రులు,విద్యార్థులను పూలతో, చప్పట్లతో ఆహ్వానించడం, వారికి చాక్లెట్లు అందించడం. క్రొత్తగా చేరిన విద్యార్థు లకు స్వాగతం చెప్పటం జరిగినది అని తెలిపారు. తదనతరం పాఠశాల అసెంబ్లీ నిర్వహించి ప్రతిజ్ఞ, ప్రధానోపాధ్యాయిని సందేశం, విద్య యొక్క ప్రాముఖ్యతపైఅవగాహన, విద్యార్థుల ఆటలు, పాటలతో స్కూల్ వాతావరణము పండుగసంతరించుకుంది. ప్రభుత్వ పథకాల వివరాలను తెలియ చేయడం జరిగినది. డొక్కాసీతమ్మమధ్యాహ్న భోజనము అందించడము జరిగినది. పదవతరగతి ఫలితాల్లో పర్సం డేజ్ లో నూజివీడు మండలము లోనే ప్రథమ స్థానము రావటానికి కృషి చేసిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయలను ప్రధానోపాధ్యాయిని అభినందించడము జరిగినది. పెద్దలు మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల చేతుల మీదుగా పాఠ్య పుస్తకాలు అందించడం జరిగినది.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

బుధవారం 17 జూన్ 2026


## పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సువెందు అధికారితో ఆత్మీయ విందు



ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం
పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సువెందు అధికారి ఆహ్వానం మేరకు మంగళవారం అనంతపురం పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ సభ్యులతో కలిసి వారి అధికారిక నివాసంలో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా పశ్చిమ బెంగాల్ రాష్ట్ర తొలి బీజేపీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశాను. అనంతరం పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి పార్లమెంట్ సభ్యులను పేరు పేరున పలకరిస్తూ ఆత్మీయంగా మాట్లాడి, జ్ఞాపికలను అందజేయడం విశేషం. ప్రజాస్వామ్య విలువలు, సమాఖ్య స్ఫూర్తి మరియు రాష్ట్రాల అభివృద్ధికి పరస్పర సహకారం ఎంత ముఖ్యమో ఈ సమావేశం మరోసారి చాటిచెప్పింది అని అన్నారు.

## పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**-మధ్యాహ్నం భోజనాన్ని పాఠశాల ఆవరణలోనే వండాలి**

**-ఉర్దూ మీడియం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించాలి**

**-పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు బాబావలి**




ప్రజాభూమి, హిందూపురం టౌన్
ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి విద్యాభివృద్ధికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు బాబావల్లి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ, ఈ నెల 12వ తేదీ ప్రభుత్వ పాఠశాలలు పునః ప్రారంభం అయినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. హిందూపురం మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు దాదాపుగా 119 ఉన్నాయని, ఈ ప్రభుత్వ పాఠశాలలో దాదాపుగా 12,000 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని తెలిపారు. పలు ప్రభుత్వ పాఠశాలలో వంటగది సౌకర్యం లేక ఎక్కడో ఉదయం వండిన మధ్యాహ్నం భోజనాన్ని తీసుకొచ్చి పెడుతున్నారని, దీని వల్ల విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించలేకపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంవత్సరమైనా పాఠశాల ఆవరణలోనే మధ్యాహ్న భోజనాన్ని వండి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని కోరారు. అదే విధంగా ఉర్దూ మీడియం పాఠశాలలు 20 ఉన్నాయని, ఈ పాఠశాలలో 1300 మందికి పైగా విద్యార్థులు ఉండగా ఈ విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు రాలేదని చెప్పారు. ఈ రకంగా పాఠశాలలు ప్రారంభమైన పాఠ్యపుస్తకాలు అందించకపోవడం చాలా దారుణమన్నారు. బ్యాగులు, యూనిఫామ్, నోటు పుస్తకాలు, షూ పాఠశాలలు ప్రారంభమైన ఒక్క విద్యార్థికి కూడా ఇవ్వలేదన్నారు. పేద విద్యార్థులు పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వీడాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫామ్, షూ తదితర విద్యా సామాగ్రి అందే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు నాగేంద్ర, లక్ష్మీపతి, నంజుండేశ్వర, లిఖిత్, సందిల్ పాల్గొన్నారు.

## ఏఎస్పీ మహేష్ అనకాపల్లికి బదిలీ



ప్రజాభూమి, హిందూపురం టౌన్
హిందూపురం అడిషనల్ ఎస్పీగా పని చేస్తున్న కేవీ మహేష్ అనకాపల్లికి బదిలీ అయ్యారు. శ్రీ సత్యసాయి జిల్లా ఏర్పాటైన తర్వాత హిందూపురం పోలీస్ సబ్ డివిజన్ ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. హిందూపురం సబ్ డివిజన్ తొలి డిఎస్పీగా మహేష్ ఇక్కడ బాధ్యతలు స్వీకరించారు. అప్పటినుండి ఇక్కడ శాంతి భద్రతల తదితర అంశాలపై తనదైన శైలిలో వ్యవహరించారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల డీఎస్పీలకు పదోన్నతులు కల్పించగా అందులో హిందూపురం డిఎస్పీ మహేష్ కు అదనపు ఎస్పీగా పదోన్నతి పొందారు. అయితే ఎక్కడా పోస్టింగ్ ఇవ్వకపోవడంతో ఇక్కడే అదనపు ఎస్పీగా బాధ్యతలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మహేష్ ను అనకాపల్లికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. త్వరలోనే ఆయన ఇక్కడ నుండి రిలీవ్ కానున్నారు. అయితే ఆయన స్థానంలో ఎవరిని ప్రభుత్వం ఇప్పటివరకు డిఎస్పీగా నియమించలేదు. దీంతో ఆ పోస్టు ఖాళీ పడింది.

## విజయోత్సవ సభకు తరలిన నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా పుట్టపర్తిలో నిర్వహించిన విజయోత్సవ సభకు హిందూపురం నియోజకవర్గానికి చెందిన కూటమి నాయకులు మంగళవారం ప్రత్యేక బస్సుల్లో పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఉత్సాహభరిత వాతావరణంలో జరిగిన ఈ సభలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ చర్యలు, భవిష్యత్ కార్యాచరణపై నాయకులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నందమూరి బాలకృష్ణ పీఏ బాలాజీ, టీడీపీ పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, మెప్మా డీఎంసీ గంగులయ్య, సీఓ నాగేంద్ర, నాయకులు మురళి, నజీర్ తదితరులు పాల్గొన్నారు.




# 'అనంత'లో స్ఫూర్తి నింపేలా దివ్యాంగ యోగాసన ప్రదర్శన..

**- : యోగాని ప్రతిఒక్కరూ నిత్యజీవితంలో భాగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..**

**- : అనంతపురం నగరంలోని పోలీస్ పెరేడ్ మైదానంలో 'దివ్యాంగ' థీమ్ తో ప్రత్యేక దివ్యాంగ యోగాసన ప్రదర్శన కార్యక్రమం నిర్వహణ**





ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం
యోగాంధ్ర - 2026 కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం అనంతపురం నగరంలోని పోలీస్ పెరేడ్ మైదానంలో 'దివ్యాంగ' థీమ్ తో ప్రత్యేక దివ్యాంగ యోగాసన ప్రదర్శన కార్యక్రమం స్ఫూర్తి నింపేలా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ ఏ.మలోల, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కమలమ్మ, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామ్మోహన్, ఏపీ వికలాంగుల కార్పొరేషన్ సంస్థ చైర్మన్ గడిపూటి నారాయణస్వామి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, వికలాంగుల సంక్షేమ శాఖ ఎడి అర్చన, తదితరులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా యోగాసనాలు వేసి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్, డిఆర్ఓ, తదితరులు పలువురిలో స్ఫూర్తి నింపారు. జిల్లా కలెక్టర్, జెసితో పాటు ప్రతి ఒక్కరూ ఉత్సాహంతో యోగాసనాలు వేశారు. యోగా మాస్టర్లు రాజశేఖర్ రెడ్డి, మమతా, కృష్ణవేణి, రవి, మారుతి ప్రసాద్‌లు అందరి చేత యోగాసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో 2 వేల మందికి పైగా దివ్యాంగులు, విద్యార్థులు, అధికారులు, అనధికారులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా అనంతపురం జిల్లాలో ఒక మెగా కార్యక్రమం చేయడం జరిగిందని, నగరంలోని పోలీస్ పెరేడ్ మైదానంలో యోగాంధ్రలో భాగంగా 'దివ్యాంగ' థీమ్ తో ప్రత్యేక దివ్యాంగ యోగాసన ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. గత సంవత్సరం యోగాంధ్ర కార్యక్రమాలు బాగా చేశామని, ఈ ఏడాది కూడా యోగాంధ్రలో భాగంగా గ్రామస్థాయి నుంచి జిల్లా వరకు యోగాపై వివిధ రకాల పోటీలను పెట్టుకోవడం జరిగిందన్నారు. గ్రామస్థాయిలో నుంచి ముందుకు వచ్చిన వారిని మండల స్థాయిలో, ఆ తర్వాత జిల్లా స్థాయిలో పోటీలను చేయడం జరిగిందని, రాష్ట్రస్థాయి పోటీలకు కూడా జిల్లా నుంచి విద్యార్థులను పంపించడం జరుగుతుందన్నారు. దివ్యాంగులతో సమన్వయం చేసుకుని యోగా నిర్వహించడం జరిగిందని, ఇంకా రాబోయే 21వ తేదీ లోపల జిల్లాలో గుత్తి కోటలో, అదేవిధంగా తాడిపత్రి టెంపుల్స్ లో కూడా యోగాంధ్ర కార్యక్రమాలు చేయడం జరుగుతాయన్నారు. జిల్లాలో ఉన్న ప్రతి ఒక్కరూ కూడా దయచేసి ఈ యోగాని నిత్య జీవితంలో భాగంగా చేసుకోవాలని, ఈ నెలలో, ప్రతి సంవత్సరం కూడా ఈ యొక్క థీమ్ తో అవేర్నెస్ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు కూడా వారి ఇంట్లో ఆ దయచేసి ఈ యొక్క కార్యక్రమం చేయాలని కోరుతున్నామన్నారు. యోగా చేయడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయన్నారు. నెల రోజుల పాటు సాగే ఈ యోగాంధ్ర యాక్టివిటీ ద్వారా ప్రజల్లో అవగాహనను గరిష్టంగా పెంచడం చేస్తున్నామన్నారు. ప్రజలు స్వయంగా యోగా ప్రోటోకాల్‌ను నేర్చుకుంటే సరిపోతుందని, సొంత ఇల్లైనా, అద్దె ఇల్లైనా సరే... ఇంట్లో ఒక చిన్న స్థలం ఉన్నా కూడా దీనిని ఖచ్చితంగా పాటించ డానికి వీలుంటుందన్నారు. యోగా నిత్యం చేయడం వల్ల రకరకాల ఆరోగ్య ప్రయోజనాలు కలగడమే కాకుండా, భవిష్యత్తులో ఆరోగ్యానికి అయ్యే ఖర్చులు కూడా తగ్గించుకోవచ్చన్నారు. జిల్లాలో ఉన్న ప్రతి ఒక్కరూ కూడా ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరి దగ్గరకు యోగాను తీసుకెళ్లాలనే ఉద్దేశంతో కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ సందర్భంగా యోగా డే సంకల్పాన్ని యోగా మాస్టర్ రాజశేఖర్ రెడ్డి ఆంధ్ర చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిఎస్డిఓ మంజుల, బిసి సంక్షేమ శాఖ డిడి ఖుష్బూ కొఠారి, ఏపీఎస్పిడిసిఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ ఏ.బాలకొండయ్య, యోగాంధ్ర కాంపిటీషన్స్ ఆయుష్ డిపార్ట్మెంట్ ఇన్చార్జి డా.రామకుమార్, యోగాంధ్ర జిల్లా ఆయుష్ నోడల్ అధికారి డాక్టర్ లాల్య నాయక్, డిఆర్డీఏ పిడి శైలజ, డిపిఓ నాగరాజునాయుడు, ఆర్ఐఓ వెంకటరమణ నాయక్, నగరపాలక సంస్థ కమిషనర్ జస్వంత్ రావు, జిల్లా పర్యాటక అధికారి ఓబులమ్మ, ఆయా శాఖల జిల్లా అధికారులు, అనధికారులు, వికలాంగుల అసోసియేషన్, వందలాది మంది దివ్యాంగులు, ఆర్డీటీ సంస్థ ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# రూల్ ఆఫ్ రిజర్వేషన్ ను ఖచ్చితంగా అమలు చేయాలి ఎస్.టి.కమిషన్ సభ్యులు పి. వెంకటప్ప





ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం
అన్ని ప్రభుత్వ శాఖల్లో గిరిజన తెగలకు చెందిన సామాజిక వర్గాలకు న్యాయం జరిగే విధంగా రూల్ ఆఫ్ రిజర్వేషన్ ను ఖచ్చితంగా అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్. టి. కమిషన్ సభ్యులు పి. వెంకటప్ప సూచించారు. జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం స్థానిక ప్రభుత్వ మెడికల్ కళాశాలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలుపై అన్ని విభాగాల అధిపతులతో సమీక్ష సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎస్సీ, ఎస్టీబ్యాక్లాగ్ పోస్టులు మరియు రూల్ ఆఫ్ రిజర్వేషన్ రెగ్యులర్ కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ విధానంలో 6 శాతం రిజర్వేషన్ పాటిస్తున్నారా లేదా అనే వివరాలను సంబంధిత శాఖ అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఎస్టి డాక్టర్లు సంబంధించి ప్రమోషన్ల విషయంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలవుతున్నదా లేదా అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. కాలేజీ పరిధిలో ఎస్టీ రిజర్వేషన్ పూర్తిగా అమలవుతుం డగా గత ఐదు సంవత్సరాలలో ఎస్టీ యూజీ అండ్ పీజీ డాక్టర్ల అడ్మిషన్స్ శాతం ఎంత ట్రైబల్ స్టూడెంట్లు డాక్టర్లు డ్రాప్ అవుట్ రేట్ ఎంత ఉంది దాన్ని తగ్గించడానికి ప్రత్యేకంగా మానిటింగ్ లేదా సపోర్ట్ సిస్టం ఏదైనా ఉందా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే డిసిహెచ్ఎస్ పరిధిలో ఎంత మంది డాక్టర్లు ఉన్నారు? అందులో ఎస్టీలు ఎంతమంది ఉన్నారనే విషయాలపై ఆరా తీశారు. కళాశాలలో నర్సింగ్ విద్యార్థులు ఎంతమంది ఉన్నారు అందులో ఎస్టిలు ఉన్నారని అడగగా అధికారులు ఇచ్చిన వివరణ పై కమిషన్ సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. సమీక్ష సమావేశాలకు హాజరయ్యే అధికారులు సమగ్ర నివేదికలతో హాజరుకావాలని సూచించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులకు సక్రమంగా స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని హాస్టల్ లో మౌలిక వసతుల కల్పన సమకూర్చాలని తెలిపారు. మెడికల్ కళాశాలలో ఎట్టి పరిస్థితుల్లోనూ ర్యాగింగ్, వివక్షత లాంటివి లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని ప్రభుత్వ శాఖల్లో ఎస్టి, ఎస్సి, బ్యాక్లాగ్ పోస్టులు రోల్ ఆఫ్ రిజర్వేషన్ రెగ్యులర్ కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ విధానంలో కచ్చితంగా ఆరు శాతం రిజర్వేషన్ అమలు చేయాలని తెలిపారు. 104 108 జిల్లాలోని మారుమూల గిరిజన ప్రాంతాలకు వైద్య సేవలో భాగంగా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. గిరిజన డాక్టర్లకు, ఉద్యోగులకు, విద్యార్థులకు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తెస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. మరోసారి సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని రికార్డులన్నీ పక్కాగా ఉండాలని ఎస్. టి.కమిషన్ సభ్యులు సంబంధిత శాఖ అధికారులను సూచించారు. అలాగే మెడికల్ కళాశాల అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ డా. విజయశ్రీ, వైస్ ప్రిన్సిపాల్ డా. శంకర్ , ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డా మల్లేశ్వరి, ఆర్ ఎం ఓ డా. హేమలత, డా శివ శంకర్ నాయక్, డిఎంహెచ్వో డా. ఈ. బి దేవి, డి టి డబ్ల్యూ శ్రీనివాసరావు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ సభ్యులు సాకే ముసలయ్య, మోహన్. గిరిజన సంఘాలనాయకులు సాకే వీరాంజనేయులు, గుజ్జుల ముత్యాలమ్మ ఎస్ మెడికోలు, నర్సింగ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను కించపరచడం వైసీపీ నీచ సంస్కృతికి నిదర్శనం-ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

ప్రజాభూమి, పుట్లూరు.
రాజకీయాల్లో విభేదాలు సహజం. ప్రభుత్వ విధానాలను విమర్శించే హక్కు ప్రతి ప్రతిపక్షానికి ఉంది. అయితే విమర్శల పేరుతో మహిళల వ్యక్తిత్వాన్ని, రూపాన్ని, ఆత్మగౌరవాన్ని కించపరచడం ఏమాత్రం సమర్థనీయం కాదు అని బండారు శ్రావణి శ్రీ తెలిపారు. రాష్ట్ర హోంమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న శ్రీమతి వంగలపూడి అనిత పనితీరుపై మాట్లాడకుండా, ఆమె వ్యక్తిగత రూపాన్ని మరియు మేకప్‌ను లక్ష్యంగా చేసుకుని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ చేసిన వ్యాఖ్యలు అత్యంత అభ్యంతరకరం, మహిళా సమాజాన్ని అవమానించే విధంగా ఉన్నాయి. ఇలాంటి వ్యాఖ్యలు కేవలం హోంమంత్రి అనితనే కాదు, ఆత్మవిశ్వాసంతో, హుందాగా జీవించే ప్రతి మహిళను కించపరచడమే. మహిళలు ఎలా దుస్తులు ధరించాలి, ఎలా కనిపించాలి అనేది వారి వ్యక్తిగత స్వేచ్ఛ. దానిని రాజకీయ విమర్శలకు ఆయుధంగా మార్చడం మహిళల గౌరవాన్ని దెబ్బతీయడమే. మహిళా గౌరవం గురించి గొప్పలు చెప్పుకునే వైసీపీ నాయకత్వం, తమ పార్టీ నేతల ఇలాంటి వ్యాఖ్యలను ఖండిస్తుందా? లేక మౌనంగా సమర్థిస్తుందా? అనే ప్రశ్నకు సమాధానం చెప్పాలి. హోంమంత్రి విధానాలపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఆధారాలతో విమర్శించాలి. కానీ రాజకీయంగా ఎదుర్కోలేక వ్యక్తిగత రూపాన్ని లక్ష్యంగా చేసుకోవడం వైసీపీ సంస్కృతికి నిదర్శనం. దళిత మహిళ ఆత్మవిశ్వాసంతో, హుందాగా, అందంగా కనిపిస్తే వైసీపీ నేతలకు ఎందుకు అసహనం? ఇదేనా మీరు చెప్పే సామాజిక న్యాయం?" అని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గారు ప్రశ్నించారు. వైసీపీకి మహిళలను అవమానించే చరిత్ర కొత్తది కాదన్నారు. గతంలో మహిళా ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల కుటుంబ సభ్యులు, అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు జరిగిన సందర్భాల్లో కూడా వైసీపీ నాయకత్వం స్పందించలేదని గుర్తు చేశారు. అదే సమయంలో కూటమి ప్రభుత్వం మహిళల భద్రత, గౌరవం విషయంలో రాజీ పడదని స్పష్టం చేశారు. మహిళలపై వేధింపులు, అసభ్యకర వ్యాఖ్యలు చేసిన వారు ఏ పార్టీకి చెందిన వారైనా చట్టం ముందు సమానమేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు స్పష్టమైన సందేశం ఇచ్చారని తెలిపారు. మహిళలపై ఆరోపణలు వచ్చిన సందర్భాల్లో సొంత పార్టీ నేతలపై కూడా చర్యలు తీసుకున్నామని, సోషల్ మీడియాలో మహిళలను అవమానించే వారిపై కఠిన చర్యలు చేపట్టామని పేర్కొన్నారు.

మహిళల భద్రత కోసం "శక్తి యాప్", ప్రత్యేక సైబర్ నిఘా, మహిళా పోలీస్ విభాగాల బలోపేతం వంటి అనేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మహిళలను గౌరవించని రాజకీయాలకు ఆంధ్రప్రదేశ్‌లో స్థానం లేదన్నారు. హోంమంత్రి వంగలపూడి అనిత పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు గుడివాడ అమర్నాథ్ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళల ఆత్మగౌరవాన్ని అవమానించే భాషను రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ సహించరని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ స్పష్టం చేశారు.

# గుంతల గాథకు అంతెప్పుడో..!!

**-ప్యాచ్ వర్క్‌లతో కాలం వెళ్లదీస్తున్న అధికారులు -ప్రమాదాల అంచున ప్రయాణిస్తున్న వాహనదారులు**





ప్రజాభూమి, హిందూపురం టౌన్
హిందూపురం పట్టణంలోని రోడ్డు భవనాల శాఖ ఆధీనంలోని బైపాస్ రోడ్డు గుంతలమయంగా మారి వాహనదారులకు నిత్య నరకయాతనగా మారింది. పట్టుగూళ్ల మార్కెట్ సమీపంలోని ప్రధాన కూడలి, ఆసుపత్రి ఎదురుగా, మున్సిపల్ కార్యాలయం ముందు, రహమత్‌పురం సర్కిల్‌తో పాటు పలు ప్రాంతాల్లో భారీ గుంతలు ఏర్పడి ప్రమాదాలకు నిలయంగా మారాయి. ఇటీవల కురిసిన వర్షాలకు ఆ గుంతల్లో నీరు నిలిచిపోవడంతో వాటి లోతు తెలియక వాహనదారులు భయాందోళనల మధ్య ప్రయాణిస్తున్నారు. రహదారిలో కొన్ని చోట్ల రోడ్డు పూర్తిగా కుంగిపోగా, మరికొన్ని ప్రాంతాల్లో వరుసగా గుంతలు ఏర్పడి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, ఆటో డ్రైవర్లు ప్రమాదాల అంచున ప్రయాణిస్తున్నారు. రాత్రి సమయంలో గుంతలు గుర్తించలేక ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నప్పటికీ శాశ్వత పరిష్కారం చూపడంలో ఆర్ అండ్ బీ శాఖ పూర్తిగా విఫలమైందనే విమర్శలు వినిపిస్తున్నాయి. గుంతలు ఏర్పడిన ప్రతిసారి ప్యాచ్ వర్క్ పేరుతో కంకర, మట్టి, తారు వేసి తాత్కాలికంగా పూడ్చడం తప్ప రహదారిని పూర్తిస్థాయిలో మరమ్మతు చేసిన దాఖలాలు కనిపించడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాలుగు నెలలు గడవక ముందే మళ్లీ గుంతలు బయటపడుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ముఖ్యంగా హిందూపురం ఎమ్మెల్యేగా ప్రముఖ సినీనటుడు, రాష్ట్ర రాజకీయాల్లో కీలక నాయకులు నందమూరి బాలకృష్ణ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే ఈ పరిస్థితి ఉండడం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి, మౌలిక సదుపాయాల గురించి గొప్పలు చెప్పుకునే పాలకులు తమ సొంత నియోజకవర్గంలోని ప్రధాన రహదారులను సైతం గుంతల నుంచి విముక్తి కల్పించలేకపోవడం విమర్శలకు తావిస్తోంది. బాలకృష్ణ పర్యటనల సమయంలో లేదా ముఖ్య కార్యక్రమాలు ఉన్నప్పుడే హడావుడిగా గుంతల్లో కంకర వేసి తాత్కాలికంగా మూసివేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యమంత్రి స్థాయి ప్రాధాన్యత కలిగిన నాయకులు ప్రాతినిధ్యం వహిస్తున్న హిందూపురంలోనే రహదారుల పరిస్థితి ఇలా ఉంటే, మిగిలిన ప్రాంతాల పరిస్థితి ఇంకెలా ఉంటుందోనని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాత్కాలిక ప్యాచ్ వర్క్‌లకు స్వస్తి పలికి, మొత్తం రహదారిని నాణ్యమైన విధంగా పునర్నిర్మించి ప్రజలకు సురక్షిత ప్రయాణాన్ని కల్పించాలని వాహనదారులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే ఈ గుంతలు ఎప్పుడైనా పెద్ద ప్రమాదాలకు కారణమయ్యే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా రోడ్డు భవనాల శాఖ అధికారులు స్పందించి తాత్కాలిక ప్యాచ్ వర్క్‌లకు స్వస్తి పలికి, మొత్తం రహదారిని నాణ్యమైన విధంగా పునర్నిర్మించాలని వాహనదారులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ఎప్పుడైనా పెద్ద ప్రమాదం సంభవించి ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. గుంతలను పూడ్చడం కాదు... సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

# బాబు గారూ రాజంపేట టీడీపీ ని కాపాడండి..!

### - చంద్రబాబు కు కిరణ్ స్వామి బహిరంగ లేఖ

ప్రజాభూమి, ఒంటిమిట్ట: రాజంపేట తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి చమర్తి జగన్మోహన్ రాజు వ్యవహార శైలిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతూ ఒంటిమిట్ట మండలం మంటపంపల్లి పంచాయతీకి చెందిన టీడీపీ కార్యకర్త ఉన్నం కిరణ్ కుమార్ (కిరణ్ స్వామి) ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకు లేఖ రాశారు. రాజంపేట నియోజకవర్గంలో పార్టీ కోసం గత ఐదేళ్లుగా కష్టపడ్డ కార్యకర్తలకు ప్రాధాన్యత లేకుండా, ఇటీవల ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి పెద్దపీట వేస్తున్నారని ఆయన తన లేఖలో పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యక్తిగత ప్రయోజనాల కోసం పలువురు వైసీపీ నాయకులు టీడీపీలో చేరారని, వారికి ఇన్‌చార్జి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు. రాజంపేట నియోజకవర్గంలోని ఆరు మండలాల టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రికి వివరించేందుకు ఈ నెల 14న మంటపంపల్లిలోని తన నివాసంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అయితే సమావేశం ప్రారంభం కాకముందే తమ ఆహ్వానం లేకుండా కొందరు వ్యక్తులు సమావేశంలోకి ప్రవేశించి అంతరాయం కలిగించారని, దీంతో పోలీసులకు సమాచారం ఇవ్వాల్సి వచ్చిందని లేఖలో వివరించారు. పార్టీ కార్యకర్తల మనోభావాలను దెబ్బతీసే విధంగా జరుగుతున్న పరిణామాలపై పార్టీ అధిష్ఠానం ప్రత్యేక కమిటీని నియమించి విచారణ చేపట్టాలని కిరణ్ స్వామి కోరారు. చమర్తి జగన్మోహన్ రాజు వ్యవహారశైలిపై సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.



# మాధవరం-1 గ్రామంలో 'సర్' కార్యక్రమంపై అవగాహన కల్పించిన నాయకులు..

### - గణన ఫారాలను పూర్తి చేసి బీఎల్‌ఓలకు అందజేయాలని సూచన

ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీలోని బూత్‌ల పరిధిలో భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా పునర్విమర్శ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌ఓలు, బీఎల్‌ఏలతో కలిసి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ శ్రీలేఖ భర్త, జనసేన నాయకుడు దేరంగుల శ్రీకాంత్, రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం యువజన విభాగం కార్యదర్శి అవ్వారు రవిశంకర్ పాల్గొని ఓటర్లకు గణన ఫారాలను పంపిణీ చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ, ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా చేపట్టిన 'సర్' కార్యక్రమం లక్ష్యం ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించడమేనని తెలిపారు. చనిపోయిన వ్యక్తుల పేర్లు, ఒకే వ్యక్తికి రెండుచోట్ల నమోదైన ఓట్లు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వెళ్లిపోయిన వారి పేర్లు, అనర్హులైన ఓటర్ల వివరాలను తొలగించడం ద్వారా నిజమైన అర్హులైన ఓటర్ల జాబితాను సిద్ధం చేయడం జరుగుతుందని వివరించారు. ప్రతి ఓటరు తన వివరాలను సరిచూసుకుని ఎన్నికల సంఘం అందజేసిన గణన ఫారాన్ని పూర్తి చేసి బీఎల్‌ఓలకు అందజేయాలని సూచించారు. ఓటరు జాబితాలో పేరు సరిగా ఉండటం ప్రజాస్వామ్యంలో అత్యంత ముఖ్యమని, ఓటు హక్కును వినియోగించుకోవాలంటే ఈ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొనాలని కోరారు. సరైన వివరాలు నమోదు చేయడం ద్వారా భవిష్యత్ ఎన్నికల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఓటు హక్కును వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చేపూరి లక్ష్మీనరసయ్య, వెల్ఫేర్ అసిస్టెంట్ హరీష్, గ్రామస్థులు మస్తానయ్య, నరేంద్ర, సాయి, శ్రీను పాల్గొన్నారు. ఎన్నికల సంఘం చేపట్టిన కార్యక్రమానికి ప్రజలుపూర్తి స్థాయిలో సహకరించాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్రంలో పూర్తిగా దిగజారిన శాంతిభద్రతలు -ప్రశ్నిస్తే పోలీసులతో వేధింపులు, దాడులా?

- రాష్ట్రంలో నిత్యం అరాచక పాలన
- రాజ్యాంగేతర శక్తులుగా ఎమ్మెల్యేల తీరు
- పోలీసుల సాయంతో ప్రత్యర్థులపై దాడులు
- చింతమనేని ఉదంతమే నిదర్శనం
- రాష్ట్రంలో పోలీసు వ్యవస్థను గాలికొదిలేశారు
- కమిషన్ల కక్కుర్తిలో జోగుతున్న ప్రభుత్వ పెద్దలు
- ఎమ్మెల్యేలతో పోలీసుల కుమ్మక్కు
- సామాన్యులు ఇంకా ఎక్కడికి వెళ్లాలి?
- చింతమనేని దాడిపై చంద్రబాబు, పవన్ స్పందించరా ?
- సాయికృష్ణను ఎక్కడికి తీసుకెళ్లారో చెప్పని పోలీసులు
- సాయికృష్ణను దారుణంగా కొట్టి గోళ్లు పీకేశారు
- హైకోర్టు ప్రశ్నిస్తే రెండు వారాల టైం అడుగుతున్నారు
- ప్రశ్నిస్తుంటే సోషల్ మీడియాలో కట్టడికి ప్రయత్నం
- తప్పుల్ని ప్రశ్నిస్తే మీరు తట్టుకోలేరా ?
- వేధింపులతో తప్పుల్ని అంగీకరిస్తున్నట్లే
- హిట్లర్, ముస్సోలినీ గతి పట్టక తప్పదు
- గడికోట శ్రీకాంత్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి:

రాష్ట్రంలో కూటమి రెండేళ్ల పాలనలో శాంతి భద్రతలు పూర్తిగా దిగజారిపోయాయని, ఎమ్మెల్యే చింతమనేని అర్ధరాత్రి దాడులు, సాయికృష్ణ అనే వ్యక్తిపై పోలీసుల దాడులు, అదృశ్యం ఘటనలే ఇందుకు నిదర్శమని వైఎస్సార్సీపీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి మండిపడ్డారు. రాష్ట్రంలో పోలీసులతో కుమ్మక్కై ఎమ్మెల్యేలు అరాచకాలకు పాల్పడుతుంటే చంద్రబాబు, పవన్ నోరు మెదపడం లేదన్నారు. మరోవైపు ఈ అరాచకల్ని ప్రశ్నిస్తున్న వైఎస్సార్సీపీ సోషల్ మీడియా అకౌంట్లను మాత్రం బ్లాక్ చేస్తున్నారని ఆక్షేపించారు. హిట్లర్, ముస్సోలినీ వంటి నియంతలే కాల గర్భంలో కలిసిపోయారన్న విషయాన్ని కూటమి ప్రభుత్వ పెద్దలు గుర్తుపెట్టుకోవాలని గడికోట శ్రీకాంత్ రెడ్డి హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాలు, జిల్లాల్లో వైఎస్సార్సీపీ చేపట్టిన నిరసనలు సక్సెస్ అయ్యాయి. ప్రజలకు ఇచ్చిన మ్యానిఫెస్టోను, హామీల్ని వదిలేయడంతో పాటు కొనసాగుతున్న పథకాలను కూడా తొలగిస్తున్నారు. కఠినంగా ఉండాల్సిన శాంతి భద్రతల విషయంలోనూ దిగజారిపోయి అరాచక పాలన చేస్తున్నారు. వెన్నుపోటు పార్టీ శాసనసభ్యులంతా రాజ్యాంగ వ్యతిరేక శక్తులుగా మారిపోయి పోలీసు వ్యవస్థను చేతుల్లోకి తీసుకుంటున్నారు. విచ్చలవిడిగా దాడులు చేస్తూ అమాయకులపై విరుచుకుపడుతున్నారు. చట్టంపై ఏమాత్రం గౌరవం లేకుండా వ్యవహరిస్తున్నారు. గతంలో పోలీసుల్ని ఎవరైనా గౌరవించేవారు. కానీ ఇప్పుడు కానిస్టేబుల్, హోంగార్డ్ నుంచి ఎస్పీల్ని సైతం ఎమ్మెల్యేలు ఏకవచనంతో పిలుస్తూ హుకుం జారీ చేస్తున్నారు. చట్టాన్ని గౌరవించాల్సిన వారు కాస్తా తొత్తులుగా మారిపోయి వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టించారు. ఈ విధంగా రాష్ట్రంలో శాంతి భద్రతలు దిగజారడానికి కారకులు ఈ ఎమ్మెల్యేలు, వారి మాటలు వింటున్న పోలీసులు. దొంగ కేసులు బనాయించడం, ప్రశ్నించిన వాళ్లను వేధించడం చేస్తున్నారు. మీరు ఏమైనా చేసుకోండి, మాకు నెలనెలా కమిషన్లు ఇస్తే చాలు అన్నట్లుగా ప్రభుత్వ పెద్దలు పోలీసుల్ని వదిలేస్తున్నారు. కమిషన్లకు కక్కుర్తి పడి వ్యవస్థను సర్వనాశనం చేశారు. ఇసుక, మట్టి, కల్తీ మద్యం, భూములు.. ఇలా ప్రతీ విషయంలోనూ జోక్యం చేసుకుంటూ ప్రజల హక్కుల్ని హరిస్తున్నారు. రెవెన్యూ అధికారులతో లాలూచి పడి భూముల రికార్డుల్ని ట్యాంపర్ చేస్తున్నారు. సామాన్యులకు కష్టం వస్తే గుర్తుకొచ్చేది పోలీసు అధికారి. కానీ వారే ఎమ్మెల్యేలతో కుమ్మక్కై వాళ్ల ఆదేశాలతో పనిచేస్తుంటే, ప్రజలు ఇంకా ఎక్కడికి వెళ్లాలి. ఇది ఎంత బాధాకరమైన విషయం? పోలీసులు ఇప్పటికైనా కళ్లు తెరవాలి. మీపై అధికారులు ఎమ్మెల్యేలతో కక్కుర్తి ఆదేశాలు ఇచ్చినా వాళ్లను ప్రశ్నించండి. మనం పట్టుకుంటున్న లాఠీ, వేసుకుంటున్న చొక్కాకు కానీ ఓ చరిత్ర, రాజ్యాంగంలో ఓ విలువ ఉందని గుర్తించండి. వీరు సక్రమంగా లేకపోతే శాంతి భద్రతలు ఎంతలా క్షీణిస్తాయో చూస్తున్నాం. ఓ సీనియర్ ఎమ్మెల్యే నిన్న తప్పతాగి, ఓ లాయర్ ఇంటికి వెళ్లి దాడి చేయడం సీసీ కెమెరాల ద్వారా బయటికి వచ్చింది. దీనిపై ఒక్క మాట కూడా మాట్లాడకుండా సీఎం చూసి వదిలేశారు. కనీసం మందలించకుండా కళ్లు మూసుకున్నారు. ఎమ్మెల్యేలు ఇలాంటి ఎన్నో వ్యవహారాలు చేస్తున్నారు. అందులో ఈ ఘటన మరీ దారుణం. ఎమ్మెల్యే చింతమనేని పోలీసుల సాయంతో లాయర్ ఇంటిపైకి వెళ్లి దాడి చేస్తే అది చంద్రబాబుకు కనిపించలేదా ? దీనిపై మాట్లాడరా ?, చేగువేరా అని, దేశభక్తుడని చెప్పుకునే ఉప ముఖ్యమంత్రి కూడా దీనిపై స్పందించరా ? ఆయనకు కేవలం జగన్మోహన్ రెడ్డి గారెపై మాత్రమే నోరు లేస్తుంది. మిగతా విషయాలపై మాత్రం మాట్లాడరు. ఎమ్మెల్యేలు వీధి రౌడీల్లా వ్యవహరిస్తుంటే, ఇవేవీ కనిపించనట్లుగా చంద్రబాబును వెనకేసుకొస్తుంటారు. రేవంత్ రెడ్డి మంచివాడు, కాంగ్రెస్ నన్ను ఆపుతుందా అని అడుగుతుంటారు. రేవంత్, కాంగ్రెస్ ఒక్కటి కాదా ? లాబీలకు, లాలూచీలకు అలవాటు పడితే ఇలాగే ఉంటుంది. మన రాష్ట్రంలో తనను ప్రశ్నించిన వారిపై ఎమ్మెల్యే అర్ధరాత్రి వెళ్లి దాడులు చేస్తుంటే పవన్ కు కనిపించదు. సాయికృష్ణ అనే వ్యక్తిని పోలీసులు తీసుకెళ్తే, ఎక్కడ ఉన్నాడో ఇప్పటికీ తెలియదు. హైకోర్టు ప్రశ్నిస్తే వెతకడానికి అని చెప్పి రెండు వారాలు వాయిదా తీసుకున్నారు. అతను ఎటువంటి వాడో తర్వాత, వ్యవస్థలో లోపాల్ని మేం ప్రశ్నిస్తున్నాం. ఆ వ్యక్తిని దారుణంగా కొట్టి, కాళ్లకు గోళ్లు పెరికిన పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. తప్పు చేసిన వారిని మా ముఖ్యమంత్రి మందలిస్తారని హోంమంత్రి చెప్తున్నారు. ఆయన మందలిస్తే పరిస్థితులు ఇలా ఉంటాయా ? ఎవరికీ భద్రత లేదు. స్టేషన్ కు వెళ్లి చెప్పుకునే పరిస్థితి లేకుండా పోతోంది. పోలీసు శాఖపై ఉన్న గౌరవంతో పని చేద్దామని అనుకుంటున్న అధికారులు అక్కడ ఇమడలేని పరిస్థితులు ఉన్నాయి. పోలీసు శాఖలో లూప్ లైన్ లో పెట్టే వారికి జీత భత్యాలు కూడా ఉండవు. స్వయానా హోంమంత్రి ఓ మహిళ అయి ఉండి శాంతి భద్రతలు నాశనం అవుతుంటే పట్టించుకోకుండా, పార్టీ కార్యక్రమాల్లో బిజీగా ఉంటూ తప్పుడు సంకేతాలు ఇస్తున్నారు. రాష్ట్రంలో ఎప్పుడూ లేని స్థాయిలో మహిళలపై, చిన్నారులపై అఘాయిత్యాలు జరుగుతున్నాయి. నియంత దేశాల్లో కూడా ఇలాంటి అరాచకాలు లేవు. అలాంటి అరాచకాలు ఇక్కడ కనిపిస్తున్నాయి. మన దేశంలో బీహార్ లో గతంలో ఇలాంటి పరిస్థితులు ఉండేవి. రోడ్ల మీద మనుషుల్ని నరకడం, వ్యవస్థలను చేతుల్లోకి తీసుకోవడం జరిగింది. అక్కడ ఇప్పుడు పరిస్థితులు మెరుగుపడినా ఇక్కడ మాత్రం మారడం లేదు. ప్రతిపక్షంగా మాకు ప్రశ్నించే హక్కు ఉంది. కానీ వ్యవస్థలను ప్రశ్నిస్తే ఎదురుదాడి చేస్తున్నారు. సోషల్ మీడియాలో రాష్టంలో అప్పులు, డీఎస్సీ అక్రమాలు, శాంతిభద్రతలు, అవినీతి, మాన భంగాలపై ప్రశ్నిస్తుంటే పోస్టులు డిలీట్ చేస్తున్నారు. మీరు చేస్తున్న తప్పుల్ని మేం ప్రశ్నించకూడదా ?, ఈ విషయాలు ప్రజలకు తెలియకుండా సోషల్ మీడియా ఖాతాల్ని బ్లాక్ చేయిస్తారా ? ఇవన్నీ అనాగరిక చర్యలు. పై స్థాయిలో మంచి ఉద్దేశంతో ఉన్న వ్యక్తులు ఉంటే, కింది స్థాయిలో ఉన్న వారు వారిని అనుసరిస్తారు. వైఎస్సార్సీపీ వాళ్లకు ఏమీ ఇవ్వొద్దంటూ చంద్రబాబు లాంటి వ్యక్తులు మాట్లాడుతుంటే, కింది స్థాయిలో ఉన్న వారు ఇక ఎలా పనిచేస్తారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. వైఎస్సార్సీపీకి ఓటేసిన వారికి ఏమీ చేయొద్దంటే, వారి నుంచి పన్నులు కూడా కట్టించుకోవద్దు. మరోవైపు జగన్మోహన్ రెడ్డి గారు కులం, మతం, ప్రాంతం చూడొద్దంటూ అధికారులకు పదే పదే చెప్పేవారు. పార్టీ నష్టపోతున్నా పట్టించుకోకుండా, బాధితులకు న్యాయం చేయాలని ఆయన ప్రయత్నించారు. కానీ ఇవాళ కలెక్టరేట్లలో గ్రీవెన్స్ కోసం వైఎస్సార్సీపీ వాళ్లను రానివ్వడం లేదు. ఇదేనా మీ గుడ్ గవర్నన్స్ ? ఇకనైనా విలువలతో రాజకీయాలు చేయండి, మేం చేసే తప్పుల్ని ఎవరూ ప్రశ్నించకూడదంటే ఎలా ? పెద్ద పెద్ద హిట్లర్లు, ముస్సోలినీ ఏమయ్యారో చూడలేదా? రౌడీయిజంతో రాజకీయాలు చేస్తామంటే కుదరదు. ప్రశ్నించే వారిని వేధిస్తున్నారంటే మీరు తప్పుచేస్తున్నట్లే లెక్క. ఈ వ్యవస్థలు ప్రజల కోసం ఉన్నాయన్న విషయం గుర్తుపెట్టుకోవాలని శ్రీకాంత్ రెడ్డి కూటమి ప్రభుత్వానికి హితవు పలికారు.

# ఫేస్ బుక్ పేజీని తొలగించడం అప్రజాస్వామికం

## -బావప్రకటన స్వేచ్ఛను హరించడమే కూటమి లక్ష్యం

### కూటమి ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చు కునేందుకే ఈ చర్య

### స్టేట్ వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా జాయింట్ సెక్రెటరీ కొంగనపల్లి విజయ్ కుమార్

ప్రజాభూమి,పులివెందుల

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం చేస్తున్న అక్రమాలు, అన్యాయాలు, అవకతవకలు, వైఫల్యాలను వైకాపా అధ్యక్షుడు,మాజీ ముఖ్య మంత్రి వై. యస్ జగన్మోహన్ రెడ్డి బట్టబయలు చేస్తుంటే వాటికి జవాబు చెప్పే ధైర్యం కూటమి ప్రభుత్వానికి లేక వై.యస్ జగన్ మోహన్ రెడ్డి అంటే భయం తోనే వైయస్సార్ సిపి అధికారిక ఫేస్ బుక్ పేజీని అందుబాటులో లేకుండా చేశారని ఇది బావ ప్రకట నా స్వేచ్ఛను హరించడమే నని రాష్ట్ర వైకాపా సోషల్ మీడియా జాయింట్ సెక్రెటరీ కొంగనపల్లె విజయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం,నేతల వైఫల్యాలను ఫేస్బుక్లో ఎప్పటికప్పుడు ఎండగట్టడం జరుగుతుందన్నారు. వైకాపా నాయకులు ఫేస్బుక్లో వేస్తున్న ప్రశ్నలకు జవాబులు చెప్పలేక వైయస్సార్ సిపి అధికారిక ఫేస్బుక్ ను కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ , ఉప ముఖ్యమంత్రిపవన్ కళ్యాణ్ నులు వ్యూహం పన్ని అందుబాటులో లేకుండా చేశారని, ఇది ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని ఆయన మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అనేక



స్కాం లను మాజీ ముఖ్యమంత్రివైయస్ జగన్ మోహన్ రెడ్డి తన ప్రెస్ మీట్ ద్వారా బహిర్గతం చేస్తుండడంతోఅవి జవాబు చెప్పలేని ప్రశ్నలు కావడంతో వాటిని పక్కదారి పట్టించేందుకు లేని మద్యం స్కాం ను సృష్టించి వైయస్సార్ సిపి ముఖ్య నేతలను, వైయస్ జగన్ ఆప్తులను జైళ్లకు పంపి, విచారణ పేరుతో వేధించి పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆయన అన్నారు. వైఎస్సార్ సీపీ అధికారిక ఫేస్బుక్ ను అందుబాటులో లేకుండా చేశారని ఇది వారి రాజకీయ ఉన్నత విలువల పతనానికి నాందిగా ఆయన అభివర్ణిం చారు. కూటమి ప్రభుత్వం తక్షణం అధికారిక ఫేస్బుక్ పేజీని పునరుద్ధరించకపోతే చరిత్రహీను లుగా కూటమి నాయకులు నిలిచిపోతారన్నారు.

# వీధి దీపాలు తయారు చేయించాలని మహిళల ఆవేదన

### - పారిశుధ్య పనులు చేపట్టాలని వినతి



ప్రజాభూమి, సిద్ధవటం: సిద్ధవటం మండలం కనుమలోపల్లి గ్రామంలో వీధి విద్యుత్ దీపాలు రెండు నెలలుగా వెలగకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. రాత్రివేళల్లో అటవీ ప్రాంతం నుంచి విషపురుగులు సంచరిస్తుండటంతో భయాందోళనకు గురవుతున్నామని తెలిపారు. పారిశుధ్య లోపం కారణంగా దోమల సమస్య తీవ్రంగా ఉందని, వీధి దీపాలు, పారిశుధ్య సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి సుధీర్ మాట్లాడుతూ, సమస్యను ప్రత్యేక అధికారి, తహసీల్దార్ విజయ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లామని, రెండు రోజుల్లో వీధి దీపాల మరమ్మతులు పూర్తి చేసి పారిశుధ్య చర్యలు చేపడతామని తెలిపారు.

# నూతన తహసీల్దార్ విజయ్‌కుమార్‌కు ఎక్సైజ్ అధికారుల మర్యాదపూర్వక భేటీ



ప్రజాభూమి, సిద్ధవటం: నూతనంగా సిద్ధవటం మండల తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన విజయ్‌కుమార్‌ను మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఎక్సైజ్ సీఐ రాజశేఖర్, ఎస్సై నారాయణ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు పుష్పగుచ్ఛం అందజేసి నూతన బాధ్యతల్లో విజయవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో రెవెన్యూ శాఖ కీలక పాత్ర పోషిస్తుందని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో అన్ని శాఖల అధికారులు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని అభిప్రాయపడ్డారు. తహసీల్దార్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ, ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ విధానాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎక్సైజ్ అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ భేటీ స్నేహపూర్వక వాతావరణంలో జరిగింది.

# సిద్ధవటంలో 20 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు



ప్రజాభూమి, సిద్ధవటం: మండల కేంద్రమైన సిద్ధవటం గ్రామ సచివాలయ పరిధిలోని జంగాలపల్లె, కమ్మపాలెం, వెలుగుపల్లి తదితర గ్రామాలకు చెందిన పట్టాదారు రైతుల కోసం 20 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులోకి వచ్చినట్లు వ్యవసాయ అధికారి (ఏవో) రమేష్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం సిద్ధవటం గ్రామ పరిధి రైతులకు యూరియా పంపిణీ చేపడుతున్నామని, మండలంలోని మిగిలిన గ్రామ సచివాలయాల పరిధిలో కూడా యూరియా నిల్వలు చేరిన వెంటనే రైతులకు అందజేస్తామని చెప్పారు. రైతులు అవసరానికి అనుగుణంగా యూరియాను వినియోగించి పంటల దిగుబడిని మెరుగుపరచుకోవాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువుల సరఫరా చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

# అంధులకు అన్నదాన కార్యక్రమం



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణము లోని శ్రీనివాస థియేటర్ సమీపంలో ఉన్న శ్రీ వీరనారాయణ స్వామి అంధుల ఆశ్రమం లో కీర్తిశేషులు కొంగనపల్లె నారాయణమ్మ ఐదవ వర్ధంతిని పుష్కరించుకొని అన్న ప్రసాద వితరణ కార్యక్రమం కొంగనపల్లి కుటుంబ సభ్యులు కొంగనపల్లె శ్రీనివాసులు, కృష్ణవేణి, కొంగనపల్లి రవి, అరుణ, కొంగనపల్లి కొండలరావు,రాజేశ్వరి,దేవి,కొంగనపల్లి మురళీ మోహన్, సుభద్ర మనవళ్లు,మనవరాళ్ల ఆధ్వర్యం లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ తల్లి కొంగనపల్లి నారా యణమ్మ వర్ధంతి సందర్భంగా ప్రతి సంవత్సరం ఏదో కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అందులో భాగంగా ఈరోజు అంధులకు అన్నదాన కార్యక్రమం చేయడం మాకు చాలా ఆనందాన్ని కలిగించింద న్నారు. అంతకుముందుగా అందులో ఆశ్రమంలో నారాయణమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకులు అనిమెల రామమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# యోగా సాధన తో సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాభూమి,పులివెందుల

ప్రతిరోజు యోగా సాధన చేయడం వలన సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని ఆర్డిఓ చిన్నయ్య, మున్సిప ల్ కమిషనర్ ముని కుమార్ లు అన్నారు. యోగాం ధ్ర 2026 కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక నగర వనం, గరండాల రివర్ ఫ్రంట్ లో మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ చిన్నయ్య, మున్సిపల్ కమిషనర్ ముని కుమార్ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు ఒక గంట యోగాతో మానసిక ప్రశాంతతో పాటు ఒత్తిడి, ఆందోళనలు దూరమవుతాయన్నారు. ఆరోగ్యం మెరుగు పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో యోగా గురువు వెంకట్రామ్ రెడ్డి మనిషి ప్రశాంతతకు, ఆరోగ్యానికి యోగా యొక్క అవసరం గురించి తెలియచేసి కార్యక్రమానికి హాజరైన వారితో యోగా ఆసనాలు వేయించారు.ఈ కార్యక్రమంలో పులివెందుల సీఐ శ్రీరామ్ ఇతరులు పాల్గొన్నారు.



# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

బుధవారం 17 జూన్ 2026


## టీటీడీకి 10 లక్షలు విరాళం..

ప్రజా భూమి ప్రతినిధి తిరుమల



ఒంగోలుకు చెందిన విజన్ ఆటోమొబైల్స్ సంస్థ అధినేత మంగళవారం టిటిడి శ్రీ వెంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టుకు రూ 10 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు..

## ఆశకు బలై రూ.14 లక్షలు పోగొట్టుకున్న రైతు -- "రూపాయికి రూ.3" అంటూ మోసం చేసిన ముఠా

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి



అత్యాశకు ఆసరాగా తీసుకుని ఓ వ్యక్తి వద్ద నుంచి రూ.14 లక్షలు దోచుకెళ్లిన ఘటన తిరుపతి జిల్లాలో సంచలనం సృష్టించింది. "రూపాయికి రూ.3 ఇస్తాం" అంటూ నమ్మబలికిన ఓ ముఠా, చివరకు బాధితుడిపై దాడి చేసి భారీ మొత్తంలో నగదును అపహరించినట్లు సమాచారం. పోలీసుల కథనం ప్రకారం, తడ మండలం వెల్లూరుపాడుకు చెందిన రవిచంద్రారెడ్డి అనే వ్యక్తిని గుర్తుతెలియని వ్యక్తులు సంప్రదించి, తక్కువ సమయంలో భారీ లాభాలు వస్తాయని ఆశ చూపారు. వారి మాటలు నమ్మిన రవిచంద్రారెడ్డి రూ.14 లక్షల నగదుతో మేర్లపాక ప్రాంతానికి చేరుకోగా, అక్కడ ముఠా సభ్యులు అతడిని కారులో ఎక్కించుకున్నారు. మార్గమధ్యంలో బాధితుడిపై దాడి చేసిన దుండగులు అతని వద్ద ఉన్న రూ.14 లక్షల నగదును లాక్కొని, అనంతరం ఆర్. మల్లవరం సమీపంలో కారులో నుంచి తోసివేసి పరారైనట్లు తెలుస్తోంది. గాయాలతో బయటపడిన బాధితుడు పోలీసులను ఆశ్రయించడంతో ఘటన వెలుగులోకి వచ్చింది. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. క్రైమ్ విభాగం ఏఎస్పీ ఆర్.ఎల్. శ్రీనివాసులు, రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు ముఠా సభ్యుల కోసం గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ ఘటన నేపథ్యంలో ప్రజలు అపరిచిత వ్యక్తుల మాయమాటలు, అధిక లాభాల ఆశలకు లోనుకాకుండా అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. "తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు" అంటూ వచ్చే ఆఫర్ల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని హెచ్చరిస్తున్నారు.

## గరుడ ఫ్లైఓవర్ నుండి దూకి యువకుడు ఆత్మహత్య

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి



అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని లీలామహల్ సర్కిల్ సమీపంలో ఘటన.మృతుడు వద్ద ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో గుర్తు తెలియని వ్యక్తిగా గుర్తింపు.యువకుడు జేబులో ఉన్న ఫోన్ బద్దలు కావడంతో ఫోన్ ఆధారంగా యువకుడిని గుర్తించే పనిలో పోలీసులు.మృతదేహాన్ని రుయా మార్చురీకి తరలింపు.ప్రమాద ఘటనపై విచారిస్తున్న అలిపిరి ఎస్సై శ్రీవాణి.

## శ్రీ తాతయ్యగుంట గంగమ్మ అమ్మవారికి ముత్యాల పూసల ప్రత్యేక అలంకరణ - హుండీ లెక్కింపు కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి



తిరుపతి నగరంలో వెలసియున్న శ్రీ తాతయ్యగుంట గంగమ్మ దేవస్థానంలో 2026 గంగజాతర అనంతరం వచ్చే వారాల ఉత్సవాలలో భాగంగా ఐదవ వారమైన మంగళవారం అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ముందుగా అమ్మవారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించిన అనంతరం, ఈనాటి అలంకరణ దాతలైన కవిత,శివ కుమార్ మరియు లీలాచంద్ర సహకారంతో అమ్మవారిని ముత్యాల పూసలతో అత్యంత వైభవంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులు అమ్మవారి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకుని ప్రత్యేక ఆశీర్వాదాలు పొందారు.ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు, అధికారులు, అర్చకులు మరియు భక్తులు పాల్గొన్నారు.అలాగే, శ్రీ తాతయ్యగుంట గంగమ్మ దేవస్థానంలో ఉదయం 8.30 గంటలకు హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్ గారు మరియు కార్యనిర్వహణాధికారి ఎ. జయకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.హుండీ లెక్కింపు కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొని పారదర్శకంగా ప్రక్రియను నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు.

## శ్రీకాళహస్తి కోర్టుకు న్యాయమూర్తులు నియమించండి

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి పట్టణంలో ఉన్న వివిధ కోర్టులకు న్యాయమూర్తులు నియమించాల్సిందిగా శ్రీకాళహస్తి బార్ అసోసియేషన్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. మంగళవారం ఉదయం అధ్యక్షులు ఆరంభాకం ముని ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఎం. తులసీరామ్, ఉపాధ్యక్షులు కాకి చిన్న అంకయ్య ఆధ్వర్యంలో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్, సీనియర్ సివిల్ జడ్జి, 12వ అదనపు సెషన్స్ జిల్లా జడ్జ్ కోర్టులకు న్యాయమూర్తుల నియామకం జరగకపోవడంతో కక్షిదారులు తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఫోర్ట్ పోలియో జడ్జిని, జిల్లా ప్రధాన జడ్జిని కలిసి వినతి పత్రాలు అందజేసి తగు చర్యలు తీసుకోవాలని కోరినప్పటికీ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు కోర్టులకు జడ్జి లు లేకపోవడంతో కక్షిదారులతోపాటు జూనియర్ న్యాయవాదులు పలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేద వ్యక్తం చేశారు. న్యాయవాదుల ఐక్యతగా కలిసి సమస్యను రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తి దృష్టికి తీసుకుపోవాలని నిర్ణయించారు. సమస్యను వీలైనంత త్వరగా పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. సీనియర్ న్యాయవాదులు ఉదయనాథ్, చెంబేటి ప్రభాకర్ రెడ్డి, పొన్నేపల్లి వెంకటాచలపతి, దశరథ రామిరెడ్డి, భక్తవత్సలా నాయుడు, కన్నలి ప్రభాకర్ రెడ్డి, వీర రాఘవరెడ్డి, వెంకటస్వామి, కే.కుమార్, మల్లికార్జునయ్య, వడకలూరు మస్తానయ్య పలు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళా న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు



## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్)-2026లో ఓటర్ల జాబితా సవరణను వేగవంతంగా, నాణ్యతతో పూర్తి చేయాలి

### నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవు-జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి,



స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (రా×=)-2026 కార్యక్రమంలో భాగంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను వేగవంతంగా, నాణ్యతతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులతో కలిసి మునిసిపల్ కమిషనర్లు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, ఎన్నికల విభాగ అధికారులతో వర్చువల్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోపు ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయడం సంబంధిత అధికారుల బాధ్యత అని స్పష్టం చేశారు. జిల్లాలోని కొన్ని బూత్‌లలో మ్యాపింగ్ పురోగతి ఆశించిన స్థాయిలో లేకపోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, వెనుకబడిన అధికారులు వెంటనే పనితీరు మెరుగుపరచుకోవాలని ఆదేశించారు. ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని, ఓటర్ల జాబితాలో పొరపాట్లు, డూప్లికేట్ నమోదులు లేదా అర్హత లేని పేర్లు లేకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. మ్యాపింగ్, ఇంటింటి సర్వే, డేటా నవీకరణ తదితర కార్యక్రమాలను నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని పేర్కొన్నారు. రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని తప్పనిసరిగా పూర్తి చేయాలని, నిర్లక్ష్యం వహించే అధికారులు, సిబ్బందిపై శాఖాపరమైన మరియు క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే సమీక్షా సమావేశాలకు గైర్హాజరయ్యే అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పారదర్శకత, కచ్చితత్వం, నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో తిరుపతి, సూళ్లూరుపేట రెవెన్యూ డివిజనల్ అధికారులు రామ్మోహన్, దేవేంద్రరెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు భరత్ నాయక్, రోజ్‌మాండ్, ఎన్నికల విభాగ అధికారులు, సూపర్‌వైజర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నగర పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత.కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి





మన ఇంటితోపాటు నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి అన్నారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా మంగళవారం నగరంలోని ఉపాధ్యాయ నగర్, రాయల్ నగర్ తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను కమిషనర్ పరిశీలించారు. ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా నగరంలోని అన్ని వార్డుల్లో పారిశుద్య పనులు చేపడుతున్నామని తెలిపారు. ఉపాధ్యాయ నగర్ సమీపంలోనికి ఇటీవల చిరుత పులి వచ్చిందని తెలిపారని అన్నారు. ఆహార వ్యర్థాలు రోడ్లపక్కన పడేయడం వలన కుక్కలు, వన్యప్రాణులు వస్తున్నాయని తెలిపారు. వీటి కొరకు చిరుతలు వస్తున్నాయని తెలిపారు. కావున వ్యర్థాలను రోడ్లపక్కన, కాలువల్లో వేయవద్దని తెలిపారు. రాయల్ నగర్లో ప్రజలు పలు సమస్యలను వివరించారని వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. రాయల్ నగర్ నందు పడిపోయేందుకు సిద్ధంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజనీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.మహేష్, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, స్వర్ణ వార్డు కార్యదర్శులు, పారిశుద్య సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

## మడిబాక ఎస్సీ కాలనీలో తాగునీటి కోసం తంటాలు - విఫలమైన బోరు, ఎమ్మెల్యేను ఆశ్రయించిన కాలనీవాసులు

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు



ఏర్పేడు మండలం మడిబాక పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలో తీవ్ర తాగునీటి సమస్య నెలకొని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత కొంతకాలంగా కాలనీలో నీటి ఎద్దడి కొనసాగుతుండటంతో స్థానికులు తాగునీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లి నీరు తెచ్చుకునే పరిస్థితి ఏర్పడింది.కాలనీవాసుల సమస్యలను గుర్తించిన స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి చొరవ తీసుకుని తాగునీటి సమస్య పరిష్కారానికి బోరు తవ్వించే చర్యలు చేపట్టారు. అయితే దురదృష్టవశాత్తు ఆ బోరులో నీరు పడకపోవడంతో ప్రయత్నం ఫలించలేదు. దీంతో తాగునీటి సమస్య అలాగే కొనసాగుతోంది.బోరు విఫలమవడంతో ఎస్సీ కాలనీలో తాగునీటి కష్టాలు మరింత తీవ్రమయ్యాయి. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు బిందెలతో దూర ప్రాంతాలకు వెళ్లి నీటిని తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొంది. కొందరు ట్యాంకర్లపై ఆధారపడుతూ రోజువారీ అవసరాలను తీర్చుకుంటున్నారు.

కాలనీవాసులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు:

- ఎమ్మెల్యే చొరవతో తవ్వించిన బోరు విఫలమవడం
- తాగునీటి కోసం ప్రత్యామ్నాయ వనరులు లేకపోవడం
- అపరిశుభ్రమైన నీటి వినియోగంతో ఆరోగ్య సమస్యల భయం నెలకొనడం
- మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనడం.

ఈ నేపథ్యంలో మడిబాక ఎస్సీ కాలనీవాసులు మరోసారి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి దృష్టికి తమ సమస్యను తీసుకెళ్లారు. కాలనీకి శాశ్వత తాగునీటి పరిష్కారం చూపడంతో పాటు తక్షణమే ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా లేదా ప్రత్యామ్నాయ బోరు ఏర్పాటు వంటి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల ప్రాథమిక అవసరమైన తాగునీటిని అందుబాటులోకి తీసుకురావాలని, అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## మాతా శిశు మరణాలు జరగకుండా చూడాలి -ఆరోగ్య వైద్యఅధికారి బాలకృష్ణ నాయక్

ప్రజా భూమి ప్రతినిధులు రేణిగుంట.



మంగళవారం తేది. 16 -06-2026 న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి బాలకృష్ణ నాయక్ , ఆధ్వర్యంలో జిల్లా స్థాయిమాతృ , శిశు మరణాలపై,సమీక్ష సమావేశము నిర్వహించారు. సదరు మీటింగులో జిల్లావ్యాప్తంగా, మే నెలలో జరిగిన ఒక మాతృ మరణము,ఏడు శిశు మరణములపై సమీక్ష,నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి , మాతాశిశు మరణలు జరిగిన ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారులనుండి మరియు చికిత్స అందించిన ఆసుపత్రుల డాక్టర్ల నుండి కారణాలు అడిగి తెలుసుకున్నారు.. . తదుపరి డి ,(ఎం హెచ్ ఓ ) ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు, అంగన్వాడీ కార్యకర్తలు వారికి అందించిన సేవలను గురించి సమీక్షించారు. (డి,ఎం,హెచ్వో ) మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది గర్భవతులు, బాలింతలు,చిన్నపిల్లలను క్రమం తప్పకుండా సందర్శించి వారికి అన్ని రకాల ఆరోగ్య సేవలు, సూచనలు, సలహాలు సకాలంలో అందించి మాతా శిశు మరణాలు జరగకుండా చూడాలని ఆదేశించారు. (డి ,ఐ ,ఓ) డాక్టర్ శాంతకుమారి, డీ సి హెచ్ ఎస్ డాక్టర్ ఆనందమూర్తి,గవర్నమెంట్ మెటర్నిటీ హాస్పిటల్, రుయా హాస్పిటల్ మరియు ప్రైవేట్ ఆసుపత్రుల పీడియేట్రీషియన్లు, గైనకాలజిస్ట్ డాక్టర్లు, కమిటీ సభ్యులు,డి పి హెచ్ ఎన్ ఓ మంజుల, పెళ్లకూరు, దామినేడు, ముక్కవారిపల్లి, ఓబుల వారిపల్లి, ఎంపేడు, చిన్నపాండూరు, కుప్పంబదూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, సూపర్వైజర్లు,మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు,ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు,తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## " ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమంపై అవగాహన "

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి



చంద్రగిరిమండలం, అనంత గుర్రప్ప రెడ్డి గ్రామం లో పశువుల ఎరువు, కంపోస్టు, నీమాస్త్ర, ఘనజీవామృతం, బీజామృతం వినియోగించడం ద్వారా అధికదిగుబడులు సాధించవచ్చని తిరుపతి ఎస్వీ వ్యవసాయ కళాశాల, ప్రొఫెసర్ డాక్టర్ టి. లక్ష్మి, డాక్టర్ ఎ.ప్రశాంతి మరియు డాక్టర్ పి. నాగిరెడ్డి అన్నారు. వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో మంగళవారం ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భూసార పరిరక్షణ, సుస్థిర వ్యవసాయ పద్ధతులతో అధిక దిగుబడి సాధించడంపై వివరించారు. రైతులు రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించుకోవాలి అన్నారు. పశువులకు పోషక ఆహారంతో కూడిన పచ్చిమేత, ఖనిజ లవణ మిశ్రమం వినియోగించడం వలన పాల దిగుబడి పెరుగుతుందన్నారు. తిరుపతి ఎస్వీ కళాశాల నాలుగవ సంవత్సరం ఈ ఎల్ పి సాయిల్ సైన్స్ మరియు హార్టికల్చర్ విద్యార్థులు నేల నమూనా సేకరించడంపై ప్రదర్శన, వివిధ అంశాలయినటువంటి నీమాస్త్ర, జీవామృతం, పంచగవ్య, కంపోస్టు, జీవన ఎరువులు, పచ్చిరొట్టె ఎరువులు, సమగ్ర పోషకయాజమాన్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బి. శంకర్ ఎఫ్ఎమ్టి ఇన్‌చార్జ్, డి. హేమలత ఐ సి ఆర్ పి, కె. అనురాధ బిఆర్సి సెంటర్, ఎన్. రమ్య వి ఏ ఏ బీజామృతం తయారీ విధానం మరియు వాడకం గురించి రైతులకు ప్రదర్శించారు.

## తుడా చైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఖగారియా ఎంపీ రాజేష్ వర్మ



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

తుడా చైర్మన్, టీటీడీ ఎక్స్-ఆఫీషియో సభ్యుడు, టీడీపీ తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డిని బీహార్ రాష్ట్రంలోని ఖగారియా లోక్‌సభ సభ్యులు రాజేష్ వర్మ మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుపతిలోని డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి నివాసంలో జరిగిన ఈ సమావేశంలో ఇరువురు నాయకులు ఆత్మీయంగా పలకరించుకొని పలు అంశాలపై చర్చించుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఎంపీ రాజేష్ వర్మ కి శాలువాతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ స్నేహపూర్వక వాతావరణంలో సమావేశమయ్యారు.దేశ అభివృద్ధి, ప్రజాసంక్షేమం, వివిధ ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సేవలకు సంబంధించిన అంశాలపై ఇరువురు నాయకులు అభిప్రాయాలను పంచుకున్నట్లు తెలిసింది.

## కొండాగుంటలో అంగన్వాడి "బడిబాట"కార్యక్రమం..



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

గూడూరు మండల పరిధిలోని కొండాగుంట గ్రామము నందు అంగన్వాడి "బడిబాట" కార్యక్రమం నిర్వహించడమైనది. పిల్లలు ప్రైవేట్ స్కూలు నందు కాకుండా అంగన్వాడి కేంద్రంలో పిల్లలు బంగారు భవిష్యత్తుకు బలమైన పునాది అనే వినాధాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ.సి.డి.పి.ఓ శారదాంబ, సెక్టార్ సూపర్వైజర్ ఎన్. స్వరూపారాణి, అంగన్వాడీ కార్యకర్తలు ఈశ్వరమ్మ,జయమ్మ పాల్గొన్నారు.

## జ్యూస్ మామిడి కాయలకు కేజీకి 6నుంచి7రూపాయలకుఇవ్వాలి..!

### -- తక్కువ ధర ఇచ్చే ఫ్యాక్టరీ, ర్యాంపుల యాజమాన్యం పై చట్టపరమైన చర్యలు..



ప్రజాభూమి ప్రతినిధి,చంద్రగిరి:

చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండలం, దామలచెరువు పంచాయతీలోర్యాంపులను, మండీలను మరియు చంద్రగిరి మండలంలో ర్యాంపులను క్షేత్రస్థాయిలో జిల్లా ఉద్యాన అధికారి బి.దశరథి రామిరెడ్డితో కలిసి ఉద్యాన అధికారిని ఎస్.శైలజ మంగళవారం తనిఖీ చేశారు.జిల్లా కలెక్టర్ ఫ్యాక్టరీ యాజమాన్యం తోతాపురి జ్యూస్ కాయలకు కేజీకి 6నుంచి 7రూపాయలకు తగ్గకుండా ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు.కొంతమంది కలెక్టర్ ఇచ్చిన ఆదేశాల ప్రకారం ఇవ్వకుండా మార్కెట్లో అలజడిని సృష్టించి తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని,ఈ విధంగా తక్కువ ధర ఇచ్చే ఫ్యాక్టరీ మరియు ర్యాంపుల యాజమాన్యం పై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని జిల్లా ఉద్యాన అధికారి తెలిపారు.కార్యక్రమంలో పాకాల మండలం ఉద్యాన అధికారిని ఎస్.శైలజ, మామిడి రైతులు పాల్గొన్నారు.

## రేణిగుంట, కడప జాతీయ రహదారిపై అగ్ని ప్రమాదం, దగ్ధమైన లారీ.,

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

చెన్నై నుండి ముంబై కి స్క్రాప్ లోడుతో వెళ్తున్న లారీ తిరుపతి జిల్లా రేణిగుంట మండలం మామండూరు సమీపంలోకి రాగానే లారీ వెనుక నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగి అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అటుగా వస్తున్న వాహనదారులు గమనించి లారీ డ్రైవర్ కు సమాచారం ఇవ్వడంతో పెను ప్రమాదం తప్పింది. అప్రమత్తమైన లారీ డ్రైవర్ లారీని రోడ్డు పక్కన ఆపడంతో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు.ఈ అగ్ని ప్రమాదంలో డ్రైవర్ కు ఎటువంటి గాయాలు కాలేదు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజన్ సాయంతో మంటలను అదుపుచేశారు.అగ్ని ప్రమాదానికి గల కారణాలపై కేసునమోదుచేసి, విచారణ చేపట్టినా రేణిగుంట పోలీసులు .



# రైల్వే ప్రాజెక్టులు, భూసేకరణ, జాతీయ రహదారులు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి- జిల్లా కలెక్టర్ డా,, ఎస్. వెంకటేశ్వర్

ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి,
రైల్వే ప్రాజెక్ట్ పనులు,శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-2, కొల్లాడం, ఇరుగుళం, పెద్దేటిపాకం, రాళ్లకుప్పం, స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయు డుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్పైపు లైన్ పనులు,ఏ డీబి రోడ్డులు, దుగ్గరాజపట్నం పనులు, కృష్ణపట్నం పోర్ట్, రైల్వే ప్రాజెక్ట్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి శ్రీ సిటీలోని ఎల్జి కంపెనీకి సంబంధించి పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులపై సమీక్షా పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక భద్దంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావుతో కలసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మిని సమావేశ మందిరంలో రైల్వే ప్రాజెక్ట్ పనులు,జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైప్ లైన్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి దుగ్గరాజపట్నం పనులు, శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-2,స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, అంశాలు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, ఏ డీబి రోడ్డుల పై నిర్మాణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో తిరుపతి, నెల్లూరు , చెన్నై



నేషనల్ హైవే పి డి లు, రైల్వే ప్రాజెక్టు అధికారి, సదరన్ రైల్వే అధికారి, తిరుపతి,నెల్లూరు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎల్. శివకుమార్, టి టి డి ఎస్టేట్ అధికారి, ఎస్ ఈ ఇరిగేషన్ ,ఆర్ అండ్ బి ఎస్ ఈ,రాజా నాయక్, పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్ శాఖ అధికారి, ఏపీఐఐసీ అధికారులు, సంబంధిత మండలాల తహసీల్దార్లు, కాంట్రాక్టర్లు,తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... శ్రీ సిటీ ఫేజ్ -2, ఏ పి ఐ ఐ సి లోని ఎల్ జి ఫేజ్ -1,2, 3 కొల్లాడం, ఇరుగుళం,పెద్దేటిపాకం,రాళ్లకుప్పం, శ్రీ సిటీ ఫేజ్ -1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, , ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ భూసేకరణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ కోర్టు కేసులను కూడా త్వరగా పరిస్కారం అయ్యేలా చూడాలన్నారు. వెబ్ ల్యాండ్ పై వున్న సమస్యలను సత్వరమే పరిస్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, వి సి ఐ సి రోడ్డు, ఏ పి ఐ ఐ సి ప్రాజెక్ట్స్,వైజాగ్ చెన్నై కారిడార్ పైపు లైను పనులు, రైల్వే ప్రాజెక్ట్స్ పనులు పురోగతిలో ఉన్న పనులపై నడికుడి - శ్రీకాళహస్తి, ఏర్పేడు - పూడి, గుమ్మడి పూండి-గూడూరు, గూ డూరు-రేణిగుంట, తిరుపతి - కాట్పడి అర్కోణం - రేణిగుంట, సంబంధించిన రైల్వే ప్రాజెక్టు పనులను, దుగ్గరాజపట్నం, వేగవంతం చేయాలన్నారు. ఆరు లైన్లు రహదారులు నిర్మాణం, నాయుడుపేట-రేణిగుంట, , రేణిగుంట- కడప రేణిగుంట నుండి చెన్నై రహదారుల పనులు పూర్తి చేయాలని భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్యాకేజీ 2,3,4 జాతీయ రహదారి పనులు సాగరమాల కింద చేపట్టిన వాటిని పెండింగ్ లేకుండా రెవెన్యూ డివిజనల్ అధికారులు నేషనల్ హైవే అధికారులతో సమన్వయంతో చేసుకొని నాణ్యతతో పనులు పూర్తి కావాలని అన్నారు. ఎయిర్పోర్ట్, ఇస్రేర్, కరకంబాడి, ఎమ్ ఐ జి లే అవుట్ తిమ్మాజికండ్రిగ, పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలను ఆదేశించారు. అలాగే ఆర్ అండ్ బి , పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఇరిగేషన్ ఫారెస్ట్, జల వనరుల శాఖ అధికారులు అందరూ కలసి సమన్వయంతో పెండింగ్ పనులను నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలన్నారు. ఏపీఐఐసీ ప్యాకేజీ 5, ఎడిబి రోడ్లు పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. వడమాల పేట, ఏర్పేడు మండలాలలో పాదిరేడు అరణ్యం, పల్లం గ్రామాల నందు టీటీడీ ఉద్యోగస్తులకు కేటాయించిన ఇళ్ల స్థలాలపై కూడా త్వరిత గతిన చర్యలు తీసుకొని పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, తిరుపతి, సూళ్లూరుపేట ఆర్డీఓలు, రామ్మోహన్, దేవేంద్ర రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు భరత్ నాయక్, రోజ్ మాండ్, ల్యాండ్ అండ్ సర్వే రికార్డ్స్ అధికారి రాంప్రసాద్ సిటీ జనరల్ మేనేజర్ భగవాన్,సంబంధిత తహసీల్దార్లు, డెప్యూటీ తహసీల్దార్లు , సెక్షన్ అధికారులు భాస్కర్, చైతన్య, శివప్రసాద్, భూసేకరణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి మాఫియాపై చిత్తూరు పోలీసుల ఉక్కుపాదం

## - 151 కిలోల గంజాయి స్వాధీనం, 36 మంది అరెస్ట్

ప్రజా భూమి ప్రతినిధి చిత్తూరు
జిల్లాలో గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా, విక్రయాలను పూర్తిగా అరికట్టేందుకు చిత్తూరు జిల్లా పోలీసు శాఖ నిరంతరాయంగా ప్రత్యేక చర్యలు చేపడుతోందని జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపీఎస్ తెలిపారు. యువత భవిష్యత్తును కాపాడడమే లక్ష్యంగా మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రాధాన్యత ఇస్తూ జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక దాడులు, వాహన తనిఖీలు, నిఘా చర్యలు, అవగాహన కార్యక్రమాలు, డ్రగ్ టెస్టింగ్ కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 2026 జనవరి నుంచి ఇప్పటి వరకు చేపట్టిన ప్రత్యేక చర్యలలో భాగంగా సుమారు రూ.28 లక్షల విలువైన 151 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని, 18 కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. అలాగే రూ.8 లక్షల విలువ గల ఐదు వాహనాలను స్వాధీనం చేసుకుని, 36 మంది నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు హాస్టళ్లు, విద్యాసంస్థలు, ప్రజా ప్రదేశాలు మరియు అనుమానిత ప్రాంతాల్లో డ్రగ్ డిటెక్షన్ టెస్టింగ్



కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇప్పటివరకు 260 మందికి డ్రగ్ పరీక్షలు నిర్వహించగా, 18 మంది పాజిటివ్‌గా గుర్తించబడ్డారని తెలిపారు. వారిపై చట్టపరమైన చర్యలతో పాటు కౌన్సెలింగ్, పునరావాస కార్యక్రమాలు కూడా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, మాదక ద్రవ్యాలు వ్యక్తిగత సమస్య మాత్రమే కాకుండా కుటుంబాలు, సమాజం, దేశ భవిష్యత్తును ప్రభావితం చేసే సామాజిక రుగ్మత అని అన్నారు. ముఖ్యంగా యువతను లక్ష్యంగా చేసుకుని గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలను వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. “గంజాయి విక్రయించి డబ్బు సంపాదిస్తున్నామని కొందరు భావిస్తుండవచ్చు. కానీ వారు సంపాదిస్తున్నది డబ్బు కాదు, యువత జీవితాలపై శాపం. ప్రతి గంజాయి ప్యాకెట్ వెనుక ఒక కుటుంబం కన్నీరు, ఒక విద్యార్థి భవిష్యత్తు, ఒక యువకుడి జీవితం దాగి ఉంటుంది” అని ఎస్పీ స్పష్టం చేశారు. జిల్లాలో గంజాయి సరఫరా గొలుసును పూర్తిగా ఛేదించేందుకు సాంకేతిక నిఘా, ఇంటెలిజెన్స్ సేకరణ, అంతర్రాష్ట్ర సమన్వయంతో ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. గంజాయి విక్రేతలను పట్టుకోవడమే కాకుండా, ఈ దుష్ట వ్యవస్థకు మూలమైన నెట్‌వర్క్‌లను గుర్తించి గంజాయి మాఫియాను వేర్లతో సహా పెకలించి వేయడమే జిల్లా పోలీసు శాఖ లక్ష్యమని పేర్కొన్నారు. పాఠశాలలు, కళాశాలలు, యువత ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై చైతన్యం కల్పిస్తున్నామని తెలిపారు. కొద్దిసేపటి ఆనందం కోసం మాదక ద్రవ్యాల బారిన పడితే జీవితాంతం నష్టపోయే పరిస్థితి వస్తుందని, యువత తమ లక్ష్యాలపై దృష్టి సారించాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనలో అనుమానాస్పద మార్పులు గమనిస్తే వెంటనే పోలీసులను సంప్రదించాలని కోరారు. డ్రగ్స్‌పై పోరాటం పోలీసుల ఒక్కరితో సాధ్యం కాదని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, ప్రతి పౌరుడు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే చిత్తూరు ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ మొబైల్ నంబర్ 9490617896, ఈగల్ టీం హెల్ప్‌లైన్ 1972, డయల్-112 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. జిల్లాను మాదక ద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు జిల్లా పోలీసు శాఖ సంపూర్ణ నిబద్ధతతో పనిచేస్తోందని ఎస్పీ తుషార్ డూడి తెలిపారు.

# ఎర్రచందనం స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష - రూ.6లక్షల జరిమానా..!

## - తీర్పు వెల్లడించిన ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి..

ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి :
ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 6లక్షలు జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి మంగళవారం తీర్పు నిచ్చారు. ఆంధ్రప్రదేశ్ శేషాచలం రిజర్వు అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టే లక్ష్యంతో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక దళం కఠిన చర్యలు అమలు చేస్తోంది. ఆర్ఎస్ఎఎస్టీఎఫ్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు రూపొందించిన ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎఎస్పీ జె. కులశేఖర్



పర్యవేక్షణలో గతంలో నమోదయ్యి, కోర్టులో విచారణ దశలో ఉన్న కేసుల గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అలుగూరి అమర నారాయణ ద్వారా పగడ్బందీగా సాక్ష్యాధారాలను నిరూపించి ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా క్రైమ్ నెంబరు 74/2018 కేసులో ఈ ముద్దాయి పెరుమాళ్లపల్లి బీటు, టీఎన్ పాళెం సెక్షన్, తిరుపతి రేంజ్ పరిధిలో అరెస్టయ్యాడు. ఈ వ్యక్తి తమిళనాడు, వేలూరు జిల్లా అనైకట్టు తాలూకా, పెరియపట్టి గ్రామానికి చెందిన ముత్తు ఎలుమలై, కాగా ఇతని నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఈ స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష తో పాటు రూ. 6లక్షల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. తదుపరి కోర్టు ఆదేశాలు మేరకు అతనిని నెల్లూరు సెంట్రల్ జైలులో అప్పగించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ లోని శేషాచలం రిజర్వు ఫారెస్టులోని అతి విలువైన సహజ సంపద ఎర్రచందనం చెట్లను నరికి అక్రమ రవాణా చేయడం, అడవిలోకి అక్రమంగా ప్రవేశించే నేరస్తులకు ఇది హెచ్చరికగా పరిగణించబడుతుందని టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ తెలిపారు. ముద్దాయిలకు శిక్షలు పడేలా సహకరిస్తున్న కోర్టు సిబ్బందిని ఆయన అభినందించారు.

# ఇద్దరు గంజాయి స్మగ్లర్లు అరెస్టు- రెండు కేజీల గంజాయి,రెండు కత్తులు స్వాధీనం


ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.
గంజాయి వంటి మాదకద్రవ్యాల నిర్మూలనపై తిరుపతి జిల్లా సత్యవేడు పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు పోలీసులు గంజాయి స్మగ్లర్పై ఉక్కు పాదం మోపుతున్నారు. ఒకపక్క గంజాయి వినియోగానికి యువత బానిస కాకుండా ప్రతిరోజు ఎంపిక చేసుకున్న గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ మరోపక్క గంజాయి వినియోగం, విక్రయం,అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచి స్మగ్లర్ను భరతం పడుతున్నారు. ఇందులో భాగంగానే స్థానిక ఎస్సై సాయినాథ్ చౌదరి ఆధ్వర్యంలో పోలీస్ బృందం జూన్ 14వ తేదీన సిరణంబుదురు బస్ స్టాప్ వెనుక రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో అనుమానాస్పదంగా ఉన్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడంతో వారి వద్ద రెండు కేజీల గంజాయి బయటపడింది. ఈ




నేపథ్యంలో సత్యవేడు మండలం బాలకృష్ణాపురం హరిజనవాడకు చెందిన సూర్య(23), హరి(25) నిందితులను అరెస్ట చేయడంతో పాటు నిందితుడు సూర్య ఇంట్లో రెండు కత్తులను స్వాధీనం చేసుకుని సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ సాయినాథ్ చౌదరి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పుత్తూరు డిఎస్పి రవికుమార్ సూచనల మేరకు స్థానిక సీఐ మురళి నాయుడు పర్యవేక్షణలో గంజాయి స్మగ్లర్పై నిఘా పెట్టామన్నారు. ఈ క్రమంలో తమిళనాడు నుంచి అక్రమంగా గంజాయి తెప్పించుకొని చిన్న ప్యాకెట్లు చేసి వీరు విక్రయిస్తున్నట్టు చెప్పారు. బాలకృష్ణపురం హరిజనవాడకు చెందిన సూర్య,హరి కుటుంబం బతుకుతెరువు కోసం చెన్నై వెళ్లారన్నారు. అయితే అక్కడ నిందితుడు సూర్య హత్యలు,దొంగతనాలు,రాబరీ సంబంధించి తమిళనాడులో 28 కేసులు నమోదు కావడంతో జైలు కూడా వెళ్లి వచ్చారన్నారు. ఇదే తరహాలో మరో నిందితుడు హరి కూడా హత్య,దొంగతనం, రాబరికి సంబంధించి తమిళనాడులో 17 కేసులు నమోదయ్ జైలుకు వెళ్లారన్నారు. పైగా వీరిద్దరిని తమిళనాడులో నగర బహిష్కరణ కూడా చేశారన్నారు. తదనంతరం బాలకృష్ణాపురం గ్రామంలో నివసిస్తూ గంజాయి అక్రమ రవాణా, మొబైల్ దొంగతనాలు కూడా పాల్పడుతున్నట్టు విచారణలో తేలింది అన్నారు. ఇటీవల వీరిద్దరూ సిరణం బూదురు గ్రామస్తులు కొందరితో కలిసి శ్రీసిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో మొబైల్ ఫోన్ దొంగతనం కేసులో జైలుకు వెళ్లడం జరిగింది అన్నారు. గంజాయి అక్రమ రవాణా,విక్రయం సంబంధించి మరో నిందితుడు తరుణ్ పరార్లో ఉండగా ఇంకా కొంతమందిని గుర్తించాల్సి ఉందన్నారు. ఏది ఏమైనా గంజాయి వినియోగం విక్రయాలుపై పూర్తిస్థాయిలో నిఘా ఉంచామన్నారు. దీనిపై సమాచారం ఎవరిచ్చిన వారి పేరు ను బయట పెట్టకుండా గోప్యంగా ఉంచి విచారణ చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐ లావణ్య, పోలీసులు ఈశ్వరయ్య,ప్రతాప్ పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకు ఇంటి నివేశన స్థలాలు పంపిణీ చేయాలి

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు
,గాంధీనగర్ లోని అర్హులైన ఎస్సీ ఎస్టీ, బిసి కుటుంబాల వారికి ఇంటి నివేశ స్థలాలు పంపిణీ చేయాలని జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సభ్యులు ఏసుపాకు పెంచలయ్య డివిజన్ అట్రాసిటీ సభ్యులు రావూరు సురేంద్ర, శ్రీపాదం ఉదయ్ కుమార్ , అంకిరెడ్డి రమేష్రెడ్డి ఆధ్వర్యంలో 50 మంది గిరిజనులతో ఎమ్మార్వోని కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది. అనంతరం సభ్యులు మీడియాతో మాట్లాడుతూ గూడూరు అర్బన్ ఏరియా పరిధిలోని గాంధీ నగర్ లో ప్రభుత్వ ఖాళీ స్థలాలు ఆక్రమణలకు గురి అవుతున్నాయని,



ఆక్రమణలు తొలగించి గాంధీ నగర్ లోని అర్హులైన టువంటి ఎస్సీ , ఎస్టీ ,బీసీ కుటుంబాలకు ఇంటి నివాస స్థలాలు మంజూరు చేసి కాలనీ ఇల్లు నిర్మించి ఇవ్వాలని పలుమార్లు ప్రజాదర్బార్లో శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ కి అర్జీలు ఇవ్వడం జరిగింది. వారు వెంటనే స్పందించి తాసిల్దార్ కి సదర సమస్యను పరిశీలించి ఆక్రమణలు తొలగించి అర్హులైన వారికి పొజిషన్ పట్టాలు మంజూరు చేయాలని చెప్పడం జరిగింది. అయితే ఎమ్మార్వో గారు స్పందించి, గాంధీ నగర్ లో ఉన్న ఆక్రముల ను తొలగించడం జరిగింది. ఆక్రములు తొలగించారు గాని ఇంతవరకు అర్హులైన వారికి పొజిషన్ పట్టాలు, ఇవ్వడం గానీ ,స్థలాలు వారికి అప్పజెప్పడం కానీ జరగలేదు. ప్రశాంత్ నగర్ లో క్లియర్



చేసిన స్థలాలలో పై భాగంలో ఉన్న స్థలంలో 50 గిరిజన కుటుంబాల కు స్థలాలు ఇవ్వాలని చెప్పడం జరిగింది .కానీఇప్పటికీ దాదాపు రెండు సంవత్సరాలు కావొస్తుంది. కేవలం రెవిన్యూ వారి నిర్లక్ష్యం వల్ల గాంధీ నగర్ లో ఉండే స్థలాలు ఆక్రమణలకు గురి అవుతున్నాయి. కావున రెవెన్యూ వారు స్పందించి ఎమ్మెల్యే చెప్పినట్లుగా వారికి వెంటనే పొజిషన్ పట్టాలు మంజూరు చేయాలని లేని పక్షంలో జిల్లా స్థాయి అధికారులను కలుస్తామని నాయకులుతెలియజేయడం జరిగింది.

# హోంమంత్రి పై మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ వాఖ్యలు బాధాకరం..ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్
ఉపాధ్యాయ వృత్తిలో ఉంటు ఎంతో మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి, చంద్రబాబునాయుడు పిలుపుతో ప్రజలకు సేవ చేద్దాం అనే దృక్పథంతో రాజకీయాలలో అడుగుల వేసి తన స్వయంకృషితో ఉన్నత స్థాయికి చేరుకుని,ఎంతో మందికి ఆదర్శంగా నిలిచిన హోంమంత్రి వంగలపుడి అనిత పై వైసీపీ నాయకుడు మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను అని మంగళవారం



నాడు పాత్రికేయులకు విడుదల చేసిన ఓ ప్రకటనలో ఎమ్మెల్యే తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గానికి చెందిన మహిళగా ఎన్నో సవాళ్లను ఎదుర్కొని రాష్ట్ర హోం మంత్రి పదవిని అధిరోహించడం ఆమె పట్టుదలకు నిదర్శనం. రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో ఎక్కడ రాజీ పడకుండా ముందుకు పోతున్న హోంమంత్రి పై వ్యక్తిగత విమర్శలు, అనుచిత వ్యాఖ్యలతో ఆమె ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయాలని చేసే ప్రయత్నాలు ఫలించవు. ప్రజల మద్దతుతో ఆమె మరింత బలంగా ముందుకు సాగుతారు. మహిళలను అవమానించే వారిని సమాజమే తగిన విధంగా శిక్షిస్తుందని ఆయన ఆశభావం వ్యక్తం చేసారు. అలాగే గతంలో వైయస్సా జగన సతీమణి భారతి పై వ్యక్తిగతంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ సామాజిక మాధ్యమాలలో అనుచిత వాక్యలు చెయ్యడంతో యువ నాయకుడు నారా లోకేష్ స్పందించి ప్రభుత్వం ద్వారా కేసు నమోదు చేసి జైలు కు పంపడం జరిగింది.. అయితే నేడు గుడివాడ అమర్‌నాథ్ హోంమంత్రి పై చేసిన వాక్యాలకు వైకాపా అధినేత జగన్ మోహన్ రెడ్డి ఏం చర్యలు తీసుకుంటారో రాష్ట్ర ప్రజలకు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఉద్యానవన పంటలను ఆదుకోవాలి

## - డ్రిప్ ఇరిగేషన్ కు ప్రభుత్వం చేయూత ఇవ్వాలి

## - సీపీఐ నాయకులు డిమాండ్

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,
ఉద్యానవన పంటలను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి.శశి కుమార్ , సీపీఐ పట్టణ కన్వీనర్ సునీల్ లు పేర్కొన్నారు . గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ




సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల పక్షపాతి అనిచెప్పుకుంటున్న కూటమి ప్రభుత్వం ఉద్యాన వన రైతులను ఆదుకోవాలన్నారు.. ఇప్పటికే వర్షాలు సక్రమంగా లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మెట్ట ప్రాంతాల రైతులు డ్రిప్ ఇరిగేషన్ మీదే ఆధారపడి పంటలను పండిస్తున్నారన్నారు. ప్రభుత్వం పెండింగ్‌లో రెండు వేల కోట్ల రూపాయలను డ్రిప్ ఇరిగేషన్ పరికరాల కంపెనీ లకు బాకాయిలను మంజూరు చేస్తే వారు రైతులకు సకాలంలో పరికరాలను అందచేస్తారన్నారు ఇకనైనా ప్రభుత్వం డ్రిప్ ఇరిగేషన్ పై దృష్టి సారించాలని , అదేవిధంగా రైతులకు రాయితీ ద్వారా డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ. ఐ.టి. యు.సి జిల్లా అధ్యక్షులు కె.నారాయణ , జితేంద్ర, రాజేష్, వినయ్, వెంకటేశ్వర్లు , తదితరులు పాల్గొన్నారు.

# నెల్లిపూడి, వాకాడు గ్రామాల్లో సర్ వర్క్ వెరిఫికేషన్ తహసీల్దార్ సయ్యద్ ఇక్బాల్ ఆధ్వర్యంలో ఇంటింటి పరిశీలన

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు
వాకాడు మండలంలోని నెల్లిపూడి మరియు వాకాడు గ్రామాలలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్ -- స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్) కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న పనులను తహసీల్దార్ సయ్యద్ ఇక్బాల్ ఆధ్వర్యంలో మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాల సేకరణ, ఓటరు మ్యాపింగ్, నమోదు ప్రక్రియలు సక్రమంగా జరుగుతున్నాయా అనే అంశాలను పరిశీలించి



అధికారులకు పలు సూచనలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో జూన్ 15 నుంచి ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా బీఎల్‌వోలు ఇంటింటి సర్వే చేపడుతున్నట్లు ఎన్నికల యంత్రాంగం తెలిపింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో మాట్లాడిన తహసీల్దార్ సయ్యద్ ఇక్బాల్, ఓటర్ల వివరాలు సరైన విధంగా నమోదు కావడానికి ప్రజలు సహకరించాలని కోరారు. ఇంటింటి సర్వేలో అధికారులు అడిగే వివరాలను సక్రమంగా అందించి, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేరు నమోదుకు ముందుకు రావాలని సూచించారు. సర్ ప్రక్రియ ద్వారా ఓటరు జాబితాలోని లోపాలు సరిదిద్దడం, మారిన చిరునామాలు, డూప్లికేట్ పేర్లు, ఇతర మార్పులను గుర్తించి జాబితాను నవీకరించడం జరుగుతుందని ఎన్నికల అధికారులు పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది, బీఎల్‌వోలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ముతాలం పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ

ప్రజా భూమి ప్రతినిధి, వెదురు కుప్పం
వెదురుకుప్పం మండలం, ముతాలం గ్రామం లోని మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శ్రీ లక్ష్మి గ్రూప్స్ ప్రొప్రైటర్ ప్రసాద్ ఆధ్వర్యంలో విద్యా సామాగ్రి పంపిణీ చేశారు. మంగళవారం పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు విద్యా సామాగ్రి (పెన్నులు,



పెన్సిల్స్, నోటుబుక్స్, టేబుల్స్ బుక్, స్లెట్స్, రోల్, చాకలేట్స్, బిస్కెట్స్ )పంపిణి పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భారత పౌరులు, ఇలాంటి మారుమూల గ్రామంలో ఉన్నా పిల్లలందరూ బాగా చదివి సమాజంలో మంచి స్థాయికి ఎదగాలని, ఉన్నత సదువులు సదవాలని, గొప్పవారు కావాలని విద్యాతులనుద్దేసిన్సి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో



శ్రీ లక్ష్మీ గ్రూప్స్ సిబ్బంది పాల్గొని విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణి చేయడం లో సహకరించారు. పాఠశాల ఉపాధ్యాయులు గంగాధరం మరియు గ్రామస్తులు శ్రీ లక్ష్మీ గ్రూప్ అధినేత కే. ప్రసాద్ కి, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

# ప్రజాభూమి

## తిరుపతి,చిత్తూరు 10

బుధవారం 17 జూన్ 2026


## జూలై 1, 2 తేదీల్లోపు ఆక్వా రైతులను ఆదుకోవాలి

- ప్రభుత్వం స్పందించకుంటే వైయస్ జగన్ రంగంలోకి దిగుతారు
- మాజీ సీఎం వైయస్ జగన్‌తో క్యాంప్ కార్యాలయంలో ఆక్వా రైతుల సమావేశం
- మాజీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి:
జూలై 1, 2 తేదీల్లోపు ఆక్వా రైతుల సమస్యలను పరిష్కరించాలని లేదంటే వైయస్ జగన్ గారు నేరుగా పశ్చిమ గోదావరి జిల్లాకు విచ్చేసి రైతుల పక్షాన పోరాడతారని పశ్చిమ గోదావరి జిల్లా వైయస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు వెల్లడించారు. ఆలిండియా ఆక్వా ఫెడరేషన్‌తోపాటు జిల్లా, మండల స్థాయి ఆక్వా సంఘాల తరపున రైతులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ గారిని తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. వారి కష్టాలను విన్న వైయస్సార్సీపీ అధినేత వారి తరపున పోరాడతానని హామీ ఇవ్వడంతో తమకు ధైర్యం వచ్చిందని నాయకులు తెలిపారు. వచ్చే నెల 1, 2 తేదీల్లోపు సమస్యలు పరిష్కరించకుంటే తానే నేరుగా పశ్చిమ గోదావరి జిల్లాకు విచ్చేసి రైతుల పక్షాన పోరాటం చేస్తానని చెప్పిన విషయాన్ని మీడియాతో పంచుకున్నారు. సమావేశం అనంతరం ఆక్వా రైతులు అక్కడే మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ముదునూరి ప్రసాదరాజు మాట్లాడుతూ ఆక్వా, నాన్ ఆక్వా జోన్‌తో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికీ రూపాయిన్నరకే సబ్సిడీ విద్యుత్ ఇస్తామన్న ఎన్నికల హామీని చంద్రబాబు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. దీంతోపాటు ఫీడ్ కంపెనీలు, ఎక్స్‌పోర్టర్స్ ఆగడాలకు అడ్డుకట్ట వేసే విధంగా అప్సడా చట్టాన్ని గత వైయస్సార్సీపీ ప్రభుత్వంలో మాదిరిగా అమలు చేయాలని కోరారు. అంతేకాకుండా సబ్సిడీ విద్యుత్ ని ఎగ్గొట్టేందుకు జీవోలో పెట్టిన పవర్ ఫ్యాక్టర్ అనే కండిషన్ తీసేయాలని చెప్పారు. ఆక్వా రైతులపై ఫీడ్ భారం పడకుండా ఫీడ్ కంపెనీలకు ప్రభుత్వం సబ్సిడీలు అమలు చేయాలని సూచించారు. ప్రభుత్వం తక్షణం స్పందించకుంటే ఆక్వా రైతుల పక్షాన వైయస్సార్సీపీ పెద్ద ఎత్తున ఉద్యమిస్తుందని హెచ్చరించారు.



ఆయన ఇంకా ఏం మాట్లాడారంటే”
రెండేళ్ల చంద్రబాబు కూటమి పాలనలో ఆక్వా రంగం పూర్తిగా సంక్షోభంలో కూరుకపోయింది. 40 ఏళ్లలో ఎప్పుడూ చూడని సంక్షోభం ఆక్వా రైతులు చూస్తున్నారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా ఆక్వా రైతులు రోడ్డెక్కి నిరసనలు తెలిపారు. వ్యవసాయ అనుబంధ రంగాలన్నీ కలిపి రాష్ట్రానికి 60 శాతం ఆదాయం తెస్తే, ఒక్క ఆక్వా ద్వారానే రాష్ట్రానికి 40 శాతం ఆదాయం లభిస్తోంది. అలాంటి ఆక్వా రంగాన్ని కూటమి ప్రభుత్వం చిన్నచూపు చూస్తోంది. అప్సడా చట్టంతో సంబంధం లేకుండా ఫీడ్ యాజమాన్యాలు ధరలు పెంచేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఎక్స్‌పోర్టర్స్ అంతా సిండికేట్‌గా మారి రొయ్యకి రేట్లు లేకుండా చేశారు. రొయ్యల రైతులే కాకుండా నాన్ ఆక్వా జోన్ పరిధిలో ఉండటం వల్ల చేపల రైతులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇన్ని దుర్భర పరిస్థితులుంటే ప్రభుత్వం రైతుల పక్షాన కాకుండా సిండికేట్ పక్షాన నిలవడం సిగ్గుచేటు. ధరలు పెంచకుండా ఫీడ్ కంపెనీలకు ప్రభుత్వం చేయూతనిస్తే ఆక్వా రైతుకి ఇబ్బందులు లేకుండా చూడొచ్చు. కానీ ప్రభుత్వం ఆ విధంగా ఆలోచన చేయడం లేదు. ప్రభుత్వం ఫీడ్ యాజమాన్యాలు, ఎక్స్‌పోర్టర్స్ పక్షాన నిలబడింది. ఫీడ్ యాజమాన్యాలన్నీ సీఎం చంద్రబాబుకి బంధువులు, బినామీలు కావడంతో వారికి లాభం చేకూర్చేందుకు ఆక్వా రైతును నట్టేట ముంచేస్తున్నాడు. ఆక్వా రంగాన్ని కూడా వ్యవసాయ రంగంగా గుర్తించాలని చాలాకాలంగా కోరుతుంటే వైయస్సార్సీపీ హయాంలో వైయస్ జగన్ గారి చొరవతో ఒక ముందడుగు పడింది. ఆక్వా రంగానికి ప్రధానంగా ఖర్చయ్యే విద్యుత్‌ను యూనిట్ రూపాయిన్నరకే ఇచ్చారు. మార్కెట్‌లో హెచ్చుతగ్గులు ఉన్న నేపథ్యంలో అప్సడా (ఆక్వా కల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ) చట్టం తీసుకొచ్చి వైయస్ జగన్ గారు ఆక్వా రైతులకు అండగా నిలిచారు. గ్రామ స్థాయిలో ఆక్వా ల్యాబ్‌లు, ఆర్బీకే సెంటర్లతో ఆక్వా రైతులకు అండగా నిలిచారు. ఐదేళ్లలో రూ. 3800 కోట్లు సబ్సిడీ ఇవ్వడం జరిగింది. కానీ కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఈ రెండేళ్లలో ఆక్వా రంగం మళ్లీ కుదేలైంది. అంతర్జాతీయంగా నెలకొన్న మార్కెట్ ఒడిదుడుకులతోపాటు సబ్సిడీ కరెంట్ అందక, ఫీడ్ యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా ధరలు పెంచేయడంతో ఆక్వా రైతు నిండా మునిగిపోయాడు. ఆక్వా, నాన్ ఆక్వా జోన్‌లతో సంబంధం లేకుండా ప్రతి ఎకరాకు రూపాయిన్నరకే యూనిట్ విద్యుత్ ఇస్తానని ఎన్నికల్లో నమ్మబలికిన చంద్రబాబు.. రెండేళ్లుగా కొత్తగా ఒక్క కనెక్షన్ కూడా ఇవ్వకపోగా ఆక్వా రైతుల నడ్డి విరిచే నిర్ణయాలతో వెన్నుపోటు పొడిచాడు. వైయస్ జగన్ గారు తీసుకొచ్చిన అప్సడా చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారు. రూపాయిన్నరకే యూనిట్ విద్యుత్ ఇస్తున్నామని కూటమి ప్రభుత్వం చెబుతున్నప్పటికీ వారిచ్చిన జీవోలో పవర్ ఫ్యాక్టర్ కారణం చూపించి గతంలో సబ్సిడీ విద్యుత్ పొందిన రైతులు కూడా నష్టపోయే పరిస్థితులు తీసుకొచ్చారు. జీవోలో పేర్కొన్న కొన్ని అంశాలను ఉపసంహరించుకోవాలని కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకున్న పాపానపోవడం లేదు.
ఎన్ని ధర్నాలు చేసినా ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ గారికి కష్టం చెప్పుకోవాలని ఆక్వా రైతు సంఘాలు ఆయన్ను కలవడం జరిగింది. ఆలిండియా ఫెడరేషన్, స్టేట్, జిల్లా అనుబంధ సంఘాల నాయకులు వైయస్ జగన్ గారిని కలిసి తన గోడును విన్నవించడం జరిగింది. తమ పక్షాన నిలబడి పోరాటాలకు మద్దతు తెలపాలని ఆక్వా రైతులు కోరగా అండగా నిలబడతానని హామీ ఇచ్చారు. వచ్చే నెల 1,2 తేదీల్లో పశ్చిమ గోదావరి జిల్లాకు నేరుగా వస్తానని భరోసా ఇచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి పెంచిన ఫీడ్ ధరలు తగ్గించాలి. జీవోలో పేర్కొన్న పవర్ ఫ్యాక్టర్ అంశాన్ని ఎత్తివేయడంతోపాటు ఆక్వా, నాన్ ఆక్వా జోన్‌తో సంబంధం లేకుండా రైతులందరికీ రూపాయిన్నరకే సబ్సిడీ కరెంట్ ఇవ్వాలి. ప్రభుత్వం స్పందించి వచ్చే నెల 1, 2 తేదీల్లోపు ఆక్వా రైతులను ఆదుకోకపోతే వైయస్సార్సీపీ తరఫున తీవ్రంగా ఉద్యమిస్తామని మాజీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు హెచ్చరించారు.

## తిరుపతిలో శ్రీనివాస్ క్యారవాన్‌ను ప్రారంభించిన తుడా చైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి



తిరుపతిలోని తుడా కార్యాలయ ప్రాంగణంలో శ్రీనివాస్ క్యారవాన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తుడా ఛైర్మన్, టీటీడీ ఎక్స్-ఆఫీషియో సభ్యుడు, టీడీపీ తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులను అభినందించిన డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి, శ్రీనివాస్ క్యారవాన్ విజయవంతంగా ముందుకు సాగుతూ ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షించారు. అలాగే యువ పారిశ్రామికవేత్తలు వ్యాపార రంగంలో మరింత రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తుడా సెక్రటరీ శ్రీకాంత్ బాబు, శ్రీనివాస్ క్యారవాన్ ఎండీ శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రత పై అవగాహన సదస్సు కార్యక్రమం.

ప్రజా ప్రతినిధి రేణిగుంట.




ఆంధ్రప్రదేశ్ పోలీస్,శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న మహిళల భద్రతపై, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం స్థానిక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో రేణిగుంట డిఎస్పి శ్రీనివాసరావు ఆధ్వర్యం



లో నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ శ్రావణ్ కుమార్ పాల్గొని మహిళల భద్రతపై అవగాహన కల్పించారు. మహిళలపై జరుగుతున్న వేధింపులు, సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. మహిళల భద్రత పట్ల పోలీస్ శాఖ ఎప్పుడూ ముందుంటుందని, సిఐ జై జయచంద్ర ,అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మహిళలు, కుసుమ కుమారి పుమనేమ్మ, ఆశావర్కర్లు, వివిధ మహిళాసంఘాలు, రేణిగుంట హెల్త్ సూపర్వైజర్ కామరాజు,టిడిపి ఎస్సీసెల్ నెల్లూరు సుబ్రహ్మణ్యం, దేవళ్ళ రమణ, తదితరులు పాల్గొన్నారు.

## హోంమంత్రి పై మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ వాఖ్యలు బాధాకరం

### -గూడూరు ఎమ్మెల్యే పి సునీల్ కుమార్

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,



ఉపాధ్యాయ వృత్తిలో ఉంటు ఎంతో మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి, చంద్రబాబునాయుడు పిలుపుతో ప్రజలకు సేవ చేద్దాం అనే దృక్పథంతో రాజకీయాలలో అడుగుల వేసి తన స్వయంకృషితో ఉన్నత స్థాయికి చేరుకుని,ఎంతో మందికి ఆదర్శంగా నిలిచిన హోంమంత్రి వంగలపుడి అనిత పై వైసీపీ నాయకుడు మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను అని గూడూరు ఎమ్మెల్యే పి సునీల్ కుమార్ అన్నారు. మంగళవారం నాడు పాత్రికేయులకు విడుదల చేసిన ఓ ప్రకటనలో ఎమ్మెల్యే తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గానికి చెందిన మహిళగా ఎన్నో సవాళ్లను ఎదుర్కొని రాష్ట్ర హోం మంత్రి పదవిని అధిరోహించడం ఆమె పట్టుదలకు నిదర్శనం. రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో ఎక్కడ రాజీ పడకుండా ముందుకు పోతున్న హోంమంత్రి పై వ్యక్తిగత విమర్శలు, అనుచిత వ్యాఖ్యలతో ఆమె ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయాలని చేసే ప్రయత్నాలు ఫలించవు. ప్రజల మద్దతుతో ఆమె మరింత బలంగా ముందుకు సాగుతారు. మహిళలను అవమానించే వారిని సమాజమే తగిన విధంగా శిక్షిస్తుందని ఆయన ఆశభావం వ్యక్తం చేసారు. అలాగే గతంలో వైయస్సా జగన సతీమణి భారతి పై వ్యక్తిగతంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ సామాజిక మాధ్యమాలలో అనుచిత వాక్యలు చెయ్యడంతో యువ నాయకుడు నారా లోకేష్ స్పందించి ప్రభుత్వం ద్వారా కేసు నమోదు చేసి జైలు కు పంపడం జరిగింది.. అయితే నేడు గుడివాడ అమర్‌నాథ్ హోంమంత్రి పై చేసిన వాక్యాలకు వైకాపా అధినేత జగన్ మోహన్ రెడ్డి ఏం చర్యలు తీసుకుంటారో రాష్ట్ర ప్రజలకు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఏపీఎయిమ్స్‌తో సమగ్ర వ్యవసాయ సాంకేతికత

- అన్నదాతలు యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి
- ఎరువుల సరఫరాలో పారదర్శకతకు పెద్దపీట
- క్షేత్రస్థాయిలో నిరంతర తనిఖీలు నిర్వహణ
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
ఏపీ వ్యవసాయ సమాచార నిర్వహణ వ్యవస్థ (ఏపీఎయిమ్స్) యాప్‌తో బహుళ ప్రయోజనాలు ఉన్నాయని.. సమగ్ర వ్యవసాయ సాంకేతికత అండతో అన్నదాతలు సాధికారత దిశగా ముందడుగు వేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం నందిగామలో మన గ్రోమోర్ ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేశారు. యాప్ ద్వారా ఎరువుల అమ్మకం ప్రక్రియను పరిశీలించారు.



ఈ యాప్‌పై రైతుల అభిప్రాయాలను తీసుకున్నారు. ఈ విధానం బాగుందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఏ డోసుకు ఆ డోసు బాగానే అందుతోందని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పటిష్ట ప్రణాళికతో డేటా విశ్లేషణతో ఎరువులకు ఇండెంట్ ఇవ్వడం జరిగిందని.. సీజన్‌లో ఏ సమయంలోనూ ఎరువులకు ఇబ్బందిలేకుండా చూస్తున్నట్లు తెలిపారు. ఎరువులు పక్కదారి అనే మాట లేకుండా అత్యంత పారదర్శక విధానాన్ని అమలుచేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం వారికి తోడ్పాటు అందించాలనే ఉద్దేశంతో ఏపీ అగ్రికల్చర్ ఇన్ఫర్మేషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ యాప్ ద్వారా సమగ్ర వ్యవసాయ సాంకేతిక సమాచారం వారి మొబైల్ ఫోన్‌లోనే అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ యాప్‌ను ప్రతిఒక్కరూ డౌన్‌లోడ్ చేసుకోవాలని.. యాప్ ద్వారా రైతులు వ్యవసాయానికి సంబంధించిన అనేక సేవలను సులభంగా తమ మొబైల్ ఫోన్‌లోనే పొందవచ్చన్నారు. భూ వివరాలు, పంట నమోదు, ఈ-క్రాప్ సమాచారం, పంట బీమా, సబ్సిడీలు, అన్నదాత సుఖీభవ వంటి ప్రభుత్వ పథకాల వివరాలను తెలుసుకోవచ్చని.. అదేవిధంగా వాతావరణ సూచనలు, మార్కెట్ ధరలు, పంటలపై నిపుణుల సలహాలు, వ్యవసాయ శాఖ తాజా సమాచారం కూడా అందుబాటులో ఉంటుందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. కలెక్టర్ వెంట మండల వ్యవసాయ అధికారి జి.నాగేశ్వరరావు, తహశీల్దార్ సురేష్‌బాబు, స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ ఉద్యానాభివృద్ధికి పరిశోధన విస్తరణ ప్రాధాన్యాల ఖరారు

### డా. వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ప్రాంతీయ పరిశోధన, విస్తరణ సలహా మండలి సమావేశం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి
డా. వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ప్రాంతీయ పరిశోధన మరియు విస్తరణ సలహా మండలి సమావేశం మంగళవారం తిరుపతిలోని ప్రాంతీయ ఉద్యాన పరిశోధన స్థానం కేంద్రంగా హైబ్రిడ్ విధానంలో (ఆన్‌లైన్, ఆఫ్‌లైన్) ఘనంగా నిర్వహించబడింది. విశ్వవిద్యాలయ ఉపకులపతి డా. కె. ధనుంజయరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాన్ని పరిశోధన మరియు విస్తరణ సంచాలకులు డా. సి.హెచ్. రూత్ పర్యవేక్షించగా, రాయలసీమ జోన్ సహా పరిశోధన సంచాలకులు డా. బి. గోవిందరాజులు సమన్వయం చేశారు.రాయలసీమ ప్రాంతంలోని తొమ్మిది జిల్లాల ఉద్యాన రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి అవసరమైన పరిశోధన, విస్తరణ కార్యక్రమాలకు ప్రాధాన్యతలను నిర్ణయించడం





సమావేశం ప్రధాన లక్ష్యంగా జరిగింది. ఈ సమావేశంలో విశ్వవిద్యాలయ అధికారులు, ప్రధాన శాస్త్రవేత్తలు, సీనియర్ శాస్త్రవేత్తలు, రాయలసీమ జోన్ పరిధిలోని ఏడు పరిశోధన కేంద్రాలు, రెండు కృషి విజ్ఞాన కేంద్రాల శాస్త్రవేత్తలు, జిల్లా ఉద్యానశాఖ అధికారులు, ప్రగతిశీల రైతులు మరియు ఇతర భాగస్వామ్య సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఉద్యాన పంటల ఉత్పాదకత పెంపు, సమగ్ర పురుగు మరియు వ్యాధి యాజమాన్యం, నీటి వినియోగ సామర్థ్య మెరుగుదల, వాతావరణ మార్పులకు అనుగుణమైన సాగు విధానాలు, పంటల అనంతర నిర్వహణ, విలువ వృద్ధి, మార్కెటింగ్ అవకాశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను శాస్త్రవేత్తలు, అధికారులు సమీక్షించి, వాటి పరిష్కారానికి అవసరమైన పరిశోధన మరియు విస్తరణ కార్యక్రమాలకు సంబంధించి కీలక సిఫార్సులు రూపొందించారు. ఈ సందర్భంగా ఉపకులపతి డా. కె. ధనుంజయరావు మాట్లాడుతూ, పరిశోధన -- విస్తరణ -- రైతు మధ్య బలమైన అనుసంధానం ఏర్పడినప్పుడే ఉద్యాన రంగంలో స్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. రైతుల ఆదాయ వృద్ధి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాల విస్తరణ, స్థిరమైన ఉద్యానాభివృద్ధి కోసం విశ్వవిద్యాలయం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. సమావేశం ముగింపులో రాబోయే సంవత్సరానికి సంబంధించిన పరిశోధన మరియు విస్తరణ ప్రాధాన్యతలను ఖరారు చేసి, రూపొందించిన నివేదికను సహా పరిశోధన సంచాలకులు డా. బి. గోవిందరాజులు, పరిశోధన మరియు విస్తరణ సంచాలకులు డా. సి.హెచ్. రూత్‌కు అందజేశారు. రాయలసీమ ప్రాంత ఉద్యాన రంగ అభివృద్ధికి ఈ సమావేశం కీలక దిశానిర్దేశం చేసిందని పాల్గొన్న అధికారులు, శాస్త్రవేత్తలు అభిప్రాయపడ్డారు.

## స్పందించిన అధికారులు--డ్రైనేజీ కాలువ భూమికి సర్వే

### -ఆక్రమణల తొలగింపుతో సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు
వాకాడు మండల కేంద్రమైన వాకాడు గ్రామంలోని చర్చి కాంపౌండ్ పరిధిలో ఉన్న డ్రైనేజీ కాలువ భూమి ఆక్రమణకు గురికావడంతో మురుగునీటి ప్రవాహం నిలిచిపోయి, జనావాస ప్రాంతాల్లోకి మురికి నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో అధికారులు స్పందించారు. ఈ సమస్యపై కెవిసి ప్రెసిడెంట్, టిడిపి నాయకుడు వేము దినకర్ బాబు మండల స్థాయి అధికారులకు ఫిర్యాదు చేయగా, ఇటీవల డిడిఓ కాలువను పరిశీలించి సర్వే నిర్వహించాలని సూచించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం



అధికార యంత్రాంగం సంఘటనా స్థలానికి చేరుకుని డ్రైనేజీ కాలువ భూమిని సర్వే చేసింది. కాలువ అసలు పరిధి, ఆక్రమణకు గురైన ప్రాంతాలను గుర్తించి ఫ్లగ్ మార్కులు ఏర్పాటు చేస్తూ సమగ్ర పరిశీలన చేపట్టారు. ఆక్రమణల కారణంగా పూడిపోయిన కాలువకు త్వరలోనే విముక్తి కల్పించి, మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ సర్వే కార్యక్రమంలో టిడిపి నాయకుడు వేము దినకర్, ఎంపీడీవో సాయి ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో దేవదానం, వీఆర్వో కాటమ్మ, ఏపీవో విజయమ్మ, సర్వే అధికారులు, టిడిపి యువ నాయకుడు హర్షానంద దయాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, పరిష్కారం కోసం కృషి చేసిన కెవిసి ప్రెసిడెంట్, టిడిపి నాయకుడు వేము దినకర్‌ను స్థానికులు అభినందించారు. డ్రైనేజీ కాలువ ఆక్రమణ తొలగింపుతో ఆ ప్రాంత ప్రజల సమస్య త్వరలోనే తీరబోతుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

## ఒత్తిడిని జయించి.. కార్యదక్షతను పెంచి..

- మీడియా వృత్తిలో సమతుల్యతకు **యోగానే మార్గం**
- **ఆరోగ్యవంతమైన మీడియా సమాజానికి నిత్య యోగా దివ్య ఔషధం**
- **జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: ప్రస్తుత వేగవంతమైన మీడియా రంగంలో పనిచేస్తున్న పాత్రికేయులు, ఫొటోగ్రాఫర్లు, ఇతర మీడియా ప్రతినిధులు నిరంతరం ఒత్తిడితో కూడిన పరిస్థితులను ఎదుర్కొంటున్నారని.. ఇలాంటి పరిస్థితిలో శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు వృత్తిపరమైన సామర్థ్యాన్ని పెంపొందించుకోవడానికి యోగా సాధన ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. యోగాంధ్ర-2026లో భాగంగా మంగళవారం హరిత బెరం పార్కులో జరిగిన మీడియా థీమ్ యోగా కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా ప్రతినిధులతో కలిసి యోగాసనాలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యోగా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే సమగ్ర జీవన విధానమని పేర్కొన్నారు. నేటి వేగవంతమైన జీవనశైలిలో ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ కొంత సమయాన్ని కేటాయించడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చని సూచించారు. మీడియా ప్రతినిధులు నిరంతరం ఒత్తిడి, సమయపాలన, క్షేత్రస్థాయి విధుల కారణంగా



అనేక సవాళ్లను ఎదుర్కొంటారని, అలాంటి పరిస్థితుల్లో యోగా వారికి శారీరక, మానసిక ఉల్లాసాన్ని అందించడంలో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. యోగా ద్వారా ఒత్తిడిని అధిగమించి పనితీరును మరింత మెరుగుపరచుకోవచ్చని అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రత్యేక కార్యక్రమాలను కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందని.. ఇదేవిధంగా యోగా వల్ల కలిగే ప్రయోజనాలపై విస్తృత ప్రచారం చేసి ప్రజలను యోగా సాధన వైపు మరింతగా ప్రోత్సహించాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు.

## జిల్లాలో పారదర్శకంగా సర్ ప్రక్రియ

### - ఇంటింటి సర్వేను పరిశీలించిన కలెక్టర్ లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



అర్హులైన ప్రతి పౌరుడికీ ఓటు హక్కు కల్పించడంతో పాటు ఎలాంటి తప్పులు లేని పారదర్శకమైన ఓటరు జాబితాను రూపొందించడమే లక్ష్యంగా భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) ఆదేశాలకు అనుగుణంగా చేపట్టిన సర్ ప్రక్రియ జిల్లాలో సజావుగా సాగుతోందని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం నందిగామ మండలం, ఐతవరంలో బీఎల్‌వోలు ఇంటింటి సందర్శనల ద్వారా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. కీలకమైన ప్రక్రియలో ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా విధులు నిర్వర్తించాలని.. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా పనిచేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఎన్యూమరేషన్ ఫారాలు నింపడంలో ఓటర్లకు సహకరించాలన్నారు. జిల్లాలో 1,792 మంది బీఎల్‌వోలు ఉన్నారని.. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం బీఎల్‌వోలు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంటింటి సర్వే ముగిసిన అనంతరం జులై 21న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ అనంతరం జులై 21 నుంచి ఆగస్టు 20 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ ఉంటుందని.. ఆ తర్వాత వీటిని పరిష్కరించి ఈ ఏడాది సెప్టెంబర్ 22న తుది జాబితాను ప్రచురించడం జరుగుతుందన్నారు. అర్హులను ఓటరు జాబితాలో ఉండేలా చేయడంతోపాటు అనర్హులు, మృతులు, శాశ్వతంగా వలసవెళ్లినవారు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల పేర్లు ఉండటం వంటి వారి ఓట్లను తొలగించి స్వచ్ఛమైన ఆరోగ్యకరమైన ఓటర్ల జాబితా లక్ష్యంగా చేపట్టిన ఈ సర్ ప్రక్రియలో ప్రజలు చురుగ్గా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు.

ప్రజాభూమి
జనరల్ 11
బుధవారం 17 జూన్ 2026

# జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**జిల్లాలోని ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పల్స్ పోలియో చుక్కలు అందేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలి -: జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్**

**నిర్వహణకు జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం**

ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి,

ఈ నెల 28,29,30 వ తేదీలలో జరగబోవు జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరం నందు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. బాలకృష్ణ నాయక్ తో కలిసి జిల్లాలో నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంపై జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన చర్యలు, పోలియో బూత్‌ల ఏర్పాటు, సిబ్బంది నియామకం, అవగాహన కార్యక్రమాలు, వ్యాక్సిన్ నిల్వలు, రవాణా ఏర్పాట్లు, పర్యవేక్షణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ పల్స్ పోలియో దినోత్సవం సందర్భంగా 0 నుండి 5 సంవత్సరాల లోపు వయస్సు గల ప్రతి చిన్నారికి రెండు పోలియో చుక్కలు వేయాలని తెలిపారు. అర్బన్ ప్రాంతంలో, పర్యాటక ప్రదేశాలలో పిల్లలు పోలియో చుక్కలు వేయించుకోకుండా మిస్ అయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందని అలాంటి వారిపై దృష్టి సారించి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పోలియో బూత్‌లతో పాటు బస్ స్టేషన్లు, రైల్వే





స్టేషన్లలో ప్రత్యేక మొబైల్ వ్యాక్సినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల ద్వారా అర్హులైన చిన్నారులను గుర్తించి వారికి పోలియో చుక్కలు వేయించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలోని ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ పల్స్ పోలియో చుక్కలు అందించేందుకు సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని, పోలియో చుక్కల కార్యక్రమం 100 శాతం విజయవంతం అయ్యేలా చూడాలన్నారు . జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ.. తిరుపతి జిల్లా వ్యాప్తంగా 1937 పల్స్ పోలియో కేంద్రాలు, 84 మొబైల్ కేంద్రాలు, 57 ట్రాన్సిట్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లావ్యాప్తంగా 2,59,843 మంది ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. హైరిస్క్ ప్రదేశాలైన గుడారాలు, ఇటుక బట్టీలు, నిర్మాణ ప్రదేశాలు వంటి చోట్ల మొబైల్ సిబ్బంది పర్యటించి ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ శాంతకుమారి, డి సి హెచ్ఎస్ ఆనందమూర్తి, జిల్లా విద్యాశాఖ అధికారి కె వి ఎన్ కుమార్, ఐసిడిఎస్ పిడి వసంతబాయి ప్రోగ్రామ్ ఆఫీసర్లు,మున్సిపల్ ఆఫీసర్లు, డి ఆర్ డి ఏఅధికారులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ వివిధ శాఖలఅధికారులతోకలిసి పల్స్ పోలియో బ్యానర్లు పోస్టర్లను ఆవిష్కరించారు..

# డ్రగ్స్‌ఫ్రీ శ్రీ సిటీ లక్ష్యంగా మెగా గంజాయి టెస్టులు

**152 మంది పరిశ్రమల కార్మికులకు బయో-చెక్ పరీక్షలు - మత్తుకు దూరంగా ఉండాలంటూ పోలీసుల అవగాహన**

ప్రజా భూమి ప్రతినిధి శ్రీ సిటీ

తిరుపతి జిల్లా వ్యాప్తంగా గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీస్ శాఖ విస్తృత స్థాయిలో ప్రత్యేక చర్యలు చేపడుతోంది. యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడటం, సమాజాన్ని మత్తు రహితంగా తీర్చిదిద్దడం లక్ష్యంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు పర్యవేక్షణలో జిల్లా పరిధిలోని ప్రతి సబ్ డివిజన్‌లో "మెగా గంజాయి టెస్టింగ్" కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. అనుమానిత ప్రాంతాలు, పరిశ్రమలు, కార్మికుల సమూహాలు మరియు ఇతర గుర్తించిన ప్రదేశాల్లో బయో-చెక్ కిట్ల ద్వారా గంజాయి పరీక్షలు నిర్వహిస్తూ మత్తు పదార్థాల వినియోగాన్ని గుర్తించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ సిటీ సబ్ డివిజన్ పరిధిలో డీఎస్పీ బి.వి. శ్రీనివాసులు పర్యవేక్షణలో, శ్రీ సిటీ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ జి. సుధీర్ కుమార్ రెడ్డి మరియు పోలీసు సిబ్బంది వరదయ్యపాలెం మండలంలోని ఈ-ప్యాక్ , హంటర్ డగ్లస్ కంపెనీలలో పనిచేస్తున్న సుమారు 152 మంది కార్మికులకు బయో-చెక్ కిట్ల





సహాయంతో మెగా గంజాయి పరీక్షలు నిర్వహించారు. పరీక్షల్లో గంజాయి వినియోగదారులుగా గుర్తించిన వారికి చట్టపరమైన చర్యలతో పాటు ప్రత్యేక కౌన్సిలింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మత్తు పదార్థాల వల్ల కలిగే ఆరోగ్య, కుటుంబ, ఆర్థిక మరియు సామాజిక దుష్పరిణామాలపై అవగాహన కల్పిస్తూ, వారి జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడమే ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ బి.వి. శ్రీనివాసులు మాట్లాడుతూ, మత్తు పదార్థాల నిర్మూలనలో ప్రజలు, యువత, విద్యాసంస్థలు, పరిశ్రమల యాజమాన్యాలు, తల్లిదండ్రులు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. "మత్తుకు దూరంగా ఉండండి -- భవిష్యత్తును కాపాడుకోండి" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగత ఆరోగ్యాన్నే కాకుండా కుటుంబ వ్యవస్థను, సమాజ శాంతి భద్రతలను తీవ్రంగా ప్రభావితం చేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత విద్య, ఉపాధి, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించి మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు మాట్లాడుతూ, మాదకద్రవ్యాలు వ్యక్తి జీవితాన్నే కాకుండా కుటుంబ వ్యవస్థను, సమాజ శాంతి భద్రతలను తీవ్రంగా దెబ్బతీస్తాయని అన్నారు. యువత మత్తు పదార్థాలకు అలవాటు పడితే వారి భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని, అందువల్ల లక్ష్యాల సాధనపై దృష్టి సారించి మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. 'డ్రగ్స్ ఫ్రీ తిరుపతి జిల్లా' లక్ష్యంతో గంజాయి, ఇతర మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీస్ శాఖ నిరంతరం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. గంజాయి వినియోగం, అక్రమ రవాణా, విక్రయాలు లేదా మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే 1972 లేదా 112 నంబర్లకు సమాచారం అందించి పోలీస్ శాఖకు సహకరించాలని ప్రజలను కోరారు. మత్తు పదార్థాల నిర్మూలన కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, పరిశ్రమల యాజమాన్యాలు, స్వచ్ఛంద సంస్థలు మరియు ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాలని పేర్కొన్నారు. ప్రజల సహకారంతోనే మత్తు రహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు.

# అవకాశాలకు నెలవు అమరావతి

## -సరికొత్త ఆలోచనలతో రావాలని సీఎం చంద్రబాబు ఆహ్వానం

**సింగపూర్‌లో 'వరల్డ్ సిటీస్ సమ్మిట్'లో ముఖ్యమంత్రి ప్రసంగం**

**సింగపూర్ పెవిలియన్, ఇన్నోవేటర్స్ అలే, గూగుల్ స్టాల్ సందర్శన**

ప్రజా భూమి ప్రతినిధి సింగపూర్:

అంతర్జాతీయ మౌలిక వసతులతో నిర్మిస్తున్న రాజధాని అమరావతిలో అవకాశాలను అందిపుచ్చుకునేందుకు సరికొత్త ఆలోచనలతో రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెట్టుబడిదారులను ఆహ్వానించారు. సింగపూర్‌లో రెండవ రోజు పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి 'వరల్డ్ సిటీస్ సమ్మిట్' లీడర్ షిప్ ప్లీనరీ-2లో పాల్గొని 'కెన్ స్మార్ట్ సిటీస్ లవ్ హ్యూమన్స్' అనే అంశపై ప్రసంగించారు. అమరావతిని నాలెడ్జ్ సిటీగా తీర్చిదిద్దుతున్నామని... జాతీయ, అంతర్జాతీయ విద్యాసంస్థలు వస్తున్నాయని సీఎం చెప్పారు. క్వాంటం కంప్యూటింగ్ హబ్, డిజిటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వంటివి అమరావతికి ప్రత్యేకత తీసుకువస్తాయని వివరించారు. అమరావతిని ప్రజా రాజధానిగా, ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా నిర్మితమవుతోందని స్పష్టం చేశారు. ఈక్విటీ, నేచర్, ఆపర్చ్యునిటీ, లివబుల్ సిటీగా



అమరావతి ఉంటుందన్నారు. 21 కి.మీ. కృష్ణానది పొడవునా వాటర్ ఫ్రంట్ నగరంగా అమరావతి రూపుదిద్దుకుంటోందని..., అలాగే ఇన్నర్ - ఔటర్ రింగ్ రోడ్లు, ఐకానిక్ బ్రిడ్జిలతో అద్భుతంగా నిలుస్తుందని చెప్పారు. స్పోర్ట్స్, ఫైనాన్సియల్, నాలెడ్జ్, జస్టిస్, టూరిజం, హెల్త్, మీడియా వంటి థీమ్ లతో అమరావతిని నిర్మిస్తున్నామని సీఎం తెలిపారు. సైక్లింగ్, వాకింగ్ ట్రాక్, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్, అండర్ గ్రౌండ్ యుటిలిటీస్, గ్రీన్ ఎనర్జీ, నెట్ జీరో లక్ష్యంగా రాజధాని నిర్మాణం జరుగుతోందన్నారు. ప్రపంచంలో మరెక్కడా లేనివిధంగా ఒకే ఒక్క పిలుపుతో రాజధాని నిర్మాణం కోసం రైతులు 35 వేల ఎకరాలను అప్పగిస్తే... వాటిని అభివృద్ధి చేసి కొంత భాగాన్ని రైతులకు తిరిగి ప్లాట్లుగా ఇచ్చామని వివరించారు. 25 ఏళ్ల క్రితం తాను ఐటీ గురించి మాట్లాడానని... ఐటీ భవిష్యత్‌ను ఆరోజే ఊహించి ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్ తీసుకోవడంతో... ఇవాళ తెలుగువాళ్లు తలసరి ఆదాయంలో అందరికన్నా ముందున్నారని సీఎం అన్నారు. ఇప్పుడు ఏఐ గురించి ఆలోచన చేస్తున్నామన్నారు. నాడు తాను నిర్మించిన సైబరాబాద్... నేడు తెలంగాణకు ప్రధాన ఆదాయ వనరుగా మారిందన్నారు. సైబరాబాద్‌లో నాడు ఎకరం రూ.2 లక్షలు ఉంటే... నేడు ఎకరం రూ.200 కోట్లకు పెరిగిందన్నారు. అభివృద్ధి జరిగితే సంపద సృష్టి సాధ్యమవుతుందని చెప్పేందుకు సైబరాబాద్ నిదర్శనమని సీఎం వ్యాఖ్యానించారు. రాష్ట్ర విభజనతో మరోసారి కొత్త నగరాన్ని నిర్మించే అవకాశం తనకు లభించిందన్నారు. ప్రసంగం అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సింగపూర్ ఇన్నోవేషన్, టెక్నాలజీ ప్రదర్శన స్టాల్స్‌ను సందర్శించారు. సింగపూర్ పెవిలియన్‌లో ఏర్పాటు చేసిన అత్యాధునిక పట్టణాభివృద్ధి నమూనాలను సీఎం ఆసక్తిగా తిలకించారు. ఇన్నోవేటర్స్ అలేలో స్టార్టప్‌ల ఆవిష్కరణలను, గూగుల్ స్టాల్‌ను పరిశీలించారు. టెక్నాలజీ ఆధారిత పాలనలో సింగపూర్ అనుభవాలను తెలుసుకున్నారు.

# కూటమి సర్కార్ లో కాపులపై హద్దుమీరి అరాచకాలు -వంగవీటి నరేంద్ర

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి:

రాష్ట్రంలో కాపు సామాజిక వర్గాన్ని టార్గెట్ చేస్తూ వరుసగా హత్యలు జరుగుతున్నాయని, తాజాగా విజయవాడ కృష్ణలంక పోలీసులు చేసిన సాయికృష్ణ లాకప్ డెత్ ఇందుకు నిదర్శనమని వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వంగవీటి నరేంద్ర మండిపడ్డారు. ఈ రెండేళ్లలో లక్ష్మునాయుడుతో పాటు పలువురు కాపు నాయకుల్ని, సామాన్య ప్రజల్ని హత్యలు చేస్తున్నా పవన్ కళ్యాణ్ చంద్రబాబును ప్రశ్నించలేని స్థితిలో ఉన్నారని వంగవీటి నరేంద్ర ఆక్షేపించారు. కాపులకు వైఎస్సార్సీపీ పూర్తి స్థాయిలో అండగా నిలబడుతుందని, దోషుల్ని తమ ప్రభుత్వం రాగానే చట్టం ముందు నిలబెడతామని వంగవీటి నరేంద్ర హెచ్చరించారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోంది. గత కొన్ని రోజులుగా ఒక తల్లి తన కొడుకు సాయికృష్ణను పోలీసులు అరెస్టు చేశారు, ఇవాళ్టికి నెల రోజులు దాటిపోయినా ఆచూకీ లేదని విజయవాడ కృష్ణలంక పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేసింది. దీనిపై ఆమె హెబియస్ కార్పస్ పిటిషన్ వేస్తే కానీ, హైకోర్టు స్పందిస్తే కానీ, సామాజిక మాధ్యమాల ద్వారా బయటికి వస్తే కానీ ఎవరికీ తెలియలేదు. ఈ వ్యవహారంలో వెలుగుచూస్తున్న విషయాలు విభ్రాంతికరంగా ఉన్నాయి. జనసేన పార్టీకి యాక్టివ్ గా పనిచేసిన ఆ కుటుంబం రాధా-రంగా మిత్రమండలి సభ్యులు కూడా. సాయికృష్ణను ఓ హత్య కేసులో ముద్దాయి అని పోలీసులు తీసుకొచ్చి వారం, పది రోజుల పాటు స్టేషన్లోనే ఉంచారు తప్ప కోర్టులో ప్రవేశపెట్టలేదు. అతన్ని లాకప్ డెత్ చేశారని ఇప్పుడు తెలిసింది. ఆ తర్వాత కూడా ఆ మృతదేహాన్ని తల్లికి అప్పగించకుండా పోలీసులే ఖననం చేసేశారని తెలిసింది. ఓ స్టేషన్లో సీఐకి ఎవరి అండదండలు లేకుండా ఇంత పెద్ద ఘటన జరుగుతుందా? ప్రభుత్వ జోక్యం లేకుండా ఇలాంటి ఘటన జరుగుతుందా ? గతంలో లాకప్ డెత్ లు జరిగితే మృతదేహాల్ని అయినా కుటుంబ సభ్యులకు అప్పగించేవారు. ఇలాంటి ఘటనల్ని పోలీసులు సమర్థించుకున్నా పోలీసులకు శిక్షలు పడేవి. కానీ ఈసారి మాత్రం అందుకు భిన్నంగా జరిగింది. ఈ లాకప్ డెత్ గురించి స్థానిక టీడీపీ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ కు తెలియదా ? జనసేన ఇన్‌ఛార్జ్ అయిన అమ్మిశెట్టి వాసుకు తెలియదా ? వీళ్లకు తెలిసే జరిగింది. ఇవాళ బాధిత కుటుంబాల్ని నేను పరామర్శించడానికి వెళ్తే.. ఈ నాయకులు డబ్బులిచ్చి సెటిల్మెంట్ చేసుకోవాలని అడుగుతున్నారని తెలిసింది. రోజురోజుకూ రేటు కూడా పెంచుకుంటూ వెళ్తున్నారని తెలిసింది. ఇంత జరుగుతుంటే హోంమంత్రి ఏం చేస్తున్నారో అర్థం కావట్లేదు. ప్రజల రక్షణకు కూటమి పార్టీలు ఇచ్చిన వాగ్దానాలన్నీ ఏమయ్యాయి ? నాలుగు నెలల క్రితం నూజివీడు నియోజకవర్గం చాట్రాయి మండలంలో అంబటి ఫణిబాబు అనే వ్యక్తిని కూడా ఇలాగే చంపేశారు. ఆ తల్లితండ్రులు.. తాము జనసేనలో యాక్టివ్ గా ఉన్నామని, మా నాయకుడు అండగా ఉంటాడని భావించారు. కానీ ఇవాళ్టికీ ఆ కేసు తేలలేదు. కందుకూరులో లక్ష్మునాయుడు హత్య కూడా ఇలాగే జరిగింది. ఈ హత్య కూడా 20 రోజుల తర్వాత బయటికి వచ్చింది. అప్పట్లో న్యాయం చేస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం దాన్ని క్రమంగా నీరుగార్చేసింది. ఈ ఘటనలన్నింటిలోనూ కాపు సామాజిక వర్గం వారే బాధితులుగా ఉన్నారు. రంగా గారి హత్య నుంచి ఇప్పటివరకూ కాపు సామాజిక వర్గాన్ని టీడీపీ టార్గెట్ చేస్తూనే ఉంది. కానీ గత ఎన్నికల్లో కాపులకు న్యాయం చేస్తామని చెప్పి, పవన్ కళ్యాణ్ ను అడ్డుపెట్టుకుని వీళ్లు గెలిచారు. పవన్ కళ్యాణ్ కూటమితో ఎలాంటి ఒప్పందాలు కుదుర్చుకున్నా, సెటిల్మెంట్ చేసుకున్నా మేం మాత్రం కాపులకు అండగా ఉంటాం. కాపులపై జరుగుతున్న అన్యాయాలపై న్యాయబద్ధంగానే పోరాటం చేస్తాం. అధికారం అండతో కాపులపై టీడీపీ చేస్తున్న అరాచకాల్ని అడ్డుకుని తీరుతాం. ఇంకెంతకాలం ఈ అరాచకాలు చేస్తారని అడుగుతున్నాం. రేపు మేం అధికారంలోకి రాగానే దీని వెనుక ఉన్న ఎంత పెద్ద వాళ్లు ఉన్నా చట్టం ముందు నిలబెడతామని వంగవీటి నరేంద్ర హెచ్చరించారు.

# సెమీకండక్టర్ల తయారీకి ఏపీ బెస్ట్ డెస్టినేషన్

**-స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఏపీ అత్యుత్తమం**
**-30 రోజుల్లో ఏపీకి వచ్చి పరిశీలించాలని పారిశ్రామిక వేత్తలకు ఆహ్వానం**
**-సింగపూర్‌లో సెమీకండక్టర్లపై 'సెమీకాన్ ఎకోసిస్టమ్ సదస్సు'లో సీఎం చంద్రబాబు**



సింగపూర్: సెమీకండక్టర్ల తయారీకి ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ గమ్యస్థానమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. 30 రోజుల్లో ఏపీకి వచ్చి అమల్లో ఉన్న పాలసీలను పరిశీలించాలని ముఖ్యమంత్రి సింగపూర్ పారిశ్రామిక వేత్తలకు పిలుపునిచ్చారు. సింగపూర్‌లో సెమీకాన్ రౌండ్ టేబుల్ సదస్సులో పాల్గొన్న ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్‌లో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని అనుసరిస్తున్నామని,ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడులకు భారత్ అత్యంత సురక్షితమైన ప్రాంతమని, అందులో ఆంధ్రప్రదేశ్ అనుకూలమైన రాష్ట్రమని... పెట్టుబడులకు ఇది సరైన సమయమని సీఎం వ్యాఖ్యానించారు. సెమీకండక్టర్ల తయారీకి ఏపీలో విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని వివరించారు. రాయలసీమలో త్వరలోనే ఓ సెమీ కండక్టర్ల తయారీ పరిశ్రమ ఏర్పాటు అవుతోందని ముఖ్యమంత్రి తెలిపారు. డిఫెన్సు, ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, ఫైటర్ జెట్‌ల తయారీ సహా ఆటోమొబైల్ తయారీ కేంద్రంగా రాయలసీమ ప్రాంతంలో అవకాశాలున్నాయని అన్నారు. సెమీకండక్టర్లపై ఏర్పాటు చేసిన సెమీకాన్ ఎకోసిస్టమ్ రౌండ్ టేబుల్ సమావేశానికి సింగపూర్ లోని వివిధ సెమీకండక్టర్ తయారీ పరిశ్రమల ప్రతినిధులు హాజరయ్యారు. గ్లోబల్ ఫౌండ్రీస్, ఎన్ఎక్స్ పీ, ఏఎస్ఎంపీటీ, ఒన్ సిస్టమ్ టెక్నాలజీస్, టెక్సెండ్ ఫోటోమాస్క్, ఆక్వాటెక్ తదితర సెమీకండక్టర్ తయారీ సంస్థలు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నాయి.

# కదిరి పోలీసులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు

**-బీజేపీ సీనియర్ నేత విష్ణువర్ధన్ రెడ్డి**

ప్రజాభూమి ప్రతినిధి, కదిరి:

కదిరి పోలీసుల తీరుపై బీజేపీ సీనియర్ నేత ఎస్. విష్ణువర్ధన్ రెడ్డి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. వ్యక్తుల భద్రత విషయంలో పోలీసులు రాజకీయ ధోరణితో పాటు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన తన ఫిర్యాదులో ఆరోపించారు. మంగళవారం ఇందుకు సంబంధించిన ప్రకటనను ఆయన విడుదల చేశారు. భద్రత కల్పించాల్సిన అంశాల్లో పోలీసులు సరైన విధంగా స్పందించడం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వ రక్షణలో ఉన్న వ్యక్తులను హతమార్చుతామని కొందరు నేరుగా ఫోన్ ద్వారా బెదిరింపులకు పాల్పడ్డారని, ఆ బెదిరింపులకు సంబంధించిన ఆధారాలు ఉన్నప్పటికీ పోలీసులు తగిన చర్యలు తీసుకోవడం లేదని విష్ణువర్ధన్ రెడ్డి ఫిర్యాదులో తెలిపారు. ఇలాంటి తీవ్రమైన అంశాలపై వెంటనే స్పందించాల్సిన పోలీసులు అలసత్వం ప్రదర్శించడం ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. వ్యక్తుల ప్రాణ భద్రతకు సంబంధించిన విషయాలను తేలికగా తీసుకోవడం సరైంది కాదని, ఫిర్యాదులు వచ్చిన వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. పోలీసుల నిర్లక్ష్య వైఖరి కారణంగా భవిష్యత్తులో అనుకోని ఘటనలు చోటుచేసుకునే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కదిరి పోలీసుల వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని విష్ణువర్ధన్ రెడ్డి ఉన్నతాధికారులను కోరారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించిన అధికారులను గుర్తించి వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. అలాగే బాధ్యులపై అవసరమైన పోలీసు చర్యలు కూడా తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. పోలీసు వ్యవస్థ ప్రజల భద్రత విషయంలో నిష్పక్షపాతంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు.

# మహిళల గౌరవానికి భంగం కలిగిస్తే సహించేది లేదు

**గుడివాడఅమర్నాథ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి**

**పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి బీటెక్ రవి**

ప్రజాభూమి, పులివెందుల




రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత పై మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ చేసిన అవమానకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను అని పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి అన్నారు.ఒక దళిత మహిళగా, ఉపాధ్యాయురాలిగా జీవితాన్ని ప్రారంభించి ఈరోజు రాష్ట్ర హోంమంత్రిగా సమర్థవంతంగా పనిచేస్తున్న అనిత వ్యక్తిగత విషయాలపై మాట్లాడటం అమర్నాథ్ దురహంకారానికి నిదర్శనం.ఇది కేవలం అనితపై జరిగిన దాడి కాదు.యావత్ మహిళాలోకానికి జరిగిన అవమానం. అమర్నాథ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని వెంటనే హోంమంత్రికి, మహిళా సమాజానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలి అన్నారు.

# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు

**ఇంటింటికి వెళ్లి ఓట్లు తనికి చేసిన బిఎల్ఓ, వైకాపా నాయకులు**

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని ఎర్రగుడి పల్లె 15వ వార్డులో బి ఎల్ ఓ, వీఆర్వో, వైకాపా నాయకులు మాజీ చైర్మన్ రసూల్, కోళ్ల భాస్కర్, మాజీ కౌన్సిలర్ పురుషోత్తం, పెద్ద వీరయ్య, తదితర వైకాపా నాయకులుఇంటింటికి వెళ్లి ఓట్లను వారి ఓట్లు ఓటర్ లిస్టులో ఉన్నాయా లేవా అని తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు ఓట్లు ఓటర్ లిస్టులో ఉండే విధంగా చూడాలన్నదే వైకాపా లక్ష్యం అన్నారు. ఎవరైనా ఓట్లు లేకుండా బిఎల్ వోలు వచ్చినప్పుడు వారి ఓట్లను ఎక్కించడం జరుగుతుందన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రతి ఓటర్కు ఏర్మిలేషన్ ఫామ్ ఇవ్వడ, ప్రతి ఒక్కరూ ఫోటోను కూడా కచ్చితంగా ఇవ్వాలన్నారు. 18 సంవత్సరాల నిండిన వారిఓట్లు కూడా ఎక్కించడం జరుగుతుందన్నారు.ఓటర్ లిస్టులో ఎలాంటి అవకతవకలు లేకుండా చూడడమే వైకాపా లక్ష్యం అన్నారు.



# ప్రశ్నిస్తే దాడులు..ఉప్పల అమర్నాథ్ హత్య అందుకు నిదర్శనం

## మంత్రి కొల్లు రవీంద్ర





ప్రజాభూమి ప్రతినిధి , మచిలీపట్నం బస్టాండ్ సెంటర్‌లో గల గౌతు లచ్చన్న విగ్రహా నికి పూలమాల వేసి నివాళులు అర్పించారు గత వైసీపీ ప్రభుత్వంలో ప్రశ్నించిన వారిపై దాడులకు తెగబడిన ఘటనలకు ఉప్పల అమర్నాథ్ హత్య ఒక ఉదాహరణ అని రాష్ట్ర భూగర్భ గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గురుమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు.మంగళవారం మచిలీ పట్నం బస్టాండ్ సెంటర్ లో నిర్వహించిన కార్య క్రమంలో పాల్గొన్న మంత్రి, గుంటూరు జిల్లా చెరుకుపల్లి మండలం రాజోలు గ్రామానికి చెంది న ఉప్పల అమర్నాథ్ మృతికి మూడు సంవ త్సరాలు పూర్తైన సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం నగరంలో శాంతియాత్ర నిర్వహిం చారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, అమర్నాథ్ తన అక్కను వెంకటే శ్వర రెడ్డి అనే వ్యక్తి వేధించ వద్దని ప్రశ్నించినందుకే కక్ష పెంచుకుని అతన్ని హత్య చేశారని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రజలపై అనేక రకాల హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయని, ప్రశ్నించే గొంతుకలను అణిచివేసే ప్రయత్నాలు జరిగాయని ఆరోపించారు.ఒకటి కాదు వందలాది మంది మృతికి వైసీపీ ప్రభుత్వ విధానాలే కారణమయ్యాయి. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును కాలరాసే విధంగా అప్పటి పాలన సాగింది అని మంత్రి విమర్శించారు.ఉప్పల అమర్నాథ్ వంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా సమాజం అప్రమత్తంగా ఉండాలని, బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచెనాని, రూరల్ పార్టీ అధ్యక్షులు కాగిత వెంకటేశ్వరరావు, జనసేన టౌన్ పార్టీ అధ్యక్షులు గడ్డం రాజు కూటమి నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని నివాళులర్పించారు




# భవిష్యత్తు సాంకేతిక రంగానికి దిక్సూచి... ప్రతిభకు మారుపేరు... ఆవిష్కరణలకు నిలయం

మచిలీపట్నం/ప్రజాభూమి రూరల్

కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం – వై జె ఆర్ డి ఎం ఎస్ ఇంజనీరింగ్ కళాశాల, మచిలీపట్నం నేటి వేగంగా మారుతున్న సాంకేతిక ప్రపంచంలో ప్రతి ఆవిష్కరణ వెనుక ఒక ఆలోచన ఉంటుంది. ఆ ఆలోచన వెనుక ఒక విద్యాసంస్థ ఉంటుంది. అలాంటి ఆలోచనలకు రూపమిస్తూ, వేలాదిమంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతూ, ప్రపంచ స్థాయి ప్రమాణాలతో విద్యను అందిస్తోంది వై జె ఆర్ డి ఎం ఎస్ ఇంజనీరింగ్ కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (CSE) విభాగం.1980వ సంవత్సరంలో ప్రారంభమైన ఈ ప్రతిష్టాత్మక విద్యాసంస్థ, 2025లో వై జె ర్ డి ఎం ఎస్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ గా పేరు మార్చుకుని, నాలుగు దశాబ్దాలుగా పైగా నాణ్యమైన విద్యను 'బి.టెక్' (B.Tech) మరియు ఎమ్.టెక్' (M.Tech) కోర్సులతో అపారమైన అనుభవం కలిగిన అధ్యాపక బృందంతో విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తోంది. 1996లో ప్రారంభమైన ఈ సీఎస్ఈ (CSE) విభాగం సాంకేతిక రంగంలో నైపుణ్యం, పరిశోధన మరియు ఆవిష్కరణలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచింది.

**సీఎస్ఈ లో లభ్యమయ్యే సీట్ల వివరాలు & కోర్సులు:**

ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఈ విభాగం మొత్తం 300 మంది విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక విద్యను అందిస్తోంది.

**కోర్సు వివరాలు, సీట్ల సంఖ్య:**

బి.టెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్-120, కంప్యూటర్ సైన్స్ అండ్ అండ్ఇంజనీరింగ్ (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ & డేటా సైన్స్) -120కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ( ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ & మెషిన్ లెర్నింగ్) - 60ఎమ్.టెక్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ( ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ & మెషిన్ లెర్నింగ్) - 12



ప్రొఫెసర్ యెన్. సుష్మా, విభాగాధిపతి(హెచ్ ఓ డి )కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం,యలమంచిలి జనార్ధనరావు - దైతా మధుసూదనశాస్త్రి కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్, మచిలీపట్నం, 22సంవత్సరాల బోధనా మరియు పరిశోధనా అనుభవం.

**ప్రత్యేకతలు :**

ప్రోగ్రామింగ్ క్లబ్, క్లౌడ్ క్లబ్, డేటా సైన్స్ క్లబ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) క్లబ్ మరియు వెబ్ డెవలప్‌మెంట్ క్లబ్‌ల ద్వారా విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ (ప్రాయోగిక జ్ఞానం) అందిస్తూ వారిని నిపుణులుగా తీర్చిదిద్దుతున్నారు.

**అనుభవజ్ఞులైన అధ్యాపకులు – అంతర్జాతీయ ప్రమాణాలు :**

విభాగాధిపతి ప్రొఫెసర్ ఎన్. సుష్మగారి పర్యవేక్షణలో అత్యున్నత అర్హతలు గల అధ్యాపక బృందం నిరంతరం కృషి చేస్తోంది. జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందిస్తూ ప్రోత్సహిస్తున్నారు. IEEE, ACM, ISTE వంటి అంతర్జాతీయ ప్రసిద్ధి చెందిన సంస్థల సభ్యత్వాలు కలిగిన అధ్యాపకులు, పరిశోధన, ప్రచురణలు మరియు సాంకేతిక అభివృద్ధిలో భాగస్వాములుగా ఉన్నారు.

**ల్యాబ్ వసతులు – సరికొత్త సాంకేతికత**

కళాశాలలో అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్‌లు, లైబ్రరీ (గ్రంథాలయం), ప్రాజెక్ట్ వర్క్ గదులు మరియు ఇంటర్నెట్ సౌకర్యాలు ఉన్నాయి. విద్యార్థుల కోసం ప్రతి ఏటా నేషనల్ టెక్నికల్ కాన్ఫరెన్స్ (జాతీయ సాంకేతిక సదస్సు) నిర్వహిస్తూ, వారిలోని సృజనాత్మకతను వెలికితీస్తున్నారు.

**ప్లేస్‌మెంట్స్ (ఉద్యోగ అవకాశాలు) & శిక్షణ:**

EduSkills, ICT Academy వంటి ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు (MoU) కుదుర్చుకుని, విద్యార్థులకు గ్లోబల్ సర్టిఫికేషన్ (అంతర్జాతీయ ధృవీకరణ) కోర్సులను అందిస్తున్నారు.1996 నుండి ఇప్పటివరకు వేలాది మంది విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఐటీ (IT) కంపెనీలైన Google (గూగుల్), Microsoft (మైక్రోసాఫ్ట్), Amazon (అమెజాన్), Infosys (ఇన్ఫోసిస్), TCS (టీసీఎస్), Wipro (విప్రో), Cognizant (కాగ్నిజెంట్), Accenture (యాక్సెంచర్) వంటి సంస్థల్లో ఉన్నత ప్యాకేజీలతో ఉద్యోగాలు సాధించారు.ఈ విభాగ పూర్వ విద్యార్థి జె . అమరనాథ్ ' MO MO' సంస్థకు 'చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్' (CEO) - గా సేవలు అందిస్తూ విద్యార్థులకు రోల్ మోడల్‌గా (ఆదర్శంగా) నిలిచారు.విద్యార్థులు గూగుల్ స్టూడెంట్ అంబాసిడర్‌లుగా ఎంపికై కళాశాల కీర్తిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లారు.కేవలం ఉద్యోగం సంపాదించడమే కాకుండా... దేశ ప్రగతికి, ప్రపంచ ఐటీ రంగానికి అత్యుత్తమ సేవలు అందించేలా విద్యార్థులను తీర్చిదిద్దడమే వై జె ఆర్ డి ఎం ఎస్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం యొక్క ముఖ్య ఉద్దేశం.

**జ్ఞానమే ఆయుధం... ఆలోచనే నైపుణ్యం... ఆవిష్కరణే మార్గం...**




# హోంమంత్రి అనితపై అనుచిత వ్యాఖ్యలు

**గుడివాడ అమర్‌నాథ్‌పై తెలుగు మహిళల తీవ్ర ఆగ్రహం**

**మాజీ మంత్రి ఫోటోకు చెప్పుల దెబ్బలు, గుడ్లతో నిరసన..**

**బహిరంగ క్షమాపణకు డిమాండ్**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

రాష్ట్ర హోంమంత్రి శ్రీమతి వంగలపూడి అనిత గారిపై మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చేసిన అనుచిత, అవమానకర వ్యాఖ్యలపై తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళల గౌరవాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడటం అత్యంత బాధ్యతారాహిత్యమని మండిపడ్డారు. అమర్‌నాథ్ వెంటనే హోంమంత్రి అనిత కి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ, ఆయన ఫోటోపై చెప్పులతో కొట్టి, గుడ్లు విసురుతూ వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు.

రాజకీయ విమర్శల పేరుతో అవమానించడం వైసీపీ సంస్కృతి: మైనేని ఇందిరా(జిల్లా తెలుగు మహిళ అధికార ప్రతినిధి)మహిళల పట్ల గౌరవం లేని వారి నిజ స్వరూపం అమర్‌నాథ్ వ్యాఖ్యల ద్వారా మరో సారి బయటపడింది.రాజకీయ విమర్శల పేరుతో మహిళలను అవమానించడం వైసీపీ నాయకులకు అలవాటుగా మారింది.రాష్ట్ర హోంమంత్రిగా సమర్థవంతంగా పనిచేస్తున్న అనిత గారిపై వ్యక్తిగత దూషణలు చేయడం దురదృష్టకరం. అమర్‌నాథ్ వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి.మహిళా నాయకత్వాన్ని చూసి ఓర్వలేకే ఈ చర్యలు: లంకిశెట్టి నీరజహోంమంత్రి అనిత నాయక త్వాన్ని చూసి ఓర్వలేకే వైసీపీ నేతలు ఇలాంటి చౌకబారు వ్యాఖ్యలకు దిగుతున్నారు.మహిళలను అవమానించడం ద్వారా సమాజానికి తప్పుడు సంకేతాలు పంపుతున్నారు.మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలను రాష్ట్ర మహిళా లోకం తీవ్రంగా ఖండిస్తోంది. ప్రజాస్వామ్యంలో హుందాతనం కోల్పోయిన వారికి ప్రజలే బుద్ధి చెబుతారు.

రాష్ట్రవ్యాప్త నిరసనలకు సిద్ధం: కరెడ్ల సుజాతహోంమంత్రి అనిత గారిపై చేసిన వ్యాఖ్యలు మొత్తం మహిళా సమాజాన్ని అవమానించినట్టే.మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేసే నేతలకు ప్రజల్లో స్థానం ఉండదు. వైసీపీ నాయకులు ముందు మహిళల పట్ల గౌరవం నేర్చుకోవాలి.అమర్‌నాథ్ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పకపోతే మహిళా సంఘాలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడతాం. అమర్‌నాథ్‌ది రాజకీయ దివాళాకోరుతనం: రాజ్యలక్ష్మిమహిళలను కించపరిచే వ్యాఖ్యలు చేయడం అమర్‌నాథ్ రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనం.మహిళా నాయకులపై వ్యక్తిగత విమర్శలు చేస్తూ వైసీపీ నేతలు తమ సంస్కారహీనతను బయటపెట్టుకుంటున్నారు.మహిళల గౌరవాన్ని దెబ్బతీసే వారిని ప్రజలు ఎప్పటికీ క్షమించరు.ఉనికి కోసమే వైసీపీ నేతల ఆరాటం: వసంత కుమారి(కృష్ణ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి)ప్రజల తిరస్కారంతో రాజకీయంగా ఉనికి కోల్పోయిన వైసీపీ నేతలు చౌకబారు వ్యాఖ్యలతో ప్రచారం పొందాలని చూస్తున్నారు.

మహిళల పట్ల గౌరవం లేని వ్యక్తులు ప్రజా జీవితంలో కొనసాగే అర్హత కోల్పోతారు.వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పకపోతే మహిళా లోకం తరపున మరింత తీవ్ర స్థాయిలో నిరసనలు చేపడతాం.ఫోటోకు చెప్పుల దెబ్బలు.. గుడ్లతో వినూత్న నిరసనసమావేశం అనంతరం మహిళా నాయకులంతా కలిసి మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చేసిన మహిళా వ్యతిరేక వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ నిరసన ప్రదర్శన చేపట్టారు. అమర్‌నాథ్ ఫోటోపై చెప్పులతో కొడుతూ, గుడ్లు విసురుతూ తమ తీవ్ర నిరసనను, ఆగ్రహాన్ని వ్యత్యం చేశారు.

మహిళల గౌరవాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఇలాంటి వ్యాఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని నేతలు స్పష్టం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో కృష్ణ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి వసంత కుమారి , వాలిశెట్టి హైమవతి , తాడికొండ శాంతి , రాజ్యలక్ష్మి , జిల్లా కార్యదర్శి రాజులపాటి సురేఖ , ముక్కు రంగమణి తో పాటు పెద్ద సంఖ్యలో తెలుగు మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మెరుగైన జీవన విధానంతోనే హెల్తీ.. వెల్తీ రాష్ట్రం సాధ్యం

**బందరు మెడికల్ కాలేజీని రాష్ట్రంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దుదాం**

**ఆస్పత్రికి వచ్చే పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి**

**మచిలీపట్నం మెడికల్ కాలేజీ ఆస్పత్రి కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో మంత్రి కొల్లు రవీంద్ర**

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

మచిలీపట్నం మెడికల్ కాలేజీని రాష్ట్రంలోనే అత్యుత్తమ ఆస్పత్రిగా తీర్చిదిద్దే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నం మెడికల్ కాలేజీ అభి వృద్ధి కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన పాల్గొన్నారు. కమిటీ సభ్యులు బోయిన రాజు, లింగం విజ య్, భూపతి త్రిపుర, ఎండీ భాషతో ప్రమాణం చేయిం చారు.ఆస్పత్రి అభి వృద్ధి ప్రస్థానం - మైలురాళ్లు:అనంతరం మంత్రి మాట్లాడుతూ మచిలీ పట్నం ప్రభుత్వాసుపత్రికి




ఎంతో ఘనమైన చరిత్ర ఉందని, దానిని కాపాడాల్సిన బాధ్యత కమిటీ సభ్యులపై ఉందన్నారు. ఆస్పత్రి సాధించిన ప్రగతిని ఈ క్రింది విధంగా వివరించారు..

గత సదుపాయాలు: బ్రిటీష్ కాలం నాటి బిల్డింగుల్లో ఎన్నో ఇబ్బందులుండేవి. బ్రాహ్మణయ్య ఎమ్మెల్యేగా ఉన్నపుడు కొంత అభివృద్ధి చేశారు.మౌలిక వసతుల కల్పన: ఆ తర్వాత ఈ ఆస్పత్రిలో రూ.3.50 కోట్లతో కొత్త భవనాలు, రూ.13 కోట్ల వ్యయంతో 2014లో 100 పడకల ఆస్పత్రి, తల్లి పిల్లల ఆస్పత్రిని నిర్మించుకున్నాం.వైద్య పరికరాలు: సుమారు 12 మిషన్లతో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేశాం. నాడు పార్లమెంటు సభ్యునిగా ఉన్న కొనకళ్ల నారాయణరావు అంబులెన్స్ అందించగా.. కొన్ని స్వచ్ఛంద సంస్థలు, భెల్ సీఎస్ఆర్ నిధులతో వాటర్ ప్లాంట్, ఇతర సదుపాయాలు కల్పించాయి. కూటమి అధికారంలోకి వచ్చాక మరిన్ని సదుపాయాలు కల్పించాం.

బెడ్స్ పెంపు: గతంలో విజయనగరం, మచిలీపట్నం జిల్లాల్లో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు లేవు. ప్రతిపాదనలు పంపించి నిర్మాణం చేపట్టాం. బందరు మెడికల్ కాలేజీని 300 బెడ్స్ తో ఏర్పాటు చేయాలని భావించినా.. ప్రత్యేక చొరవతో 500 బెడ్స్ కు పెంచాలని కోరాం. ప్రస్తుతం 553 బెడ్స్ అందుబాటులో ఉండడం ఆనందదాయకం. దీనివల్ల గతంలో లాగా అత్యవసర పరిస్థితుల్లో విజయవాడ తరలించే లోపు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి తప్పింది.

వైద్య సిబ్బందికి, కమిటీకి మంత్రి ఆదేశాలు:ఆరోగ్యాన్ని కాపాడుకున్నపుడు మాత్రమే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి సూచిస్తున్నారు. మన జీవన శైలి మార్చుకోవడం ద్వారానే హెల్తీ వెల్తీ రాష్ట్రం సాకారమవుతుంది.

సేవా దృక్పథం: ఆస్పత్రి సిబ్బంది పనితీరు మరింత మెరుగుపడాలి. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవ చేయాలి. ఆస్పత్రికి మంచి పేరు రావడం అనేది అందరి ఉమ్మడి కృషితోనే సాధ్యం.

కిడ్నీ సమస్యలపై రీసెర్చ్: తీర ప్రాంతంలో ఎక్కువ మంది కిడ్నీ సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ ప్రాంతంలో కిడ్నీ వ్యాధులపై విస్తృత రీసెర్చ్ జరగాల్సిన అవసరం ఉంది.

అవగాహన సదస్సులు: ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులు తీసుకోవాలి. ప్రభుత్వ ఆస్పత్రి ద్వారా నిరంతరం మెడికల్ క్యాంపులు నిర్వహించాలి.

ఆదర్శంగా నిలవాలి: గతంలో అశ్వినీ కుమార్, గోవిందరావు లాంటి ఎంతో మంది ప్రముఖ వైద్యులు మచిలీపట్నం ఆస్పత్రిలో పని చేశారు. వారిని మరిపించేలా ప్రస్తుత ఆస్పత్రి సిబ్బంది పని చేయాలి. కమిటీ సభ్యులు అందరూ సమన్వయంతో పని చేసి ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందేలా చూడాలని మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నవీన్, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, మచిలీపట్నం మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కుంచెనాని దుర్గాప్రసాద్, ప్రధాన కార్యదర్శి గోపు సత్యన్నారాయణ, కాగిత వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



వర్కింగ్ ప్రెసిడెంట్ పి.ఎస్.వి. కిరణ్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఎం. శ్రీరామమూర్తి హాజరయ్యారు.నూతన కార్యవర్గం ఎన్నిక:ఈ సర్వసభ్య సమావేశంలో కృష్ణా జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కృష్ణా జిల్లా ప్రెసిడెంట్: ఆర్. సత్య ప్రసాద్కృష్ణా జిల్లా సెక్రటరీ: లింగం రాజేంద్ర ప్రసాద్వీరితో పాటు

# మచిలీపట్నంలో ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ విద్యుత్ కార్మిక సంఘం సర్వసభ్య సమావేశం

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

మచిలీపట్నంలో తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం కృష్ణా జిల్లా సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (APCPDCL) మిగతా కార్యవర్గ సభ్యులను కూడా ఈ సందర్భంగా ఘనంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన బాధ్యులు విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారానికి, సంఘం బలోపేతానికి నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# ఈశాన్య రాష్ట్రాల వలస కూలీలకు అండగా న్యాయ సహాయ క్లినిక్

**మచిలీపట్నం ఆర్టీసీ బస్టాండ్‌లో నూతన క్లినిక్ ప్రారంభం**

**సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గుట్టాల గోపి పిలుపు**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

జిల్లాలో వివిధ రంగాలలో పనులు చేస్తూ జీవనం సాగిస్తున్న ఈశాన్య రాష్ట్రాల వలస కూలీలకు త్వరితగతిన న్యాయ సహాయం అందించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'న్యాయ సహాయ క్లినిక్'ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గుట్టాల గోపి కోరారు. మంగళవారం సాయంత్రం మచిలీపట్నం ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన ఈ క్లినిక్‌ను దిశా న్యాయమూర్తి వరలక్ష్మితో కలిసి ఆయన వైభవంగా ప్రారంభించారు.సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రత్యేక చొరవఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ కీలక విషయాలను పంచుకున్నారు:ఆధారంగా నిలిచేందుకు: మణిపూర్, త్రిపుర, మిజోరం వంటి ఈశాన్య రాష్ట్రాల నుండి ఎందరో కార్మికులు మన జిల్లాకు వలస వచ్చి పని చేస్తున్నారు. భాషా సమస్యలు, అవగాహన లోపంతో వారికి ఏదైనా అన్యా యం జరిగితే ఎవరిని సంప్రదించాలో తెలియక ఇబ్బందులు పడుతు న్నారు. ఉమ్మడి భాగస్వామ్యం: అత్యున్నత న్యాయస్థానం (సుప్రీంకోర్టు) ఆదేశాల ప్రకా




రం... జాతీయ, రాష్ట్ర, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థలు సంయుక్తంగా, ఏపీఎస్ఆర్టీసీ సహకారంతో ఈ క్లినిక్‌ను అందుబాటులోకి తెచ్చాయి.అందుబాటులో కౌన్సిలర్: వలస కూలీల సమస్యలను పరిష్కరించడానికి, వారికి సరైన మార్గదర్శకత్వం చేయడానికి ఈ క్లినిక్‌లో ప్రత్యేకంగా ఒక 'న్యాయ సహాయ కౌన్సిలర్' ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారు.ప్రజలందరూ బాధ్యతగా ప్రచారం చేయాలి"మన ప్రాంతంలో వలస కార్మికులుగా పనిచేస్తున్న వారికి ఎలాంటి న్యాయపరమైన సమస్యలు ఎదురైనా, ఈ ప్రత్యేక క్లినిక్‌ను సంప్రదించేలా స్థానిక పురప్రజలు వారికి అవగాహన కల్పించాలి. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఈ సేవలను అందించడానికి పూర్తి సన్నద్ధంగా ఉంది."— జస్టిస్ గుట్టాల గోపి, జిల్లా ప్రధాన న్యాయమూర్తిఈ కార్యక్రమంలో డిప్యూటీ సీటీఎం (DPTMO) వెంకటేశ్వర్లు, ఆర్టీసీ డిపో మేనేజర్ పెద్దిరాజు, ట్రాఫిక్ ఎస్ఐ బాలాజీ మరియు ఇతర న్యాయశాఖ, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at West Godavari and published at D. No.11-12-124, Nawabpetcolony,3rd Division, Eluru editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1219.cell:9502116677.

## రైతులు విత్తన శుద్ధి చేయాలి



ప్రజాభూమి ప్రతినిధి - చాట్రాయి

వరి సాగు చేసే రైతులు వరి విత్తనాలను కొనేటప్పుడు షాపు నుండి విధిగా బిల్లులను పొందాలని, రైతులు వరి విత్తనాలను మొలక శాతం% కట్టుకొనిన యెడల మనకు మొలక శాతం % తెలుస్తుందని. రైతులు ధాన్యం కొనిన పిదప నారుమడి వేయుటకు ముందే ఖచ్చితముగా విత్తన శుద్ధి చేసుకోవలెను. విత్తన శుద్ధి చేసుకోవడం ద్వారా ధాన్యపు గింజలపై కంటికి కనపడని సూక్ష్మజీవులు శిలీంద్రాలు చనిపోతాయనీ చాట్రాయి మండల వ్యవసాయ శాఖ అధికారి బి శివశంకర్ అన్నారు. తద్వారా రైతులు ప్రధాన పొలంలో పురుగుమందులు శిలింద్ర నాశకాలు (స్ప్రే చేసే ఖర్చును తగ్గించుకోవచ్చు. ట్రై ఫ్లోక్సి స్ట్రోబిన్ 25 %о టెబు కోనజోల్ 50% మందులు బ్లాస్ట్ , కుళ్ళు తెగులు తగ్గిస్తుందనీ అన్నారు. 1 కేజీ విత్తనానికి ఒక గ్రాము నుండి 1.5 గ్రాములు మోతాదు సరిపోతుంది. (లేదా) కార్బన్డిజం 50% (బావిస్టన్) ఒక కేజీ విత్తనానికి 2 నుండి 2.5 గ్రాములు కలిపి 24 గంటలు ఉంచిన ఎడల శిలీంద్రాలను చంపుతుంది. (లేదా) కార్బన్డిజం о మంకోజెబ్ కలిపిన మందును 1 కేజీ విత్తనానికి 3 గ్రాములు విత్తన శుద్ధి చేసిన పంటకు ఎటువంటి హాని చేయకుండా మొలక కట్టును. కావున రైతులందరూ తప్పనిసరిగా విత్తన శుద్ధి చేసుకోవాల్సిందిగా తెలియజేసినారు.

# ప్రత్తిపాడులో ఈ నెల 18న రెండేళ్ల పాలన వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ

రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా జరుపుతున్న రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం వేడుకలు కాకినాడ జిల్లా స్థాయిలో ఈ నెల 18వ తేదీన ప్రత్తిపాడులో జరుగుతాయని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ తెలియజేశారు. మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కోర్టు హాలులో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల కనుగుణంగా ఈ నెల 18న ప్రత్తిపాడులో రెండేళ్ల నమ్మకం- అభివృద్ధి, సంక్షేమం నిర్వహించేందుకు చేపట్టవలసిన సన్నాహక చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతికూల ఆర్థిక పరిస్థితులు, సవాళ్లను అధిగమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గడచిన రెండేళ్ల కాలంలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు పరస్తోందని, ఈ విజయాల స్ఫూర్తితో మరింత ముందుకు సాగేందుకు, రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం పేరిట వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ వేడుకలను కాకినాడ జిల్లాలో ఈ నెల 18వ తేదీన ప్రత్తిపాడులో నిర్వహించేందుకు నిర్ణయించడం జరిగిందని, వేడుకలలో రెండేళ్లలో ప్రభుత్వం అమలు పరిచిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పునరావలోకనం చేసి, అవి లబ్దిదారుల జీవితాలను అనందమయం చేసిన తీరును వారితో ముచ్చటించడం జరుగుతుందన్నారు. 18వ తేదీన ప్రత్తిపాడులో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1-00 గంట వరకూ జరిగే ఈ వేడుకలను అన్నదాత సుఖీభవ - రైతులకు బాసట అనే ప్రత్యేక థీమ్ తో కాకినాడ జిల్లాలో నిర్వహించడం జరుగుతుందన్నారు. వేడుకల వేదిక వద్ద వ్యవసాయం, ఉద్యానవన, రైతు సాధికరతా సంస్థ, విద్య, ఐసిడిఎస్ తదితర 8 శాఖలు స్టాళ్లను



ఏర్పాటు చేసి తమ తమ శాఖల ద్వారా అమలౌతున్న పథకాల సమాచారంతో ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్ల కాలంలో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన అన్నదాత సుఖీ భవ, తల్లికి వందనం, పెంచిన పింఛన్ల పంపిణీ, ఆటో డ్రైవర్ల సేవలో, మత్స్యకారుల సేవలో, స్త్రీ శక్తి, దివ్యాంగ శక్తి తదితర సంక్షేమ కార్యక్రమాల లబ్ధిదాలతో ఇంటర్యాక్షన్, అభినందన, అతిధుల ప్రసంగాలతో మేళవించి నిర్వహించాలని సూచించారు. ఆయా శాఖలు రెండేళ్లలో అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై సమాచారాన్ని బుధవారం మధ్యాహ్నం లోపు సిపిఓకు, వీడియో ఏవీలను డిపిఆర్ఓ కు తప్పనిసరిగా అందజేయాలని ఆదేశించారు. కార్యక్రమ ఓవరాల్ ఇన్చార్జిగిగా జాయింట్ కలెక్టర్ పర్యవేక్షిస్తారని, పెద్దాపురం ఆర్డిఓ ఏర్పాట్లను సమన్వయం చేయాలని తెలిపారు. అలాగే అతిధుల ఆహ్వానం, ప్రొటోకాల్ అంశాలను డిఆర్ఓ పర్యవేక్షించాలని సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం వేడుకలను విజయవంతం చేయాలని కలెక్టర్ అధికారులను కోరారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, పెద్దాపురం ఆర్డిఓ పి.కృష్ణమూర్తి, జడ్పి సిఈఓ వివివిఎస్ లక్ష్మణరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా బాల రావమ్మ వార్షికోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి



ఆగిరిపల్లి మండలం తోటపల్లి గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ దుగ్గిరాల బాల రావమ్మ అమ్మవారి తొమ్మిదవ వార్షికోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు ఆలయ కార్యనిర్వహణాధికారి సీహెచ్ సాయి, ఆలయ పాలక మండలి అధ్యక్షులు మండవ రామకృష్ణ, పాలకమండలి సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు సుబ్బారావు నిర్వహించారు. మండపారాధన, విఘ్నేశ్వర పూజ, కుంకుమార్చన, అష్టోత్తర శతనామావళి పూజల అనంతరం అమ్మవారి పల్లకీ సేవ వైభవంగా జరిగింది. కార్యక్రమం ముగింపులో భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలకు, అన్నసంతర్పణకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## ఓటర్లు తమ ఓటును జాబితాలో ఉండే విధంగా చూసుకోవాలి



ప్రజాభూమి ప్రతినిధి - చాట్రాయి

ఓటర్లు జూలై 14 వరకు జరుగు ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో బీ ఎల్ ఓ ల ద్వారా తమ పూర్తి వివరాలతో ఎన్యూమరేషన్ ఫామ్ ను నింపి ఇచ్చి తమ ఓటు జాబితా లో ఉండేలాగా జాగ్రత్తలు తీసుకోవాలని చనుబండ పీ ఏ సీ ఎస్ ఛైర్మన్ మోరంపూడి శ్రీనివాస రావు అన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా చాట్రాయి మండలం, చనుబండ గ్రామంలో 3 వ బూత్ లో బీ ఎల్ ఓ కోటేశ్వర రావు, బీ ఎల్ ఏ పరసా శ్రీనులతో కలసి మోరంపూడి శ్రీనివాసరావు ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫామ్ లు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా చనుబండ 2 వ బూత్ లో కూడా బీ ఎల్ ఓ శోభన్ బాబు తో కలిసి మోరంపూడి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు నెక్కళపు వెంకటేశ్వర రావు, కంచు గిరి రాజు, మొండ్రు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## కూనవరంలో ఓటు వెరిఫికేషన్



ప్రజాభూమి ప్రతినిధి - కూనవరం

మండలం గ్రామంలోని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి మండల అధ్యక్షులు భాస్కర్ రావు ఆదేశాలు పిలుపుమేరకు బూత్ నెంబర్ 324 ఎస్ ఐ ఆర్ డోర్ టు డోర్ ఫార్మ్ డిస్ట్రిబ్యూషన్ మండల రెవెన్యూ అధికారి ధర్మేంద్ర బి ఎల్ ఓ బూత్ లెవెల్ ఏజెంట్ యూనిట్ ఇంచార్జ్ మోసం రాము బూత్ ఇంచార్జ్ ఎచ్చు రాము మునగల కృష్ణ గ్రామ శాఖ అధ్యక్షులు ఎచ్చు రవి గ్రామంలోని ఓటు ఫారమ్స్ ని పంపిణీ చేయడం జరిగింది.. ఓటర్ డిస్ట్రిబ్యూషన్ ఫామ్ తప్పనిసరిగా మండలంలో ప్రతి ఒక్కరూ బూతు లెవెల్ బి ఎల్ ఓ బి ఎల్ ఎ ద్వారా ఫార్మ్ ఫామ్స్ అందుకొని న్యూ కలర్ ఫోటో పాస్పోర్ట్ సైజు అలాగే ఆధార్ కార్డు వైట్ రేషన్ కార్డు పట్టా పాస్ పుస్తకం జిరాక్స్ జతచేయగలరు.

## సంపూర్ణ ఆరోగ్యానికి యోగానే మార్గం

### రావులపాలెం ఆర్టీసీ డిపోలో యోగా శిబిరం



ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ) రావులపాలెం డిపోలో మంగళవారం యోగా కార్యక్రమం నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా డిపో గ్యారేజీ ఆవరణలో ఈ కార్యక్రమం జరిగింది. సుమారు 70 మంది అధికారులు, ఉద్యోగులు పాల్గొని యోగా ఆసనాలు అభ్యసించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ వై.వి.వి.ఎన్. కుమార్ మాట్లాడుతూ యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరూ నిత్యం యోగా చేయడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ అచ్చుతాంబ, స్టేషన్ మేనేజర్ గురవయ్య నాయుడు, మెకానికల్ విభాగం సిబ్బంది, యూనియన్ నాయకులు, సభ్యులు, గ్యారేజీ సిబ్బంది, డ్రైవర్లు, కండక్టర్లు పాల్గొన్నారు.

## రావులపాలెంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

### వడదెబ్బతో మృతి చెందినట్లు అనుమానం

ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట



అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలంలోని వైఎస్సార్ సీపీ పార్టీ కార్యాలయం సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు రావులపాలెం టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్సై రమణారెడ్డి తెలిపారు. స్థానిక విఆర్వో అందించిన నివేదిక ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. మృతుడి వయస్సు సుమారు 60 నుంచి 65 సంవత్సరాల మధ్య ఉంటుందని, బిస్కెట్ రంగు పూర్తి చేతుల చొక్కా, నలుపు-నీలం రంగుల అడ్డగళ్ల లుంగీ ధరించి ఉన్నట్లు వివరించారు. ప్రాథమిక విచారణలో వడదెబ్బ కారణంగా మృతి సంభవించి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. మృతుడి వివరాలు ఇంకా తెలియరాలేదని, ఎవరైనా ఆయనను గుర్తించినట్లయితే వెంటనే రావులపాలెం అర్బన్ పోలీస్ స్టేషన్ను సంప్రదించి సమాచారం అందించాలని ఎస్సై రమణారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని తదుపరి చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## హోంమంత్రి అనితపై వ్యాఖ్యలు సిగ్గుచేటు

**దళిత మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ప్రయత్నాలను సహించబోమన్న ఏపీ బీసీ కార్పొరేషన్ ఛైర్మన్ రెడ్డి అనంత కుమారి**

ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట



రాజకీయాల్లో విభేదాలు సహజమేనని, ప్రభుత్వ విధానాలను విమర్శించడం ప్రతిపక్ష హక్కేనని, అయితే మహిళల వ్యక్తిత్వాన్ని, రూపాన్ని లక్ష్యంగా చేసుకుని అవమానించడం ఏమాత్రం సమంజసం కాదని ఏపీ బీసీ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ రెడ్డి అనంతకుమారి తీవ్రంగా ఆక్షేపించారు. రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితపై మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటని ఆమె మండిపడ్డారు. హోం మంత్రి పనితీరుపై విమర్శలు చేయకుండా, ఆమె మేకప్ను రాజకీయ అంశంగా మార్చడం వైఎస్సార్సీపీ నేతల వక్రబుద్ధికి నిదర్శనమని విమర్శించారు. ఈ వ్యాఖ్యలు కేవలం హోంమంత్రిని మాత్రమే కాకుండా, ఆత్మవిశ్వాసంతో, హుందాగా జీవించే ప్రతి మహిళను అవమానించడమేనని అనంత కుమారి పేర్కొన్నారు. ఒక దళిత మహిళ అందంగా, ఆత్మవిశ్వాసంతో కనిపిస్తే వైఎస్సార్సీపీ నేతలు ఎందుకు అసహనం వ్యక్తం చేస్తున్నా రని ప్రశ్నించారు. "మీ కుటుంబాల్లోని మహిళలు మేకప్ వేసుకోరా?" అంటూ ఆమె నిలదీశారు. రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేకనే వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని ఆరోపించిన ఆమె, వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో సోషల్ మీడియాలో మహిళలపై అసభ్య పోస్టులు చేసిన వారిపై, శాసనసభలో మహిళలను కించపరిచిన ఘటనలపై తగిన చర్యలు తీసుకోకుండా నాటి ప్రభుత్వం మౌనం వహించిందని విమర్శించారు. ప్రస్తుత ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో చట్టం ఎవరికీ చుట్టం కాదని, తప్పు చేసిన వారు ఏ పార్టీకి చెందిన వారైనా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపేక్షించకుండా చర్యలు తీసుకుంటున్నారని అనంత కుమారి స్పష్టం చేశారు. మహిళలపై వేధింపుల ఆరోపణలు వచ్చిన వెంటనే ప్రజాప్రతినిధులపై సైతం పక్షపాతం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు చేసిన వారిని, వారికి సహకరించిన వారిని కూడా చట్టపరంగా శిక్షిస్తున్నామని తెలిపారు. మహిళలను గౌరవించని రాజకీయ నాయకులకు సమాజంలో మనుగడ ఉండదని పేర్కొన్న ఆమె, హోంమంత్రి వంగలపూడి అనితపై చేసిన వ్యాఖ్యలకు గాను మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను ప్రభుత్వం ఏమాత్రం సహించదని, అవసరమైతే కఠిన చర్యలు తీసుకోవడం తప్పదని హెచ్చరించారు.

## ఎం.ఆర్.పి.ఎస్. నేత ఏకపక్ష వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

ప్రజాభూమి ప్రతినిధి - వి.ఆర్.పురం.

ఎంఆర్పీఎస్ జాతీయ పొలిట్ బ్యూరో సభ్యుడు ఒక ఆడియో వాయిస్ విడుదల చేస్తూ బీసీ కాలనీ కి చెందిన అలివేలు పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దా. పిచ్చయ్య అన్నారు. మండల కేంద్రంలోని విఆర్ పురం బీసీ కాలనీ లోని మాదిగ పల్లెలో తలెత్తిన వివాదాన్ని సానుకూలంగా పరిష్కరించే ఉద్దేశంతో దళిత సంక్షేమ సంఘం ప్రతినిధులు మంగళవారం ఇక్కడికి చేరుకొని, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఎంఆర్పీఎస్ (ఎమ్మార్పీఎస్) సిద్ధాంతాలను పక్కనబెట్టి, స్వకులానికి చెందిన ఒక నిరుపేద మహిళను సామాజికంగా, ఆర్థికంగా వేధింపులకు గురిచేయడం అత్యంత సిగ్గుచేటని దళిత సంక్షేమ సంఘం నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 32 ఏళ్ల ఉద్యమ నేపథ్యం ఉన్న ఒక జాతీయ స్థాయి నాయకుడు, క్షేత్రస్థాయి వాస్తవాలు తెలుసుకోకుండా, ఒక మహిళ అని కూడా చూడకుండా ఆమెను "మోసకారి" అని సంబోధించడం, "సారా అమ్ముతోంది" అంటూ అపనిందలు వేసి పరువు బజారుకీడ్చడం దారుణమన్నారు. ఆమె



సారా ఎక్కడ అమ్ముతుందో, ఎవరిని మోసం చేసిందో ఆయన ఇక్కడికి వచ్చి నిరూపించాలని, జాతీయ నేత హోదాలో ఉండి సమస్యను కూర్చోబెట్టి పరిష్కరించాల్సింది పోయి, స్థానిక వ్యక్తుల మాటలు విని తప్పుదోవ పడుతూ ఏకపక్ష ధోరణి తో వ్యవహరిస్తున్నారని, జాతీయ నాయకుడు మందకృష్ణ మాదిగతో ఫోటో దిగినంత మాత్రాన ఆమె ఎంఆర్పీఎస్ పేరుతో ఎక్కడైనా మోసాలకు పాల్పడిందా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బహుజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఏ వి రావు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ హ్యూమన్ రైట్స్ లీగల్ డైరెక్టర్, సీనియర్ న్యాయవాది ఆవులూరి సత్యనారాయణ, బహుజన గాయకులు నడిపింటి. మధుకుమార్, అంబేద్కర్ యువజన సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షులు ముంతలపల్లి. కిశోర్ పాల్గొన్నారు.

## ఆదివాసీ సంక్షేమ పరిషత్ పోలవరం జిల్లా తాత్కాలిక అధ్యక్షుడిగా కూర చిట్టిబాబు నియామకం

ప్రజాభూమి ప్రతినిధి - విఆర్.పురం



ఆదివాసీ సంక్షేమ పరిషత్ (274/ 16) ఉమ్మడి అల్లూరి జిల్లా మాజీ అధ్యక్షులు తీగల బాబురావు రాజీ నామాను రాష్ట్ర కమిటీ అధికారికం గా ఆమోదించినట్లు పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను ఒక ప్రకటనలో తెలిపారు. బాబురావు వ్యక్తిగత కారణాల వల్ల తన పద వికి, సంఘా నికి చేసిన రాజీనామాను ఆమోదిస్తూ, అతని ప్రాథమిక సభ్యత్వాన్ని కూడా రద్దు చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భం గా కుంజా శ్రీను మాట్లాడుతూ.. సంఘం కార్యకలాపాలు నిరంతరా యంగా సాగడం కోసం వీఆర్ పురం మండలం గుర్రంపేట గ్రామానికి చెందిన పరిషత్ సీనియర్ నాయకులు కూర చిట్టిబాబును తాత్కాలిక పోలవరం జిల్లా అధ్యక్షుడిగా నియమించినట్లు ప్రకటించారు. ఇకపై జిల్లా అధ్యక్షుడి అధికారిక లెటర్ ప్యాడ్ను కూర చిట్టిబాబు మాత్రమే ఉపయోగి స్తారని స్పష్టం చేశారు. గత 10 సంవత్సరాలుగా సంఘ బలోపేతానికి, ఆదివాసీ జాతి సేవకు తీగల బాబురావు అందిం చిన సేవలను ఈ సం దర్భంగా గుర్తుచేసుకుంటూ ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. త్వరలోనే పూర్తిస్థాయి నూతన జిల్లాకమిటీని ఏర్పాటుచేస్తామని వెల్లడించారు.

## పార్కింగ్ సమస్యతో స్టేట్ బ్యాంక్ ప్రాంగణం

- గొల్లపాలెంలో ప్రధాన రహదారికి నిత్యం ట్రాఫిక్ సమస్య
- ప్రమాదాలకు నిలయంగా మారిన బ్యాంకు పరిసర ప్రాంతాలు

ప్రజాభూమి ప్రతినిధి - కాజులూరు

కాజులూరు ,కరప మండల పరిధిలో పలు గ్రామాలకు గొల్లపాలెంలో గల ప్రభుత్వ ప్రధాన బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంకు ప్రాంగణంలో పార్కింగ్ స్థలం లేకపోవడంతో నిత్యం బ్యాంకుకు వచ్చే కస్టమర్లు తమ తమ వాహనాలను కోటిపల్లి -కాకినాడ ప్రధాన రహదారి వెంబడి ఎక్కడబడితే అక్కడ పెట్టడంతో నిత్యం ట్రాఫిక్ సమస్య నెలకొంది. దీంతో ఈ ప్రధాన రహదారిలో గొల్లపాలెం పోలీస్ స్టేషన్ నుండి పెట్రోల్ బంక్ వరకు వాహనాలను ప్రధాన రహదారి వెంబడి వదిలివేయడంతో పలుమార్లు ట్రాఫిక్ సమస్య నెలకొని ప్రమాదాల సైతం చోటు చేసుకుంటున్నాయి. అలాగే ఈ బ్యాంకు పరిసర ప్రాంతాలతో పాటు పలుచోట్ల ప్రధాన రహదారికి ఇరువైపులా వాహనాలను ఇష్టరాజ్యంగా వదిలి పార్కింగ్ చేయడంతో ట్రాఫిక్ సమస్య నిత్యం నెలకొంటుంది. అయితే ఇక్కడ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ప్రధాన రహదారిని అనుకుని ఉండటం ఇక్కడ బ్యాంకుకు వచ్చే కస్టమర్ల వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ స్థలం లేకపోవడంతో వాహనదారులు చేసేది ఏమి లేక ప్రధాన రహదారి వెంబడి పార్కింగ్ చేయడం పరిపాటి అయిపోయింది. దీంతో



ఇక్కడ ఇబ్బందులు మరింత ఎక్కువగా నిత్యం కనిపిస్తున్నాయి. 1995 నుండి గొల్లపాలెంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఈ స్టేట్ బ్యాంకు బ్రాంచి వేలాదిమంది కస్టమర్లను తమ ఖాతాదారులుగా చేర్చుకోవడం, డ్వాక్రా సంఘాల మహిళలతో నిత్యం ఇక్కడ తిరణాళ్ళు మాదిరిగా రద్దీగా ఉంటుంది. ప్రభుత్వ రంగ సంస్థ అయినప్పటికీ ప్రత్యేకించి పార్కింగ్ స్థలం లేకపోవడం నిత్యం వాహనదారులు ఇబ్బంది పడటం పరిపాట అయిపోతుంది. ప్రైవేట్ బ్యాంకులైన కరూర్ వైశ్య బ్యాంకు, సొసైటీ బ్యాంకు లకు పార్కింగ్ సమస్య లేకుండా పలు జాగ్రత్తలు తీసుకున్నారు. 30 సంవత్సరాల పైబడి ఇక్కడ స్టేట్ బ్యాంకు బ్రాంచి ఏర్పాటు చేసినప్పటికీ నేటికీ కస్టమర్లకు పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయకపోవడం బ్యాంకు అధికారులు నిర్లక్ష్యంగానే చెప్పవచ్చు. కోట్లాది రూపాయలు టర్నవరు గల ప్రభుత్వ శాఖలో ఇలాంటి పార్కింగ్ సమస్య తీర్చటం పెద్ద సమస్య కాదు. అయినా సమస్య సమస్యగానే మిగిలిపోవటం కస్టమర్లు నిత్యం ఇబ్బందులకు గురవుతున్నారు. అలాగే బ్యాంకుని ఆనుకుని ఏటీఎం కూడా ఇక్కడే అమర్చడంతో ఏటీఎంకు వచ్చే కస్టమర్లు కూడా వాహనాలను ఈ రహదారికి ఇరువైపులా పార్కింగ్ చేయడంతో నిత్యం ట్రాఫిక్ సమస్య ఎదురౌతుంది. ఇక్కడ గొల్లపాలెంలో గల ఈ స్టేట్ బ్యాంకు బ్రాంచ్‌కి సుమారు 20 గ్రామాల నుండి కస్టమర్లు నిత్యం వందలాదిమంది వస్తూ వెళుతూ ఉంటారు. ఒకానొక టైములో డ్వాక్రా సంఘాలు మహిళలు సైతం అత్యధిక సంఖ్యలో రావటం ట్రాఫిక్ మరింతగా ఎక్కడ ఎదురవుతుంది. అలాగే ఇటీవల కేవలం ద్విచక్ర వాహనాలే కాకుండా ఫోర్ వీల్స్ వాహనాలు కూడా కస్టమర్లు వేసుకొని రావడం రహదారికు ఇరువైపులా పెట్టడం మరో సమస్యగా తాలెత్తుతుంది. ఇంత జరుగుతున్న బ్యాంకు అధికారులు మాత్రం ఇప్పటికీ కస్టమర్లు వాహనాలు పార్కింగ్ సరైన ప్రాంతాన్ని ఏర్పాటు చేయక పోవడం పట్ల సర్వత్ర విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా బ్యాంకు ఉన్నతాధికారులు సమస్యను గుర్తించే సరైన పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేయాలని కస్టమర్లు కోరుతున్నారు.

### పార్కింగ్ సమస్య వాస్తవమే బ్యాంకు మేనేజర్ శ్రీవాత్సవ

తమ బ్రాంచ్‌కి వచ్చే కస్టమర్లకు పార్కింగ్ సమస్య ఉండటం వాస్తవమేనని ఒకానొక సమయంలో మా సిబ్బంది సైతం బయటికి వెళితే మా వాహనాలను లోపల పెట్టేందుకు సైత్యం సమస్యగానే ఉందని గొల్లపాలెం బ్రాంచ్ మేనేజర్ కె .శ్రీవాత్సవ పేర్కొన్నారు. ఈ మేరకు బ్రాంచ్ మేనేజర్ ని ప్రజాభూమి ప్రతినిధి పార్కింగ్ సమస్యపై వివరణ కోరగా ఆయన స్పష్టం చేశారు. ఇక్కడ బ్రాంచి 1995లో ఏర్పాటు చేయడం జరిగిందని నాటినుండి కస్టమర్ల సంఖ్య పెరగడంతో సమస్య మరింత జటిలమైందని ఆయన స్పష్టం చేశారు .అయితే 2024లో సైతం మరోసారి ఇక్కడ బ్యాంకు బిల్డింగ్ ని రెవెన్యూవల్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇప్పట్లో పార్కింగ్ సమస్య తీర్చడం కష్టమేనని ఆయన స్పష్టం చేశారు అయినప్పటికీ ఈ విషయాన్ని తమ ఉన్నతాధికారుల దృష్టిలో పెట్టడానికి ప్రయత్నిస్తానని బ్రాంచ్ మేనేజర్ శ్రీ వాత్సవ తెలియజేశారు.

## జూన్ 18న జూనియర్ కళాశాల ప్రాంగణంలో రెండేళ్ల ప్రభుత్వ పాలన విజయోత్సవ కార్యక్రమం

-కలెక్టర్ కె దినేష్ కుమార్

ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం



ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని జూన్ 18, 2026న రంపచోడవరం జూనియర్ కళాశాల మైదానంలో ప్రత్యేక విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల ముందు ఉంచడం జరుగుతోందని వెల్లడించారు. ఈ వేడుకల్ని పురస్కరించుకుని వివిధ శాఖల సేవలకు సంబంధించిన ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారి విజయగాథలను కూడా ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ప్రజలకు పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు అర్హులైన వారికి అవసరమైన సేవలు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు , లబ్ధిదారులు సమక్షంలో కార్యక్రమం నిర్వహించు కోవడం జరుగుతోందని తెలిపారు. జూనియర్ కళాశాల ప్రాంగణంలో జూన్ 18న జరిగే ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన పొందాలని కలెక్టర్ కోరారు.

## టవర్ నిర్మాణం వద్దంటూ ప్రజల ఆందోళన



ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు

నూజివీడు పట్టణంలోని తిరువూరు రోడ్డులో ఓ ప్రైవేట్ బిల్డింగ్ పైన నిర్మిస్తున్న సెల్ ఫోన్ టవర్ వద్దంటూ ఆ ప్రాంత ప్రజలు సోమవారం రాత్రి ఆందోళన చేపట్టారు. స్థానికులు మాట్లాడుతూ గతంలో మల్టీనేషన్ కంపెనీ సెల్ ఫోన్ టవర్ నిర్మాణానికి ముందుకు రాగా అభ్యంతరం వ్యక్తం చేస్తామని, ప్రజల అభీష్టం లేకుండా నిర్మాణం చేపట్టబోమని ఆనాడు చెప్పినట్లు ప్రజలు తెలిపారు. కొత్తగా జిల్లా అధికారులు అనుమతులు ఇచ్చారని ఏవో కాగితాలు చూపుతూ రాత్రి వేళ టవర్ నిర్మాణం పనులు చేపట్టడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. సెల్ ఫోన్ టవర్ నిర్మాణం వలన క్యాన్సర్, ఇతర దీర్ఘకాలిక వ్యాధులు సంభవిస్తాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. మల్టీనేషన్ కంపెనీ ప్రతినిధులతో సిపిఎం నేత జి రాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు మేకల అనిల్ లు మాట్లాడి సెల్ ఫోన్ టవర్ నిర్మాణ పనులు నిలుపుదల చేసేందుకు విశ్వ ప్రయత్నం చేశారు. ఇరువర్గాల మధ్య వాదోపవాదాలు పెరగడంతో సమాచారం అందుకున్న పోలీసులు రంగ ప్రవేశం చేశారు. సహేతుకమైన చిరునామా లేకుండా టవర్ నిర్మాణ పనులు చేపట్టటం ఏమిటంటే పలువురు సామాజికవేత్తలు ప్రశ్నించారు. సమీపంలో నివసిస్తున్న వారి అనుమతులు లేకుండా టవర్ నిర్మాణం చేపడితే చూస్తూ ఊరుకోబోమని స్థానికులు స్పష్టం చేశారు. వివాదం ముదరకుండా ఇరు వర్గాలు పరిష్కరించుకోవాలని పోలీసులు సూచించారు. సహేతుకమైన అనుమతి పత్రాలు ఉంటేనే నిర్మాణం చేపట్టాలంటూ స్పష్టం చేయడంతో, ప్రస్తుతం టవర్ నిర్మాణ పనులు తాత్కాలికంగా నిలిపివేయడంతో వివాదం సద్దుమణిగింది.

## నిత్య యోగ సాధనతో ఆరోగ్య అభివృద్ధి




ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు

నూజివీడు పట్టణంలోని ఎస్ ఆర్ ఆర్ జడ్పీ బాయ్స్ హై స్కూల్ ఆవరణములు సోమవారం యోగ నిర్వహించారు. సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న మాట్లాడుతూ జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నెల రోజులపాటు వివిధ ప్రాంతాలలో యోగాభ్యాసం కొనసాగిస్తున్నట్లు చెప్పారు. నిత్య యోగా సాధన తో పరిపూర్ణమైన ఆరోగ్యం లభిస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు ప్రతిరోజు యోగాభ్యాసం చేసి ఆరోగ్య అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. హై స్కూల్ ఆవరణములో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు.

## హోంమంత్రి అనితపై వ్యాఖ్యలు సిగ్గుచేటు

-కొమరా వెంకట నరసయ్య



ఒంటిమిట్ట

రాష్ట్ర హోంమంత్రి శ్రీమతి అనితపై మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం ఆమోదించదని రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య విమర్శించారు. మంగళవారం ఒంటిమిట్టలో విలేకరులతో మాట్లాడుతూ, ప్రజలు వైఎస్సార్‌సీపీని ఇప్పటికే తిరస్కరించినప్పటికీ ఆ పార్టీ నాయకులకు ఇంకా జ్ఞానోదయం కలగలేదన్నారు. దళిత మహిళ అయిన హోంమంత్రి వస్త్రధారణపై చేసిన వ్యాఖ్యలు మహిళలను తీవ్రంగా ఆవేదనకు గురిచేశాయని పేర్కొన్నారు. ఇతరుల కుటుంబ సభ్యులపై ఇలాంటి వ్యాఖ్యలు వస్తే వైఎస్సార్‌సీపీ నాయకులు సహించరని, అదే విషయాన్ని గుర్తుంచుకుని మాట్లాడాలని సూచించారు. గుడివాడ అమర్నాథ్ వెంటనే హోంమంత్రి అనితకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

# కూటమి ప్రభుత్వ విధానాలకు ఆకర్షితులై భారీగా చేరికలు

- ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి
- పొట్లవాయిగూడెం, కరకగూడెం గ్రామాల్లో వైఎస్ఆర్సిపి, సిపిఎం నుండి 57 కుటుంబాలు టిడిపిలో చేరిక
- కూనవరం మండలంలో టిడిపి దిమ్మెను ఆవిష్కరించిన ఎమ్మెల్యే.
- ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది.







ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం

కూటమి ప్రభుత్వ విధి విధానాలు, ప్రజా రంజక పాలనకు ఆకర్షితులై నియోజకవర్గంలో వివిధ పార్టీల నుండి తెలుగుదేశం పార్టీలోకి భారీగా వలసలు కొనసాగుతున్నాయని రంపచోడవరం శాసనసభ్యురాలు, రాష్ట్ర ఎస్టీ కమిటీ చైర్మన్ మిర్యాల శిరీష దేవి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పొట్లవాయిగూడెం, కరకగూడెం పంచాయతీలలో పర్యటించిన ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్ఆర్సిపి మరియు సిపిఎం పార్టీలకు చెందిన 57 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. కరకగూడెం మాజీ సర్పంచ్ కరక వెంకటేశ్వర్లు, అరవ చంద్రశేఖర్, దన్నూరి మున్నేశ్వరావు, మడకం లక్ష్మి నారాయణల ఆధ్వర్యంలో పొట్లవాయిగూడెం నుండి 15కుటుంబాలు, గొమ్మయ్యగూడెం నుండి 2 కుటుంబాలు, కరకగూడెం నుండి 40 కుటుంబాల నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. టిడిపి దిమ్మె ఆవిష్కరణ సమస్యల పరిష్కారం ఈ సందర్భంగా పొట్లవాయిగూడెం గ్రామస్తులు నూతనంగా ఏర్పాటు చేసిన టిడిపి దిమ్మెను ఎమ్మెల్యే అగరవత్తులు వెలిగించి అధికారికంగా ఆవిష్కరించారు. అనంతరం గ్రామాల్లో ఏర్పాటు చేసిన రచ్చబండ సమావేశంలో ప్రజలు తమ దృష్టికి తెచ్చిన పలు స్థానిక సమస్యలపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే టేకుబాక గ్రామంలో పర్యటించి, అక్కడ స్థానికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిశీలించి, వాటి పరిష్కారానికి తగిన హామీ ఇచ్చారు. ఈ భారీ చేరికల కార్యక్రమంలో టిడిపి మండల ప్రెసిడెంట్ ఎడవల్లి భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి పొడియం అప్పారావు, ఉపాధ్యక్షులు చెలికాని ఉమా, క్లస్టర్ ఇంచార్జ్ మోసం రాము, కో-క్లస్టర్ ఎస్.కె. రసూల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మడకం చిన్ని, కార్యదర్శి చింతం రమేష్, ట్రెజరర్ సత్యనారాయణ, యూనిట్ ఇంచార్జ్ దాసరి నాగేశ్వరరావు, బుడుగుల రవి పాల్గొన్నారు. అలాగే సీనియర్ నాయకులు శ్రీమంతుల సతీష్, కొక్కిరేణి ఆదినారాయణ, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు ఇంటి భాస్కర్ రావు, తెలుగు యువత నాయకులు వెల్లకి వెంకన్న, చింతల సాయి, సీనియర్ నాయకులు పరిటాల వెంకన్న, రమేష్, వెంకటాయపాలెం గ్రామ శాఖ అధ్యక్షులు ప్రసాద్, ఉపాధ్యక్షులు సోలె రవి కిషోర్, బూత్ కన్వీనర్ మడకం వెంకటరత్నం, మడకం రవి, సింహాద్రి శ్రీను, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్, దన్నూరి కరక సాంబ, ప్రధాన కార్యదర్శి, మండల బీసీ సెల్ అధ్యక్షులు ముప్పిన బోయిన నాగరాజు మరియు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కుకునూరు మండల సమస్యల పరిష్కారానికి మంత్రుల హామీ

ప్రజా భూమి ప్రతినిధి-కుకునూరు



కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఏలూరులో నిర్వహించిన విజయోత్సవ సభలో కుక్కునూరు మండలానికి సంబంధించిన పలు సమస్యలను రాష్ట్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లినట్లు జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు మంత్రి గోపాలకృష్ణ తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఇంటి పట్టాల పేరుతో గిరిజనులకు ఇల్లు మంజూరైనట్లు ఆన్లైన్లో నమోదు చేయడం వల్ల వాస్తవానికి ఇల్లు లేకపోయినా ఇల్లు ఉన్నట్టుగా రికార్డుల్లో చూపిస్తున్నారని దీంతో అర్హులైన గిరిజనులకు కొత్త ఇల్లు మంజూరు నిలిచిపోయిందని గృహ నిర్మాణ శాఖ మంత్రి గొలుసు పార్థసారథి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన మంత్రి వెంటనే జిల్లా కలెక్టర్ తో మాట్లాడి సమస్యను పరిష్కరించి అర్హులకు ఇల్లు మంజూరు అయ్యేల చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. అలాగే రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ని కలిసి కుక్కునూరు మండలంలో స్త్రీ శక్తి పథకం మహిళలకు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని దీపం పథకం గ్యాస్ సబ్సిడీ కూడా పలు కారణాలతో కొందరు లబ్ధిదారులకు అందడం లేదని వివరించారు. మంత్రి అక్కడే ఉన్న విజయవాడ జోన్ ఆర్టీసీ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడుకు సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఇక వెబ్ ల్యాండ్ తెరవాలని కోర్టు ఆదేశాలు జారీచేసి ఏడు నెలలు గడిచిన ఇంకా అమలు కాలేదని జిల్లా జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా అతి త్వరలో వెబ్లాండను ఓపెన్ చేసేందుకు చర్యలు చేపడుతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్కు కుక్కునూరు మండల ప్రజల సమస్యలపై వినతి పత్రాన్ని మంత్రి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో అందజేశారు. అనంతరం కూటమి ప్రభుత్వం 2 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన విజయోత్సవ సభలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్లా కోటి తోటకూర రవి చందర్ నూకల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఏం ఇంత బాధ... ప్రాణం తీసుకునేంత?" పుస్తకావిష్కరణ

ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు



నేటి సమాజంలో ఒత్తిడి, నిరాశ, అపజయాలు, ఒంటరితనం వంటి సమస్యలతో అనేక మంది మానసికంగాకుంగిపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో జీవితంపై ఆశ కోల్పోయే వారికి ధైర్యం, ప్రేరణ కలిగించాలనే ఉద్దేశంతో రచించబడిన "ఏం ఇంత బాధ... ప్రాణం తీసుకునేంత?" అనే పుస్తకాన్ని ఆర్జీయూకేటీ ఆంధ్రప్రదేశ్ ఉపకులపతి ప్రొఫెసర్ ఎం. లక్ష్మీ నారాయణ రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అమరేంద్ర కుమార్ సాండ్రా, ఆర్జీయూకేటీ నూజివీడు డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్.ఎస్.ఎస్.వి. గోపాల రాజు, డీన్ ఆఫ్ అకడమిక్స్ శ్రీమతి డి. శ్రావణి, ఫైనాన్స్ ఆఫీసర్ డాక్టర్ డి.వి. నాగార్జున దేవి, నూజివీడు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ బి. లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నేటి యువత మరియు సమాజంలోని ప్రతి ఒక్కరికీ మానసిక ఆరోగ్యం ఎంతో ముఖ్యమని, ఎలాంటి సమస్య వచ్చినా "ప్రాణం కంటే గొప్పది మరొకటి లేదు" అనే సందేశాన్ని ఈ పుస్తకం బలంగా చాటుతుందని పేర్కొన్నారు. ఈ పుస్తక రచయిత గుమ్మడిదల జయకృష్ణ మాట్లాడుతూ, "ప్రస్తుత కాలంలో చాలా మంది ఒత్తిడి, డిప్రెషన్, అపజయాలు, ఒంటరితనం వంటిసమస్యలతో బాధపడుతున్నారు. కొన్నిసార్లు వారికి ముందుకు వెళ్లే దారి కనిపించకపోవచ్చు. అయితే ఏ సమస్యా జీవితానికంటే పెద్దది కాదు అనే సందేశాన్ని అందించాలనే సాధారణ ఉద్దేశంతోనే ఈ పుస్తకాన్ని రచించాను. ప్రతి ఒక్కరూ ఎదుర్కొనే సమస్యలను అధ్యాయాల వారీగా వివరించి, వాటి నుంచి ఎలా బయటపడవచ్చో ఇందులో చర్చించాను. కష్టకాలంలో ఉన్న వారికి ప్రోత్సాహం, స్ఫూర్తి, మద్దతు అందించాలనే చిన్న ప్రయత్నమే ఈ పుస్తకం" అని తెలిపారు.



## రోడ్డు ప్రమాద ఘటన లో వ్యక్తికి ఆరు నెలలు కారాగార శిక్ష

ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు

నూజివీడు మండలం మర్రిబంధం గ్రామంలో నిర్లక్ష్యంగా వాహనం నడపడం వలన వ్యక్తి మృతి చెందడంతో నిందితుడు షేక్ అన్వర్ అలీ (38) కి ఫస్ట్ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఓ అనూష సోమవారం శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు. నిర్లక్ష్యంగా వాహనము నడిపి వ్యక్తి మృతికి కారకుడు కావడం వలన ఆరు నెలలు కఠిన కారాకార శిక్ష,500 ల రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది. ఈ తీర్పు సంచలనంగా మారింది.

# ఉద్యోగుల సమస్యలపై ప్రత్యేక దృష్టి జిల్లా కలెక్టర్ డీకే బాలాజి

- సమస్యల పరిష్కారానికి జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ఒక సమర్థవంతమైన వారధి
- ఏడాదికి మూడు దఫాలుగా సమావేశాలు..

ప్రజాభూమి ప్రతినిధి-మచిలీపట్నం



జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజి స్పష్టం చేశారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశపు మందిరంలో వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో జిల్లాస్థాయి జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశాన్ని ఆయన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులు తమ శాఖల వారీ సమస్యలు, సేవా అంశాలు, సంక్షేమ ప్రతిపాదనలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.

**కలెక్టర్ ప్రసంగంలోని ముఖ్య ముఖ్యాంశాలు:**

సామరస్యపూర్వక వేదిక: ప్రభుత్వానికి, ఉద్యోగులకు మధ్య సత్సంబంధాలను పెంపొందించేందుకు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ఒక అధికారిక వేదికగా పనిచేస్తుంది. క్రమం తప్పకుండా సమావేశాలు: ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏడాదికి మూడు దఫాలుగా ఈ సమావేశాలను నిర్వహిస్తాం. ఉద్యోగుల సమస్యలపై చర్చించి, పరిష్కార మార్గాలను అన్వేషించడమే దీని ముఖ్య ఉద్దేశం. తక్షణ చర్యలు: జిల్లా స్థాయిలో పరిష్కరించదగిన సమస్యలపై తక్షణమే చర్యలు తీసుకుంటాం. విధానపరమైన, ప్రభుత్వ నిర్ణయాలు అవసరమైన అంశాలను ఉన్నతాధికారుల దృష్టికి (ప్రభుత్వానికి) నివేదిస్తాం. సానుకూల దృక్పథం: ఉద్యోగ సంఘాల నుంచి అందిన ప్రతి వినతిని సానుకూల దృక్పథంతో పరిశీలించి, ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉంటాం.

"ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం, ఉద్యోగ సంఘాల మధ్య సమన్వయం ఎంతో అవసరం. ఆ దిశగా జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ఒక సమర్థవంతమైన వారధిగా పనిచేస్తోంది."ఈ ఉన్నత స్థాయి సమావేశంలో ఇన్‌చార్జ్ డీఆర్ఓ పి. పోతురాజు, కలెక్టరేట్ ఏఓ రాధిక, జెడ్పీ డిప్యూటీ సీఈఓ డాక్టర్ ఆనంద్ కుమార్, డీపీఓ ధనలక్ష్మి, ఆర్ అండ్ బి ఈఈ లోకేశ్వరావుతో పాటు పలు శాఖల అధికారులు, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### చోరీ కేసులో ముద్దాయి అరెస్టు..

# ముద్దాయికి 15 రోజుల రిమాండ్

## 80 గ్రాముల బంగారు అభరణాలు స్వాధీనం

ప్రజాభూమి ప్రతినిధి-చంద్రగిరి



తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బారాయుడు ఆదేశాల మేరకు చంద్రగిరి సబ్ డివిజన్ డి.ఎస్.పి బేతపూడి ప్రసాద్ సూచనలతో ఇటీవల జరుగుతున్న దొంగతనాల పై ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి దొంగతనం కేసులు అరికట్టాలని,వారి ఆదేశాలతో తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గ పాకాల మండలం పాకాల సీఐ టి.చిన్న గోవిందు,పాకాల ఎస్.ఐతరుణ్, కానిస్టేబుల్ముని శేఖర్,త్రినాథ్ మరియు రెడ్డప్పలతో ప్రత్యేక టీమ్ లు ఏర్పాటు చేసినారు. మంగళవారం ఉదయం 9 గంటల ప్రాంతంలో ఊట్లవారిపల్లి గ్రామ సమీపంలో ముద్దాయిని అరెస్టు చేశారు. ముద్దాయి చిత్తూరు జిల్లా ఐరాల మండలం పొలకల రెడ్డివారిపల్లి గ్రామంకు ఆర్.చిరంజీవి(32) చెందిన వ్యక్తిగా గుర్తించారు. ముద్దాయినీ అరెస్టు చేసి అతని వద్ద నుండి బంగారు ఆభరణాలును రికవరీ చేయడం జరిగిందని తెలిపారు. పత్తిపాటివారిపల్లి గ్రామంలో ఫిర్యాదుదారుడు గిరిబాబు ఇంట్లో గత 6 నెలల క్రితం దొంగతనం చేశాడని అందులో ఉండే 80 గ్రాముల బంగారు అభరణాలు,30 వేల నగదు అపహరించాలని అంగీకరించాడు.

కేసును ఛేదించిన పాకాల సీఐ టి.చిన్న గోవిందు,పాకాల ఎస్.ఐ సి.తరుణ్ మరియు కానిస్టేబుల్ త్రినాథ్, మునిశేఖర్ కి రివార్డ్ ల కొరకు ఎస్పీకి సిఫార్స్ లు పంపుతున్నాం అని పాకాల సీ.ఐ తెలిపారు.